జాలా రంగస్వామిగారి యితర పుస్తకములు

అరుంధతి
అనాథ
[illegible]
అంటరానివారెవరు?
భక్తనందనార్
నిరుద్యోగి
వడిపంతులు బ్రతుకు
రైతుపిల్ల

అచ్చులోనున్నవి

కాలచక్రం తిరిగింది
కడుపుమంట
హరిజన శుభోదయం
భక్తచోకామేళ్
భయంకర బలేవీరుడు (డిటెక్టివ్ నవల)

దొరకు చోటు:
జాలా మంగ[...]
కంబాలపేట, రాజమ[...]

T/80

# ధన్వానిదేఘామి

(సాంఘిక నాటకము)

T/80

రచన:
జాలా రంగస్వామి

ప్రకటనకర్త:
జాలా మంగమ్మ

# మన్నేవానిదేభూమి

(సాంఘిక నాటకము)

రచన :

జాలా రంగస్వామి

(మునిసిపల్ కౌన్సిలర్)

ప్రకటనకర్త :

జాలా మంగమ్మ

కంబాలపేట : : రాజమండ్రి

మొదటి ముద్రణ 1000 ప్రతులు

సర్వహక్కులు గ్రంథకర్తవే

V. Rajahmundry T/138

ఈ గ్రంథ ప్రచురణకు తోడ్పడిన ఉదార హృదయులు

## దాసరి రామారావు గారు

రాజమండ్రి మ్యునిసిపల్ ఇంజనీర్



ఉ. సముడు దయార్ద్రమానసుడు సత్యరతుండు పరోపకారియు
త్తముడు కళాప్రపోషకు డుదారుడు సద్గుణశాలి భక్తుడున్
సుమహిత మందహాస మధురాస్యుడు దాసరివంశ భూషణుం
డమలుడు రామరావు సుమదంచిత విశ్వయశో విశాలుడున్.

# ము న్న డి.

ఈ గ్రంథప్రచురణకు ద్రవ్యసహాయ మొనర్చిన వితరణశీలురు
దాసరి రామారావుగారు, తండ్రి పరశురామయ్యనాయుడుగారు
తహాసిల్ దార్, ఎస్టేటుదివాన్. వీరు ఉత్కళసాహిత్యమున సంపూర్ణ
ముగు పరిజ్ఞానంకలిగిన పండితులు, కొద్దియైనను వీరిరచనలు ఉత్కళ
సాహిత్యసరస్వతికి మణిభూషణములు. లలితకళాభిమానులు, నిరంతర
దైవపూజాధురంధరులు, తల్లి పుష్పమ్మగారు, యీ పుత్రమదంప
తులు దానధర్మాలతో అనేకమంది అర్థికోటిని అలరింపజేసిన అమర
మూర్తులు. భగవంతునకు ఆలయం కట్టించిన పుణ్యమూర్తులు. యీ
ఆదర్శదంపతుల పసిడినోములపంట యీ రామారావుగారు. వీరి
జననం 1912 విద్యాభ్యాసం, పార్వతీపురం, ఉన్నతపాఠశాల, తరు
వాత మద్రాసు ఇంజనీరింగుకాలేజీ, వీరు వ్యాయామకళారంగమున
బహు నిష్ణాతులు, క్రీడారంగమున సాటిలేని మేటివీరులు. టెన్నిసు
నందు గొప్ప ప్రజ్ఞాసంతులు, కవిజన కల్పభూజులు, పండితపోషకులు,
విద్వజ్జనవిధేయులు, నిమ్నజాత్యుద్ధరణమునందు ఆసక్తిగల సంస్కార
హృదయులు ప్రజాసేవయందు అనురక్తిగల ప్రభుత్వోద్యోగులు,
నిరంతర శాంతరసమరందవిలసితముఖారవిందులు. సహృదయులు,
రసికులు, సంస్కారవంతులు, గృహస్థాశ్రమమునకు వన్నెగూర్చిన
ధర్మసిష్ఠాపకులు, అనవరత ధర్మకార్యాసక్తులు, కయితా వ్యాసంగ
ప్రియులు, అనేక ప్రముఖఆంధ్ర నగరములకేగాక ప్రాచీనాంధ్ర మహా
నగరమైన రాజమహేంద్రవరమున పురపాలకసంఘ ఇంజనీరుగానుండి,
రూపురేఖలు దిద్దిన శిల్పమూర్తి, అనేకమంది కవిపండితులకు గుప్త
దానమొనర్చిన వితరణశీలురు. వీరి ధర్మపత్ని వేంకటేశ్వరమ్మగారు
పతికి తగిన సతీరత్నము. మహిళాలోకమునకు మణిపూస. వీరి సద్గు
ణములే పతిచే యిట్టి సత్కారములు చేయించుచున్నదనుటలో అతిశ
యోక్తికానేరదు. చల్లనికడుపుపంటగలముత్తయిదువ. ఈఆదర్శపుణ్య
దంపతులకు •ఆయురారోగ్యైశ్వర్యాభివృద్ధిని పుత్రపౌత్రాభివృద్ధిని కల్గి
గించి వీరివంశము స్థిరముసుకీర్తితో అశాంతములను విస్తరింపి ఆచంద్ర
తారార్కముగా వసుంధరపై వెలుగొందజేయుమని శ్రీ శేషాచలవాసుడగు
తిరుపతి వేంకటేశ్వరుని భక్తిపూర్వకముగా ప్రార్థించుచున్నాను.

రంగస్వామి

—: పాత్రలు :—

పురుషులు

ధర్మయ్య (హరిజననాయకుడు)

పుల్లయ్య (హరిజన నాయకుడు)

రామయ్య (హరిజన కథానాయకుడు)

భాస్కరావు (కరణం)

అయ్యన్న (మునసబు)

బుంగయ్య (తలారి)

వీరేసు (విద్యార్థి)

శర్మ (కాంగ్రెసునాయకుడు)

ప్రసాద్ (రామయ్యకోడుకు మంత్రి)

గణపతిరావ్ (విద్యార్థి)

స్త్రీలు

లక్ష్మి (రామయ్యభార్య)

కస్తూరి (కరణంకుమార్తె)

# దున్నేవానిదే భూమి

## మొదటి రంగము

( రామయ్య, భాస్కరావు వీరేశు )

భా:- వీరిగా, ఆ వొచ్చిన మనిషెవర్రా?

వీ:- మావాడే రామయ్యబాబు,

భా:- ఎందుకొచ్చాడు?

వీ:- మీతో మాటాడే పనుందట అందుకొచ్చాడు

భా:- అలాగా, సరె యీలారమ్మను,

(రామయ్య ప్రవేశించును)

రా:- కరణంగారు నమస్కారమండి,

భా:- (చూచిచూడనట్టుగా) ఊ. యీలావొచ్చావేం?

రా:- మీరు మాకు అన్నంపెట్టే మహారాజులు. మాగ్రామాని కధికార్లు కోటానకోట్లు ప్రజలకు ఉపకారంచేస్తున్నారు, అడుగునపడిన మా బోటి పేద హరిజనులను కాపాడండే పుణ్యాం, మీతో నేను ఎన్నో పర్యాయములు చెప్పుకున్నాను ఆవగింజంతకూడ ఆలోసించారుకాదు

భా:- (గర్వంతో) అసలసంగతేమిటో చెప్పరా అబ్బాయ్,

కా:- కరణంగ్గారూ అంతా మీకు తెలుసు. కూడూగుడ్డలేని పేదవాణ్ణి కామందులువారు తప్పకుండా ఆదరించాలి.

భా:- అబ్బబ్బా అలాచంపుకుతింటావ్ సంగతేమిటో చెప్పకూడదు అంత నోర్లులేకపోతే ఎలాగరా బ్రతికేది?

వీ:- బాబు, రామయ్య వట్టి అమాయకుడు. గుండెధైర్యం లేనివాడు. అపైగా మీ ఎదురుగుండా మాటాడ్లేడు. అతడు చెప్పబోనేదేదో మనకే తెలుసు. నువ్వంటే రోకలిబోటే కదటండీ. రామయ్యా చల్ల కొచ్చి ముంత దాచుకోడమెందుకు, మనసులో వున్న దేదో చెప్పే యికూడదు. అంత భయమెందుకు, ఏదన్నా చెబితే కాదంటాడా కరణంగారు, మన గ్రామానికి కరణంగారు చేయలేనిపని వొక టుండా అనేకమంది ప్రజలకు అనేక ఉపకారాలు చేస్తున్నారు.

రా:- నోరులేనివాణ్ణి ఝిూ పాదుపొట్టకోసం ఎన్ని పరవట్లుపడినా బ్రతుకు కడతేరడం లేదు.

భా:- అదంతా తెలుసు త్వరగా చెప్పిచావరా నాకు బోలెడంతపనుందవతల

రా:- ఏముందిబాబు ఎప్పొద్దూ మీ పాదాలవద్ద బ్రతికేవాళ్ళం, మీరు మావంటి నిరుపేదలకు మేలుచేయాలంటే క్షణంపట్టదు. యింతకు మీ కొరుగందేమీలేదు. ఆ చెరువుప్రక్కనున్న బంజరుభూమిని సాగుచేసుకుందామని ఏదో ముక్కామోడుతప్పిస్తే బాగుచేశాను. దానికి పట్టాఏమన్నా యిప్పిస్తారేమోనని ఆశించివచ్చాను నాయందు కాసింత కనికరంచూపి నా కింతికూడు పెట్టించండి మహారాజా.

భా:- ఒరే అబ్బాయి, నాచేతిలోనేముంది, అదంతా పైవారిచేతిలోవుంది వారే చేయాలి. వొక్కపనుంది ధరఖాస్తువొకటి వ్రాసుకొని జిల్లా కలక్టరుదొరవారికి పంపుకోనేమూ అైతే తహసిల్దారు మొదలైన వాళ్లువచ్చి ఆభూమినిచూచి పట్టాయిచ్చేది యివ్వంది చెప్పిపోతారు యిప్పుడేపోయి ధరఖాస్తుపెట్టుకో, వేళయింది నేను భోజనానికి వెళ్ళొస్తా (లోపలకువెళ్లును)

రా:- వీరేసు ధరఖాస్తంటాండేంవిటి.

వీ:- రామయ్యా అగోడవంతా ఆయనే చూచుకుంటాడు. యీరోజుల్లో ఏ చిన్నపనికైనా డబ్బుకావాలి, ఏపని జరగాలన్నా పది డబ్బులు



ఖర్చుపెడితేనేగాని ఏ కార్యాన్నిగూడ సాధించలేకపోతున్నారు, కర ణం కీలాడీ నీకు తెలియదు ముందు అలాగే అంటాడు. నీవన్నాపని చేసుకురావలంటే కరణం చేతిలోనేవుంది నందిని పందిచేయగలడు పం దిని నందీచేయగలడు. నీళ్లలోముంచిన పాలలోముంచిన నీజే భార మని వొక్కమాటన్నావా పుబ్బతబ్బిబ్బైన నిమిషాల్లో నీకార్యాన్ని నెరవేర్చుకోచ్చాడన్నామాట. పైసాలుమాత్రం చేతిలో పడేవరకు నా వల్ల ఏపనీ కాదంటాడు ఏవో వంకలుపెడతాడు. అవేమీ నమ్మొద్దు. మనసుపూర్తిగా మాట యిచ్చేవరకు కదలొద్దు.

(భోజనంచేసి కరణంవస్తాడు)

భా:- (చేతిలో తమలపాకులు) ఏరా అబ్బాయి యింకావున్నావ్?

రా:- బాబు పేదవాడ్ని కనికరించాలి కోప్పడకండి మీరు చెప్పేమాటలు నాకేమీ తెలియలేదుబాబు

భా:- అబ్బా నన్ను చంపుకుతింటున్నావ్ నన్నేంచేయమంటావో చెప్ప కూడదు?

రా:- లేదుబాబు అనాథులం ఎలాగైనా యీకార్యంచేసి పెట్టండి. నా జీవితంలో తమ మేలు మర్చిపోను.

భా:- యీపని చేయడం చాలాకష్టం! నీ వనుకున్నంత తొందరలో జరిగే పనికాదు

రా:- బాబు నేను ఏంచేయాలో నాకు విపులంగా చెప్పండి!

భా:- ఒరే అబ్బాయి నే నెందుకు విసిగిపోతున్నానో తెలుసా యీపని సుళువుగా అనుకున్నంత తొందరగా జరిగేపనికాదు. పై అధికారుల కాళ్ళావేళ్ళాపడి బ్రతిమాలి సంతకాలుపెట్టించి మంజూరికి పంపిం చేసరికి నా తాతలు దిగొస్తారు ఎంతో శ్రమకోర్చి పనిచేయాలి ముందుగా అర్జీ వ్రాసుకోవాలి ధరఖాస్తులో ఆ భూమికొలతలు సరిహద్దులు, సర్వేనంబరు యిప్పుడు సాగుచేస్తున్నవాని పేర్లి

ముద్దర, ప్రభుత్వంవారి జీవో ననుసరించివ్రాసి కలక్టరుదొరగారికి పంపాలి దీనిలో యింతగొడవవుంది.

రా:- మీరే వ్రాసేయండిబాబు ఒకకాగితంముక్క

భా:- నీ వనుకున్నంత తొందరగా జరిగేదికాదు, యీ లెక్కలన్నీ తీయాలంటే పట్నంపోవాలి ఆ గుమస్తాలనందరిని పట్టుకోవాలి వారికేదో ఫారవేయాలి ఎలాలేదన్నా రెండు మూడు రోజులుపని దీనంతటికి పాతికరూపాయలఖర్చు చులాగ్గా అవుతుంది. నీవుగాని యీడబ్బు ఖర్చుపెట్టుకుంటానంటే వెంటనేవెళ్లి యీ కార్యాన్ని రెండురోజులవనీ, మూడురోజులవనీ సాధించుకొస్తాను యింతడబ్బు ఖర్చుపెట్టలేనంటావు యిది నావల్లకాదు వెళ్ళిరా, దీనిలో నాకు మిగిలేదిమాత్రం దమ్మిడీలేదు. ఒకటోరెండో నాచేతివే పడతాయి.

వీ:- రామయ్యా కరణంగారు చెప్పినమాటల్లో ఏమి అబద్ధంలేదనుకో, చేశాడంటేమాత్రం అక్షరాలా జరిగితీరుతుంది. ఆయనడిగిన డబ్బేదో చూడు. భూమిమాత్రం బంగారం. నీ యిష్టమొచ్చినంత పంట పండించుకోవచ్చును. నిన్నడిగేవారేవుండరు. మన పూర్వీకులు భూములు సంపాదించకపోయినా, మనమైనా సంపాదించగలుగుతున్నామని గర్వించవలసిందే. నామాట విని సమయం పోగొట్టుకోకు.

రా:- వీరేసు నా కనుమానంమాత్రం యేమీలేదు, కరణంగారినినమ్మాను ఆయన చెప్పినమాటలు వింటే పట్టా నాచేతిలో పడినట్టే అయింది కరణంగారూ పాతికరూపాయలు ఖర్చవుతాదన్నారు ఆయన స్వంతానికి యింకొక పాతికరూపాయలుకూడ యివ్వదలంచుకున్నాను మొత్తం యాభైరూపాయలు ఖర్చుపెడతాను నాపని జరిగితే అంతేచాలు.



వీ:- రామయ్యా కరణంగారు వ్రాసినదానికి తిరుగులేదనుకో. అక్షరాలా జరిగితీరుతుంది.

రా:- వీరేసు అలాంటి నమ్మకం వుండబట్టే యింతదూరం రాగలిగాను. బాబు కరణంగారు మీరడిగిన పాతికరూపాయలేకాదు ఏభై రూపాయలు యిస్తున్నాను ఎలాఅయిన నాపని పూర్తయ్యేటట్టు చూడండి మీకు పుణ్యముంటుంది యివిగో యాభై రూపాయలు.

భా:- (డబ్బు తీసికొని) అలాగే వెళ్ళిరా. త్వరలోనే నీకార్యాన్ని సాధించుకొస్తాను. (కరణం నిష్క్రమించును)

రా:- ఏదైనా లంచంతోవుంది.

సీ॥ లంచగొండితనము లాంఛనమైపోయె
పాపపుణ్యములను మరచిపోయె
కోటీశులకుగూడ కోమటిబేరమై
చేచాచు లంచము సిగ్గుపడక
లంచమున్ లేనిదే లక్షాధికారియు
అడుగుపెట్టనీడు అతనికడకు
ముడుపుపెట్టక దేవుడు మోక్షమిచ్చునుగాని
దరికి లంచగొండి చేరనీడు

గీ. లోకమున లంచమునుబట్టు లుబ్ధుకైన
కలదు మోక్షము సజ్జను ల్కొలనుపడదు
దేశమున నిండె లంచగొండీశు లకట
ఇట్టి దుర్మార్గులకు నింకెట్టిగతియొ.

# రెండవ రంగము

(హరిజనపల్లె, ధర్మయ్య, రామయ్య, పుల్లయ్య నాయకుల ప్రవేశము)

ధ:- స్వజాతీయులారా, హరిజన సోదరులారా, మీరంతా మేల్కొండి ముందంజవేయండి మనకు మంచిరోజు లొచ్చె కొద్దిరోజుల్లోనే మన జాతి వున్నతస్థితికి రాగలదు. అస్పృశ్యత చాలమట్టుకు అడుగంటి పోయింది. అందరు సర్వహక్కులు సమానంగా అనుభవిస్తారు. భూములు సమానంగా పంచుకుంటారు. దున్నే వానిదే భూమని వొప్పుకుంటారు. పరిపాలనాధికారం పంపకానికొస్తుంది. పూర్వం మనలో రాజ్యపరిపాలన చేసిన సామంతులగు వీరాగ్రేసరులు రాజ్యాంగవేత్తలు జ్ఞాపకానికొస్తారు. మనకు మంచిసమయంవచ్చింది అధికారోత్ప త్తిసిచేయమని ప్రభుత్వం ఆజ్ఞాపించింది. మీకు చేరు వునయున్న బంజర్లుగాని గయ్యాళీలుగాని పోరంబోకులుగాని స్వాధీనంచేసుకొని సాగులోనికి తీసుకురండి దున్నుకున్న భూములకు త్వరలోనే పట్టాలు ప్రభుత్వం యిచ్చేస్తుంది. ఆక్రమణచేసుకున్న భూములందు అధికపంటలు పండించి ప్రభుత్వానికి సాయపడండి పట్టాలివ్వరని అనుమానంపడకండి.

పు:- సోదరమహాశయులారా, పాడుపడిన భూములను ఫలసాయానికి తెచ్చిన మనజాతి నేటికి వెనుకపడింది. మరల ముందుకువచ్చే రోజులొస్తున్నై. బంజర్లు, పోరంబోకులు, గయ్యాళీలు బాగుచేసి సాగులోనికి తెచ్చి కోటీశులనుజేసింది. మనజాతి, చెమటా రక్తాన్ని భూమిపై ధారవోసి తిండిలేక మలమల మాడిపోయినా ఎజమానిని పాడుచేయక ఒకేదుకొకేదు లక్షాధికారులనుచేసింది మనజాతి. మోళ్లు త్రివ్వి గట్లుపోసి మళ్లుకట్టి పొలందున్ని ఎండనక వాననక చలిగాలికి జంకక సేద్యంచేసింది మనజాతి. యిది ప్రభుత్వం గ్రహించి దున్నే



వానికే భూమి యివ్వాలని సంకల్పించుకుంటుంది. కేవలం మనజాతికే యీ వ్యవసాయంచేసే ప్రాముఖ్యత దక్కిస్తుంది రోజులన్నీ ఒకేరీతిగా వుండవు. మహాత్మాగాంధీగారు మనపాలిట దైవమువలె జన్మించాడు మనకొరకు అనేక శాసనాలు నిర్మింపజేశాడు. ప్రభుత్వం వాటి నెప్పటికైన అమలుపర్చి తీరుతుంది.

రా:- బాబు నా దొకమనవి అలా వుచితార్థంగా పండించుకున్న భూములకు పట్టాలివ్వడం కష్టమంటున్నారే మునసబు కర్ణం.

ధ:- వారిమాటలు ఎప్పటికి నమ్మడానికి వీల్లేదు. రెండు ధర్మాలక్రింద మీ కా భూమిని ఖాయపరుస్తారు. హరిజనులను పైకి తెచ్చే వుద్దేశం వొకటి. దున్నే వానిదే భూమను వుద్దేశం రెండు.

రా:- ఇంతా డబ్బుఖర్చుచేసి ఆభూమిని సాగులోనికి తెచ్చినతరువాత అధికారు లేమైన మిష బెట్టి వూడబెరికితే అపుడు మనం చేసేదేమిటి బాబు. ఏదైనా కీడెంచి మేలెంచడం మంచిదండి.

పు:- రామయ్యా అంత అధర్మాని కొడిగట్టుకుంటుందా ప్రభుత్వం

రా:- ప్రభుత్వం అధర్మం చేయదనుకొండి, మన ప్రక్కనున్న మునసబు కర్ణం ఒప్పుకుంటారా, ఏదో మనకు తెలియనిచట్టం పుట్టగించి పండించుకున్నది కాసింత వూడబెరికి వారి బంధువర్గానికో అధికంగా లంచమిచ్చినవానికో అంటకట్టడానికిచూస్తారు. యేమన్నా మాటాడామా చట్టానికి విరుద్ధమంటారు. కలం వారి చేతిలో వుంటుంది. ఏదో వారికిష్టమొచ్చినరీతిగా వ్రాశేస్తారు. చూచేదెవరు న్యాయం చెప్పేదెవరు?

ధ:- ముందు కార్యాలు సాగనివ్వదు ప్రభుత్వం. అధర్మాలుచేసిన వారిని వేయికండ్లతో చూస్తుంది. సాగుచేయని భూమెంత? సాగులో వున్న భూమెంత సాగుచేస్తున్న వ్యక్తిని ఎందుకు తొలగించారు బకాయీలవల్లనా లేక హరిజనులు వుచితంగా పండించుకుంటున్నారనా యిక పరిశీలించు రోజులొస్తున్నాయి. నిరుత్సాహపడకు.

రా:- బంజర్లుఎక్కడైనావున్నాయా, మునసబు కర్ణాలు పెత్తనదారులు గడ్డిబీళ్ళుగా వుపయోగించుకోడానికే సరిపోతాయి. మాదాకా మిగులుతాయాబాబు. మిగిలినా కాలుపెట్టనిస్తారా జబర్దస్తీగా పూరందరనీ ఏకంచేసి ఎంతపనిచేయించాలో అంతపనీ చేయిస్తారు. వీరే ప్రభువులైపోతారు. వీరు ఆడింది ఆట పాడింది పాట.

పు:- రామయ్యా యిది ప్రజారాజ్యం, గతించినరోజులుకావు. సొసైటీలు స్థాపించుకోండి. తద్వారా పరపతిసంఘాలు నెలకొల్పండి. ఎక్కువ డబ్బును రప్పించుకోండి. దానిలోనుండి ఋణంతీసికొని ఎద్దులు వగైరాకొని మీపంట లభివృద్ధిచేయండి, ప్రభుత్వంజారీచేసిన వుత్తర్వులుప్రకారంగా ఎక్కువగా అధికాహారోత్పత్తిని వృద్ధిచేసి ప్రభుత్వానికి సాయపడండి, ప్రభుత్వం మనకుచేసేమేళ్ళను విరివిగాపొందడానికి ప్రయత్నంచేయండి, మనయొక్క ధర్మమైనకోర్కెలు ప్రభుత్వానికి తెలియజేయండి. ప్రభుత్వానికిమాత్రం వ్యతిరేకంగా వుండకండి.

రా:- తప్పక మీయభిప్రాయాన్ని అంగీకరించితీర్తాం. గాని వచ్చేఅవాంతరాలను మీరే ఎదుర్కోవాలి. నేడే మీ చెప్పినరీతిగా బంజరుభూములను బాగుచేసి సాగులోనికితెస్తాం పదిమందితోపాటు సక్రమంగా శిస్తులుకట్టుకొని సేద్యంచేస్తాం.

ధ:- ఆవిషయంలో మేంతప్పక తోడ్పడతాం. మాప్రాణాలు దారపోస్తాం, మీరంతా నిర్భయంగా మీకనుకూలమైన బంజర్లనుబాగుచేసి సాగుచేయండి, సాగుచేసినభూములకు పట్టాలొచ్చేటట్టు చేస్తాం, మీగ్రామంలోనున్న పరపతిసంఘం సహాయపడకపోతె మీరే స్వయంగా వొకసొసైటీని రిజిష్టరుచేయించుకోండి దానిని ప్రభుత్వం వెంటనేఅంగీకరించి మీకుకావలసినడబ్బు పరపతిసంఘంద్వారా యిస్తుంది



రా:- బాబు ఎంతఅమాయకుడవయ్య రామరాజ్యంలో జరిగినట్లే చెప్పేవు మాగ్రామంలోనున్న పరపతిసంఘం మాకేతోడ్పడేది. అప్పుకావలిస్తే గిన్నో చెంబో తాకట్టుపెట్టుకొని జీవించవలసిందే కాని పరపతిసంఘంలో వొక్కదమ్మిడీ అప్పిచ్చినపాపాన్నిపోలేదు. అప్పడిగిన్నాడు దానికెన్నోసాకులు చెబుతారు ఆసాకులు వారిబలగవర్గానికి అప్పులిచ్చేటపుడు అవసరంలేదు, వారికుటుంబములో పదిమందినైనా చేరిపిస్తారు మనలో కుటుంబానికొకరినైనా చేరనివ్వరు, ఆసంఘంలోనున్నడబ్బంత వారికుటుంబాలకే సరిపుచ్చుకుంటారు మాబోటివాళ్ళం అడగబోయేటప్పటికి అప్పులుకాతాలో పద్దులుచూపిస్తారు. అట్టేమాటాడితే మాజాబితాలోనుండి మీపేరుతీసేశామంటారు, యింతకు డబ్బేయివ్వవలసివుంటె ఏబంజరునో సాగుచేసి బాగుపడతామనేయాశ ప్రతీవారికివుంటుంది వొకకార్మికుని తనజీవితాంతంవరకు తన కాలిబొటనవేలిక్రింద నొక్కిపెట్టి వుంచాలనే చూస్తుంటాడు. అతని ఆలిపిల్లలు బానిసలుగావుండి గులాంపని చేయించుకుంటానికే చూస్తాడుగాని అతన్ని ఏమాత్రం పైకిరానివ్వడు. రైతుప్రక్కను బంజరుభూమివుంటే గడ్డిబీడుగా వుపయోగించుకోడానికి చూస్తుంటాడుగాని నాబోటివానిని చేరనివ్వడు ప్రభుత్వం పంటలెక్కువపండించమని వుత్తర్వుచేస్తేమాత్రం గ్రామాధికారి లెక్కచేస్తాడా కరణం లెక్కచేస్తాడా

ధ:- నీవంత నిరుత్సాహపడకు అటువంటిరోజులు గతించాయి. ప్రభుత్వం అటువంటిఅక్రమాలు యిక అరికడుతుంది. అంతగ్రుడ్డిలోకంకాదు అంతాగుర్తించారు.

రా:- ఏంగుర్తించారుబాబు ప్రభుత్వంవచ్చి చూస్తుందా సామాన్యమైన వొకకార్మికుడు వొకఅర్జీ వ్రాసుకుంటె వొకరివద్దనుండి మరివొకరివద్దకు చేరేటప్పటికి దానిలో బంధువర్గం గౌరవమర్యాదలు పల

తత్వాలు అన్నీ జ్ఞాపకానికొచ్చేటప్పటికి ఆఖరికి బల్లక్రిందనున్న బుట్టపాలవుతుంది. అదేపేదవానికి అపకారంజరిగే అర్ధరైతే అతి జరూరుగా అమలుజరిగితీరుతుంది. పేదవాళ్ళమీద అందరుపెద్దలే. సంపూర్ణమైనస్వాతంత్ర్యం మెచ్చినతరువాతకూడ నిరుత్సాహపడడ మెందుకు గుండెమీద చేయివేసుకొని మాట్లాడ్డానికి హక్కుంది. కార్మికవృత్తుల్లోను విద్యలోను కులమత విచక్షణలేకుండ ప్రతీ వాళ్ళం పైకిరాగలుగుతాం. కష్టపడిపనిచేసేవారికి కడుపునిండా కూడు కొంటనిండాగుడ్డ వుంటుంది. దున్నేవాడురైతు దున్నేవా నిదేభూమి, దున్నేవానికే అయిదెకరాలభూమి, నిజమైనకష్టజీవి శ్రమజీవి భూమినిదున్నేవాడే.

రేపటినుండే ప్రభుత్వంజారీచేసిన వుత్తర్వును అమలుజరిపి కరువును రానీకుండచేస్తాం. నిజంగా మావంటిపేదకార్మికుల రెక్కలమీదనే రాజ్యమేర్పడియున్నది. పేదవాడుదున్ని పండించకపోతే పెద్దవాళ్ళకు తిండిలేదు. సర్వసుఖాలుసున్న.

అవిషయం దేశంగుర్తించకలేకపోలేదు. ప్రజలు యింకామారాలి. గాంధిగారిఆశయాలు పూర్తిగాఅమల్లోనికిరావాలి. అనాడు మనం బాగుపడాలి. (తెరపడును)

## మూడవ రంగము

ప్రభుత్వం నావంటిసిరుపేదలకు యీబంజరుభూములను సాగుచేసు కోమని ఏదోఒక్క ఉత్తర్వుకల్పించి పుణ్యంకట్టుకున్నారు. బాగానేవుంది చండశాసనుడైన కరణానికితెలిస్తే వూరుకుంటాడా అని సందేహం. ప్రభుత్వమంతా అతనిచేతుల్లోనేవున్నట్టుగా చెబుతూవుంటాడు. ఆపైగా ఎన్నోఏండ్లనుండి మునసబుగారి పశువులమేతకొరకు గడ్డి బీడుగా వుపయోగించుకున్నాడు కరణానికితెలిసినతరువాత నాకు మునసబుకు ఎలాగా ముడిపెడతాడు చెబితేమాత్రం ఏంచేస్తాడు నిర్భయంగా జవాబుచెప్పి భూమినిమాత్రం విడిచిపెట్టకుండా సాగు చేస్తూనేవుంటాను. పన్నువిధించినా అప్పోసప్పోచేసి యిచ్చితీర్తాను. బంజరుభూమిలో అధికాహారోత్పత్తిని చేయమనడంవారేనా, సాగు చేసినతరువాత భూమినుండి తొలగిపొమ్మనడం వారేనా యిదేనా న్యాయం.

ఉ॥ వేలనుఖర్చుపెట్టితిని విత్తము బంజరుభూమికోసమై
చాలగ రాళ్ళదిబ్బలను సాదనచేసితిముళ్ళతోంకలన్
ఆలియు పిల్ల నేను కడు ఆకనుబెట్టుక బాధజెందితిన్
ఏల తొలంగమందురయొ యీశ్రమజీవిని నన్నువారలున్

(కరణం ప్రవేశం)

భూ:- ఎవరాయబ్బాయి.

రా:- యింతలోనే నన్నుమర్చిపోయారాబాబు, రామజోగిఅబ్బాయిని నాపేరు రామయ్యఅంటారు.

భూ:- ఓహో నీవా యీభూమిని ఎవరుసాగుచెయ్యమన్నారు

రా:- ప్రభుత్వంవారు. తరువాతమీరు. మానాయకులుకూడ చెప్పారు.

భూ:- ఏమని

రా:- బంజర్లు గయ్యాళీలు స్వాధీనంచేసుకొని అధికాహారోత్పత్తిని చేయ మని పత్రికల్లోవ్రాశారు అందుకనే యీబంజరుభూమిని సాగు చేయడానికి సంకల్పించుకొన్నాను, తప్పంటారా?

భూ:- తప్పా తప్పున్నరా, ఎవరినిఅడగనక్కర్లే నీయిష్టంమొచ్చినట్లుగా దున్నేసుకోడమేనా. మంచీమర్యాదలేకుండగ నాగలికట్టి దున్నే శావ్. ఊ నిన్నుఅరష్టుచేయిస్తాచూడు

రా:- కరణంగారు తొందరపడకండి. ప్రభుత్వంవారు చెప్పారు, నేను చేస్తున్నాను.

భూ:- నోరుముయ్ ప్రభుత్వంచెబితేమాత్రం, ఖాళీగావుందోలేదో ప్రభు త్వానికేంతెలుసు మాకు తెలుసు. నీవు తెలుసుకోనక్కర్లేదేం?

రా:- యీబంజరుభూమిని ఎవరుసాగుచేయడంలేదని దున్నుకుంటున్నాను.

భా:- దున్నుకుంటావ్. యింకోకరి కొంపవద్దకుపోయి నాయిల్లే నేనే కాపురముంటానంటే వూరుకుంటారా?

రా:- అంత తెలివిహీనుడననుకున్నారా నాయిల్లుకానిదే నేనెలా నాదంటాను.

భా:- నీభూమికానిదే నీవెలాదున్నావ్

రా:- ప్రభుత్వం వుత్తర్వుచేసిందికాబట్టే దున్నాను.

భా:- ఏదీ ఆవుత్తర్వుచూపించు

రా:- పత్రికలలోప్రకటించారు మీరేచూచుకోండి.

భా:- ప్రభుత్వంవారి వుత్తర్వుప్రకారంగానే నిన్ను అరష్టుచేయిస్తాను.

రా:- దానికి నేనుకూడా సిద్ధంగావున్నాను.

భా:- కండ్లు మీదకొచ్చి మాట్లాడుతున్నావ్.

రా:- దనముందా బలముందాబాబు, రెండూలేని నిరుపేదల కండ్లెలా మీదకొస్తాయి.

భా:- ఓహో మీరుపైకిరావడం తిరుగుబాటుకోసమున్నమాట, హరిజనాభ్యోదయం అనడం మహాత్మునికి మతిపోయిపెట్టాడుగాని, ఎందుకొచ్చినపని.

రా:- హరిజనులకు మీరుచేసే అవకాశాలన్నిటిని అరికట్టడానికే వారి జనాభ్యోదయం, యింకా మీకుతెలియదేమో మీరుచేసేమోసాలు అన్యాయాలు ముందుకు తీసుకురావడానికి మేం సిద్ధంగా వున్నాం.

భా:- ఏంవిటామోసాలు

రా:- చెప్పమంటారా, ప్రభుత్వంవారు దయదలచి నాలాంటి నిరుపేదలకు ఏ పోరంబోకునో యిస్తే సాగునకు పనికివచ్చినా రాకపోయినా పండినా పండకపోయినా అధికపన్నులు విధించి కట్టకపోతే వేలంవేయడమో లేక పంటపండినతరువాత స్వాధీనంచేసుకోడమో జరుగుతూంది యిది మోసంకాదంటారా? చదువులేని అమాయకుల చేత వ్రేలిముద్దర్లు వేయించి వారిపేర్ల మీద బంజరుభూము లిప్పించి వారిపేరను పన్నులుకట్టి మీ స్వంతానికి పంపించుకోడం మోసంకాదూ.

రా:- పై అధికారికి తెలియనివ్వకుండా నిరుపేదల కిచ్చిన ఏ యీనాంభూములలోనో అధికపంటలుచూచి వోర్చుకోలేక మునసబుగారి మేనల్లునికో కరణంగారి బావమరిదికో యివ్వడంకోరకు ఆ భూమిని చెరువుగర్భమనో గ్రామస్తులు నడిచేమార్గమనో మిషబెట్టి అధికారులకు వ్రాసి తొలగించడం జరుగుతూవుంటుంది అది మోసంకాదా?

భా:- ఎన్నటికినికాదు ప్రభుత్వంవారి ఆజ్ఞ శిరసావహించి పనిచేయక తప్పదుగనుక ప్రజలకు యిబ్బందికరంగావుంటే తొలగించకతప్పదు

రా:- పంటలు పండినతరువాత మునసబుగారి మామూలుకొంత, కరణంగారి మామూలుకొంత, తలారివానిమామూలుకొంత యీ ముడుపులలో ఏదికట్టకపోయినా కట్టినా పన్నులు చిట్టాలో జమాలేకుండ పెనాల్టీలతోసహా ఎప్పుడో ఒకప్పుడు కాగితంమీద వ్రాసి పంపుతారు. అంతపన్ను అమాంతంగా కట్టలేకపోతే చరాస్తి చిరాస్తి జప్తుచేయడం పైగా భూమిని స్వాధీనంచేసుకోడంకూడా జరుగుతూంది యిది మోసంకాదా?

భా:- సంతోషపూర్వకంగాయిచ్చినదానికి లంచంగా భావించడం యిచ్చిన పన్నులకు వెంటనే రసీదువ్రాసిస్తాంగాని డబ్బుతీసికొని ఎన్నడు మోసంచేయం. ఒకవేళ తలారివాడు పొగడితే చెప్పలేంగాని,

రా:- చదువులేని అమాయకులచేత వ్రేలిముద్దర్లువేయించుకొని వారిపేర్ల మీద బంజరుభూములుగాని గయ్యాళీలుగాని తెప్పించి వారిపేర్ల మీద పన్నులుకట్టి మీరు పండించుకొని తినడం పేదవాళ్ళ నోళ్ళు కొట్టడం యిది మోసంకాదా?

భా:- నేటికి మమ్మల్ని నిందించడానికి బయల్దేరావ్ మొనగాడివి యిక నోరుమూసుకో మేము మోసాలు చేసేవారం, మీరేమీ మోసాలు చేయడం ఎరుగనివారు, చాలాబాగుంది యింతకు మీకంటె మోసాలుచేసేవా రెవరున్నారు?

రా:- మోసాలా? మా యింటావొంటాకూడా లేవు, కష్టజీవులం, ఎండను లెక్కచేయక వానకు జడిసిపోక చలిగాలిని ధిక్కరించి భూమిలోపడి దున్ని పుష్కలంగా పంటను పండించి మెప్పుబొందుతాం, మీరంతా మా రెక్కలకష్టాన్ని అనుభవిస్తున్నారు. మా చెమటారక్తాన్ని ధారవోసి పండించిన ఫలసాయాన్ని తింటున్నారు మా ఎముకల్లో నున్న మూలుగును, కరిగించి పండించిన పంటలతో పెద్దపెద్దబిరుదులు పదవులు సంపాదించుకొంటున్నారు. భూమినిదున్ను నారం మేము బొజ్జలు పెంచుకొనువారు మీరు.

భా:- పిచ్చివాడా భూమిగలవాడు హాయిగాతిని సుఖపడకపోతే దున్నువా డెలా సుఖపడతాడు కూలివాడు కష్టపడుతూనేవుండాలి. భూస్వామి ఎప్పుడూ సుఖపడుతూనే వుంటాడు దున్నువాని నుదుట కష్టపడమనివ్రాసుంది, భూస్వామినుదుట సుఖపడుమనివ్రాసుంది

రా:- ఆరోజులు మారిపోయాయ్ యీరోజుల్లోమాత్రం అలా ఎన్నడూ జరుగనివ్వం మా బొందిలో ప్రాణమున్నంతవరకు మా హక్కులు కోసం పోరాడ్తాం కష్టపడి దున్నువానిమీదే ఆధారపడివుంటుంది దేశం దున్నువాడే నిజమైన రైతు. దున్నువానిదేరాజ్యం, దున్నువాడే రాజ్యపరిపాలకుడౌతాడు.

భా:- ఓహో తిరగబడిందన్నమాట వ్యవహారం, అవును విషవృక్షమొక్కను లేతప్పుడే తుంచివేయాలి మాని్నుకడితే వ్యాపించేస్తుంది యింతకు నీవు భూమినుండి తొలగిపోతానంటావా అధికారులతో చెప్పించుకుంటానంటావా?

రా:- నేను భూమినుండిమాత్రం తొలగదలంచుకోలేదు.



భా:- అయితే తగిన ప్రాయశ్చిత్తమే చేయించుకుంటావ్ సరె నేనిప్పుడే పోయి తగిన బందోబస్తుతో వస్తాను. (నిష్క్రమించును)

రా:- వీరి మోసాలు సాగినంతకాలం సాగాయి యిక సాగవ్, సాగనివ్వం నోరులేని అమాయకప్రజల నోళ్లుకొట్టి ధనం సంపాదించి ప్రభుత్వానికి నమ్మినబంటులై జీవిస్తున్నారు. వీరి కుట్రలు, మోసాలు బయటపెట్టితీరాలి. వీరి దౌర్జన్యానికి బలియైనాసరేగాని నేనుపట్టిన పట్టుమాత్రం విడిచిపెట్టను. (తెరపడును)

# నాలుగవరంగము

(అయ్యన్న కూర్చొనియుండును)

అ:- వీరేశు

వీ:- బాబు

అ:- కరణంవొస్తానన్నాడు యింకా వొచ్చాడుకాదేం, సంతకాలేవో వున్నాయన్నాడు.

వీ:- ఓచ్చేవేళయింది బాబు,

అ:- యీనెలలో జమాబందివుందన్నాడు రికార్డంతా సిద్ధంగావుందోలేదో

వీ:- ఎప్పుడూ అంత అశ్రద్ధచేయడుబాబూ. కరణంగారు చాలా తెలివైనవారు, ఒకవేళ డబ్బుపొరపాటొచ్చినా సర్దుబాటుచేసుకోగలిగిన మనిషి. బ్రాహ్మణుడో, బ్రహ్మదేవుడో అన్నారు. ఎలాగా గడుచు బుర్రబాబు. అవులిస్తే ప్రేవులు లెక్కపెడతాడు.

అ:- అలాంటివాడుకాబట్టే నాతో అవసరంలేకుండానే మన వ్యవహారాలన్నీ సరిచేస్తుకుపోతున్నాడు.

వీ:- బాబు మీమీద దోమవ్రాలితే ఆయనమీద దూలంపడినట్టుగా భావిస్తారు.

అ:- అవును అంతమంచివాడుకాబట్టే యిరువది ఎకరాల పల్లపునేల పిట్టల చెరువుగర్భం, మరకభూమిగా వ్రాసేసి సేద్యంచేసుకుంటున్నాడు ఏమన్నా అన్నానా?

వీ:- యిపు డాయన కేమిలోటుబాబయ్యా, ఎలాలేదన్నా వందెకరాల భూమిని సంపాదించుకున్నాడు. మన గ్రామస్తులకు తలలో నాలుక లాగ మెలగుతున్నాడు. చిన్నపనీ పెద్దపనీచేసిపెడతాడు. దానికి తగినట్లు రోజూ రూయింటిఖర్చు ఎత్తుకుపోతూనేవుంది చేతిలో రెండో మూడో పడుతూనేవుంటాయ్.

అ:- ఆపైగా మనయింటివద్ద చుట్టఖర్చు ఎత్తుకుపోతుంది. రోజూ కూర గాయలూ పట్టుకుబోతున్నాడు. ఆవకాయకు సరిపడిన మామిడి కాయలూ తీసికుపోతున్నాడు. యిక యిబ్బందేమిటి చెప్పు.

వీ:- ఎలాఅయినా ఆయనఆడది బహుయిల్లాలండి. పౌరుషంటే ఆవిడదే

అ:- అతనుకూడ బహు జాగ్రత్తఅయిన మనిషి. అరుగో! వారుకూడా వొస్తున్నారు.

భా:- ఏమిటండోయి మునసబుగారూ నాగురించిచెప్పుకుంటున్నారు.

అ:- అవును మీమాటే తలంచుకుంటున్నాం. యీవేళ యింకావచ్చారు కాదేం అని.

భా:- ఏంరావడంలెండి కొంపమునిగినంతపని జరిగింది

అ:- ఏమిటది?

భా:- మనగ్రామంలో రామజోగిగాడబ్బాయి రామయ్యగాడు,

అ:- ఆ ఆ తెలుసు

భా:- ఎంతపనిచేశాడో చూశారా?

అ:- ఏంచేశాడు?

భా:- యీమధ్య మనకు నోటీసు జారీచేశారు చూడలే ప్రభుత్వంవారు!

అ:- ఏమని

భా:- హరిజనులను యేయభ్యంతరం లేని బంజరుభూములను స్వాధీన పర్చుకొని వుచితంగా ఆహారోత్పత్తిచేయమని,



అ:- అవునవును

భా:- ఆ రామయ్యగాడు చెప్పకుండా చేయకుండా తూరుపుదిక్కున ఆ చెరువుప్రక్కగా మీ పశువులకు ఉపయోగపడుతూవున్న ఆ భం జరుభూమిని ఆక్రమణచేసికొని దున్నేశాడు విత్తనాలుగూడ జల్లి వేయడంకూడ జరిగిపోయింది.

అ:- అదేదొరికిందా వెధవకి అంతధైర్య మెలావచ్చిందీ అని.

భా:- ఆమధ్య హరిజనపల్లెలో హరిజనసభ జరుగుతూందని దండోరా వేయించారు

అ:- ఆ ఆ.

భా:- వారి హరిజననాయకు లొచ్చి పత్రికల్లోపడ్డ విషయాలు చదివి చెప్పి బంజ రెక్కడున్నా సరె ధైర్యంగా పండించుకోండి ఎవరిని అడుగక్కరలేదని రెచ్చగొట్టారు. ఆమాటమీద యీ రామయ్య గాడు ఆ పదెకరాలు వూడ్చేశాడు.

అ:- ఆహా అంతపని జరిగిందీ

భా:- జరిగిందీఅంటె బండముండాకొడుకు ఆపైగా నాతో చాలాసేపు వాదించాడు

అ:- వూరుకున్నారా జోడుతియ్యక వాడికింత వొళ్ళుపొగరెక్కిందా?

భా:- ఒకమాటేమిటండీ, నానాదుర్భాషలుపలికాడు. పోనీగదాఅని వూరుకున్నాను,

అ:- అదికూడానా గాంధీగారి మాటలు వాళ్ళ బుర్రల్లో పడ్డాయన్న మాట

భా:- పడడమేకేనా మన స్వాతంత్ర్యంకంటె వాళ్ళకే ముందు స్వాతం త్ర్యం వచ్చినట్లుగా మాటాడుతున్నాడనుకోండి, ఎటూ మాటాడ లేకపోయాను

అ:- భూమినుండి ముందు తొలగమనిచెప్పలేదా?

భా:- చెప్పడానికి వొకట్టిన్నో

అ:- యీ గాడిదకొడుకు లేమయ్యారు?

:- ఎవరినీతీసికు వెళ్ళలేదు వ్యవహారం యింతవరకువస్తుందని అనుకోలేదు

:- అయితే మన మిప్పుడుచేసే కార్యక్రమ మేమిటో చెప్పండి

:- వాడిని ఎలాగైనాసరే ఆభూమిలో అడుగుపెట్టనివ్వకుండా ముందు చేయాలి

:- ప్రభుత్వం మనకు జారీచేసిన వుత్తరువును కప్పిపుచ్చినందుకు మన కేమైన చిక్కొస్తుందేమో ఆలోసించారా

:- ఆలోసించకేం, అంతకీ అడిగితే సాగుచేయడానికి పనికివచ్చే భూము లేమీలేవని, ఒకవేళ వున్నా ప్రజాసీకానికి యిబ్బందికరమైనవని అంతకూ దరియాప్తుకొస్తే అల్లా పండించేవారు లేరని ఏవో మిష బెట్టవచ్చునులెండి. ఆ మాత్రం తప్పించుకోలేమంటారా?

:- యీ దొంగముండాకొడుకులు రిపోర్టు పెడితే కొంపమునుగుతుందేమో

:- అప్పటికి ఎలాగా సర్దుకుంటాం, యిప్పుడు రామయ్యగాడు పండించే భూమి చెరువుగర్భమని మిషబెట్టి తొలగించివేయడమె

:- ఒకవేళ తొలగనంటె

:- దండప్రయోగమేనండి,

:- హరిజనులంతా తిరుగుబాటు చేస్తారేమో

:- ఎప్పటికీ అవ్వరు. అలా అవ్వకుండానేచేస్తానుగా, అలాఅయినా్నడు యీగ్రామంలో కాపురంచేయగలరా?

:- అయితే రామయ్యగాడ్ని యిక్కడకు పిలిపిద్దామా

:- పిలిపించేకంటే తలారులను పంపించి వెళ్ళగొట్టించడం ముందుగా జరిగించాలి. వీలైతే తరువాత మనవాళ్ళను కొంతమందిని పంపించడం చాలామంచిది

(వీరేశు బుంగయ్య ప్రవేశం)

:- ఎవరా అక్కడ!

:- ఏంబాబు



:- మీరిద్దరువెళ్లి చెరువుప్రక్కనున్న బంజరుభూమిలో మనకు తెలియ కుండ రాంగాడు సేద్యంచేస్తున్నాడు. మర్యాదగా తొలగమని చెప్పండి. కారణమేమని అడుగుతాడు. మామునసబుగారి ఆజ్ఞని చెప్పండి

:- వినకపోతేబాబు

:- దంచడమే

:- తొందరపడకండి కరణంగారు

:- తొందరపడకపోతె మనమాయలన్నీ బయలుపెట్టేస్తాడు. తీరా అలాపెట్టినా్నడు మనకు చెరసాలతప్పదు

:- అయితే ఏంచేద్దామంటారు.

:- ముందు వాడికి దండప్రయోగం చేయించకతప్పదు, ఆదెబ్బతో చెదిరిపోయి మళ్ళా ఆ భూమి తొక్కకుండా పోతాడనుకొండి

:- చాలాబాగుంది యింతకూ వాడిని ఎవరో వెనక ఎగదోసేవాళ్ళు వున్నారుసుమీ!

భా:- లేకేం వాళ్ళ నాయకులే

అ:- వాళ్ళకు యిలాంటి విషయాలుకూడా తెలుసంటారా?

భా:- అదేమిటండీ వాళ్లంటే సామాన్యంగావున్నారా, హరిజనులకు ప్రతినిధులుగా వారిజాతిలోనే నోరుగలవాళ్ళు నిలబడ్డారు. ప్రభుత్వం హరిజనులకోసం ప్యాసుచేసిన చట్టాలు పత్రికల్లో ప్రకటన చేస్తుంటే అవి చదువుకొని వారి జాతికి వినిపిస్తూవుంటారు. గాంధీ గారి సందేశాన్ని ప్రభుత్వం శిరసావహించి హరిజనాళ్లని అభివృద్ధి చేయడంకోసం ప్రభుత్వం సర్వవిధాలా ప్రయత్నంచేస్తుంది.

అ:- అయితే యీ అధికారోత్పత్తినిగురించి ఆ తప్పీళ్ళు వాళ్లకు బాగా తెలుసునన్నమాటే

భా:- తెలియబట్టే ఆ బంజరుభూమి అంతధైర్యంగా పండించగలిగాడు.

అ:- అయితే యిప్పుడు మనం వాడిపై దౌర్జన్యంచేసినా లాభంలేదే అనుకుంటాను

భా:- లాభంలేకపోవడమేమిటి ముందుగా ఆరవనంబరు నోటీసు తరు ఏడవనంబరునోటీసు జారీచేయడం తొలగనంటే చేయవల ప్రాయశ్చిత్తంచేయడం

అ:- అది ప్రమాదంకాదా?

భా:- ఆమాత్రం ప్రమాదాన్నే తప్పించుకోలేకపోతే యీ వుద్యో చేయలేం

అ:- వాళ్లుకూడా పైకి చదువుకొని పైకివచ్చారు మనం ఏంచేసినా వి స్తున్నారు యీవిషయంలో వారంతా ఏకమైపోతారేమోనని భ

భా:- మనపై అధికారులు మనకు పూర్తిగా బలమిస్తే వారంతా మైనా పర్వాలేదు

అ:- పై అధికారులు తప్పుకొనేటప్పుడు మన కొంప కీలోడవ

భా:- మనమే చూచుకోవాలి అది ప్రమాదించకుండా గ్రామాధి లంగనుక,

అ:- మనమే గడుచువాళ్ళమని అనుకోకూడదు వాళ్లలోకూడ రివిన ఆఫీసర్లు కలక్టర్లు పోలీసువుద్యోగస్తులు అగ్రికల్చర్ ఆఫీసర్లు వె ఆఫీసర్లు, కోఆపరేటివ్ ఆఫీసర్లు, ఎసంబ్లిసభ్యులు, ఢిల్లీపార్ల మె మెంబర్లు అన్నిఆఫీసుల్లోను ఆవరించుకొనివున్నారు. సమయమె వాళంతా ఒకరికొకరు సహాయంచేసుకుంటారు. వెనుకటిరో కావు ప్రతీవాళ్ళకు పరిపాలనావిధానం ఏమిటో తెలిసిపోయి అందుకనే భయం

భా:- మీరేమీ భయపడకండి మీప్రాణానికి నాప్రాణం అడ్డేస్తాను

అ:- అవునుగాని ఏడవనంబరు నోటీసు భావమేమిటో చెప్పండి

భా:- అంటె అధికారోపహారోత్పత్తికొరకు బంజరుభూములను వినియోగప కొనవచ్చును సక్రమంగా పన్నులుకట్టినను ఆభూమి చెరువుగర్భ



లందుగాని రహదారులందుగాని శ్మశాన వాటికలందుగానివున్నచో తక్షణం ఆరు ఏడు నంబర్లుగల నోటీసులతో వెడలగొట్టవలసి యుండును

అ:- అదా. అలా అయితె నిజంకాకపోయినా అవునని మనం ఋజువుజేసి తొలగించివేయుగల శక్తి మనకుందన్నామాటే, యిక చూడ్డమెందుకు? వెంటనే నోటీసు జారీచేయండి

భా:- చేయడానికి అన్నీ సిద్ధంగానేవుంచాను, చేసిన తప్పిదానికి మనకాళ్లు పట్టుకుంటాడని చూస్తున్నా

అ:- వాడు చాలా పొగరుబోతుగానే ప్రవర్తిస్తున్నాడు అందులోకి చదువుకున్నవాడు ఆమాత్రం తెలియకుండా ఆభూమినిదున్నలేదు

భా:- ఆ పొగరుబోతనం మనవద్ద పనికొస్తుందండి

అ:- అది పొగరుబోత్తనం అనుకోడానికి వీల్లేదులెండి పేదరికం అలా చేయిస్తుంది

భా:- పేదరికమైతే పాలేరుగావుండి యజమానిని నమ్మి దయసంపాదించుకొని జీవించాలిగాని ఆపొగరుబోత్తనంఎందుకు? మీకు తెలియదుగాని వాళ్ల పట్టుదలేమిటో తెలుసా. సాగుచేసుకుంటున్నా బంజరు భూములకు త్వరగా పట్టాలివ్వమని పట్టాలిచ్చిన తరువాత మనల్ని లెక్కచేయకుండ తిరుగుదామని

అ:- ప్రభుత్వంవారు యింకొకపని చేస్తే చాలాబాగుండును బంజరుభూములను పూర్తిగా వారికిచ్చేయకుండా, కవులకిచ్చి అధికాహారోత్పత్తిని చేయమంటె దివ్యంగా జరుగును. భూమి ప్రభుత్వానికేవుంటుంది. కవులుడబ్బు చేచిక్కుతుంది.

భా:- మీరు కాస్త సిచ్చినమ్మకమెందుకండి, పట్టాలివ్వడం ఎప్పటికీ కుదరదు యీ మాదిరిగానే భూములన్నీ పంటలకు పనికొచ్చేలాగు బాగు చేసేవరకువుంచడం తరువాత ప్రభుత్వంపెట్టుబడితోనే సాగుచేయించడం దేశంలో కాటకాన్ని తెగటార్చడం యిల్లాచేసి ప్రాశ్చాత్య

దేశాలకుమల్లె అధికాహారోత్పత్తినిచేసి దేశంలో క్షామదేవతను తరిమివేయడంకోసం అనేకవిధాలా ఆలోచిస్తుందిప్రభుత్వం.

– అదీనిజమేగాని ప్రభుత్వమేపూనుకొని పంట పండించమన్నానాడ మనంకూడా పడిపోతాం నాస్వంతభూమి పదెకరాలే. పండెకరాల గయ్యాళీపూడుస్తున్నా అదంతా వొదులుకోవలసిందేగా.

:– ఇదిపోతే రేపుపండించన్న భూమి మనలనేపండించమంటారు అప్పుడ మాత్రం మనచేతిలోనేవుంటుంది ఆపంటంతాను మన మొక్కుబున్నా రాజులమే.

– ఆనాడువా లేమ్ము. చాలునమూటున తిండిగింజలు సంపాదించుక న్నట్లు మనంకూడ చేయవచ్చునంటారు.

:– అలా ఎందుకుచేయాలి ధైర్యంగానే చేయగలుగుతాం

:– ప్రభుత్వాన్ని మోసంచేయడం నాకిష్టంలేదు

:– మనంచేసే కార్యాల్లో ఏదిమోసంకాదో చెప్పండి.

:– మనగుట్టుమనం బయులుపెట్టుకోడంఎందుకండి జరగవలసినకార్య మేదో చూడండి.

:– (నోటీసువార్నియును) వారే బుంగా యీనోటీసు తీసుకుపోయి రామయ్యగాడికి అందజేయరా. తక్షణం భూమినుండితొలగిపొమ్మ నిచెప్పు.

:– చిత్తంబాబు

:– వీరేసు యిక్కడేవుండరా.

:– చిత్తం. (తెరపడును)

(రామయ్య తనభార్య లక్ష్మి యింటివద్ద)

రా:– లక్ష్మి యీయేడు మనబంజరుభూమి చాలా. బాగుగాపండింది యీపంటతో మనయీవత్తుబుణాలు పూర్తిగాతీరిపోతాయి, తిండి కివమాత్రం లోటుండదు. మనకార్యాలన్నీ సఫలీకృతంకాగలవ

:– భూమిని బాగుచేయడానికి ఎంతడబ్బయిందంటారు?



రా:– అయ్యింది రెండువేలు పైగా.

ల:– యీ పంటలో డబ్బొచ్చేస్తుందంటారా?

రా:– రాకేం పుష్కలంగాపండింది.

ల:– అయితే వొచ్చేపడు మనప్రసాద్ బాబుకు పెండ్లిఏర్పాటు చేసుకో వచ్చునన్నమాటే

రా:– తప్పకుండా చేయకలుగుతాం.

ల:– సోమవారంనాడు గౌరీనోమునోచుకోవాలి కావలసినవి తీసుకురండి.

రా:– తప్పకుండాతీసుకొస్తాను (కొ)త్తనాగళ్లుచేయించాను వాటకూడా పూజచేయాలి.

ల॥ అదే మనకులక్ష్మి. వాటికే ముందుపూజచేసుకొందాం.

రా॥ లక్ష్మి చెప్పడంమర్చిపోయాను మనపంటనుచూడగానే కరణానికి కడుపుమంటగలిగింది.

ల॥ కడుపుమంటకాదు వుచితార్థంగావచ్చిన భూమిని యీర్ష్యభావం కూడా కలిగేవుంటుంది

రా:– అప్పైగా ఎన్నోఏండ్లనుండి మునసబుగారిపశువులకు గడ్డిబీడుకోసం ఆబంజరుభూమిని అట్టేపెట్టివుంచారు. యిప్పుడు మనస్వాధీనంలో వుంచుకొని సాగుచేసుకుంటున్నామంటె యీర్ష్యభావం ఎలాగా వుంటుంది.

ల:– ఇంతకు కరణమేమంటాడు?

రా:– భూమినుండి తొలగమంటాడు. అంతకంటె ఏంచేస్తాడు

ల:– తొలగనంటె?

రా:– తలారులతో తొలిగిస్తానంటాడు.

ల:– అయితే.వీరిష్టమేనా యికప్రభువుల్లేరా?

రా:– ప్రస్తుతానికి ప్రభువులు పైఅధికారులూవీరే.

ల:– వారి నిరంకుశత్వం నిరుపేదలమీదేనా అందరిమీదకూడా యిలాగే జులుం చూపిస్తారా?

ల:- ప్రసాద్ వొచ్చావా యిప్పుడే తలంచుకుంటున్నాం నిన్నుగురించి.

రా:- బాబు పరీక్ష ఎలావ్రాశావ్

ప్ర:- నాన్నా చాలాబాగావ్రాశాను.

రా:- అయితే ప్యాసవుతావన్నమాటేగా?

ప్ర:- తప్పకుండా ప్యాసవుతా నాన్నా.

ల:- రేపుసోమవారం గౌరీనోము నోచుకుంటాంబాబు

ప్ర:- తప్పకుండా చేయాలమ్మా నేనుగూడ వొచ్చానుగా అన్నీసిద్ధపర్చారా?

ల:- అన్నీసిద్ధంగా వున్నాయి. నీవుమాత్రం యిల్లంత అందంగా అలంకరించాలి.

ప్ర:- తప్పకుండా చేస్తానమ్మా, యిప్పుడే బజారుకుపోయివొస్తాను.

(నిష్క్రమించును)

రా:- లక్ష్మీ మనమనుకున్నట్టుగానే బుంగయ్యవస్తున్నాడు చూడు

ల:- ఏదోకాగితం పట్టుకొని వొస్తున్నాడు అదిగో చేతిలోవుంది.

రా:- సరే నీవెళ్ళిరా మాటాడతా.

(బుంగయ్యప్రవేశం)

రా:- బుంగయ్యా వచ్చావేం?

బు:- కరణంగారు నీకునోటీసుపంపారు

రా:- ఏమిటానోటీసు?

బు:- యిదుగో చదువుకో (నోటీసుచేతికిచ్చాడు)

రా:- (నోటీసుచదువును) చాలాబాగావుంది. యింకా ఏం చెప్పాడు?

బు:- త్వరలో భూమినుండి తొలగిపొమ్మన్నానని చెప్పమన్నాడు.

రా:- అంతేనా యింకేమన్నా చెప్పమన్నాడా?

బు:- మర్యాదగా తొలగిపోతాడా తొలగిపొమ్మను లేకపోతే దౌర్జన్యంగా వెళ్లగొట్టవలసియుంటుందని చెప్పమన్నాడు.

రా:- అంతమాటన్నాడా?



బు:- అంతేకాదు వెళ్లగొట్టడానికి సర్వహక్కులు మాకేయిచ్చాడు.

రా:- అంటే కొట్టికూడ భూమినుండి వెడలగొట్టమన్నాడన్నమాటేకదూ?

బు:- అవును

రా:- యీవిషయం మునసబుగారికికూడా తెలుసా?

బు:- తెలియకేం యిద్దరుఆలోచించి చేసినపనేగాయిది.

రా:- మునసబుకూడ యింతఅధర్మానికి వొడిగట్టుకున్నాడన్నమాటేకదూ?

బు:- పట్టాలేనిభూములన్నీ లాక్కోవడానికే చూస్తున్నారు ధర్మాధర్మాలు వారికేమి అక్కర్లేదుగా.

రా:- వారికవసరమున్నంతకాలం అధికాహారాన్ని పండించమన్నారా అవసరంతీరినతరువాత భూమినుండి వెడలిపొమ్మంటున్నారా అదే నాన్యాయం.

బు:- అవును అదినుందుగు ర్తించకుండా భూమినిబాగుచేశాం, పంటపండించుకున్నాం యిప్పుడు పంటలుఅధికంగా పండించనవసరంలేదు అంటుకొరకే భూమిని విడిచిపెట్టమన్నారు

రా:- వారుబంజరుభూముల్నిచ్చింది హరిజనోద్ధరణకొరకా లేక దేశంలో కరువునెదుర్కొనడంకొరకా?

బు:- కరువునెదుర్కొనడంకొరకే అక్కడక్కడున్నా బంజరుభూములను సాగుచేయమన్నది.

రా:- ఇప్పుడునేనుసాగుచేసే బంజరుభూమి మునసబుగారికి గడ్డిబీడుకు లేకుండచేశాననేనా, నన్నాభూమిని విడిచిపెట్టమన్నది?

బు:- అవును పశువులకుకొనుకోనక్కరలేకుండ గడ్డి గడిచిపోతుంది

రా:- అక్కడక్కడవున్న గయ్యాళీలు బంజర్లు పోరంబోకులు బంధువుల పేర్లమీదవ్రాయించి సాగుచేసూనేవున్నాడు. దానిమీద స్వంత భూమిమీదవొచ్చే రాబడిచాలకే నేను ఆక్రమణచేసింది కావాలంటున్నాడా?

బు:- గ్రామాధికారి చేసినా మెప్పించుకోగలడు మనం ఏంచేసినా తప్పుగానే కనబడుతుంది.

రా:- అయితేనేను ప్రభుత్వానికి తెలియపర్చుకొని ఏదోపరిష్కారంచే
కొనేవరకు నాభూమినుండి తొలగమంటెతొలగను.

బు:- అలా చెప్పమంటావా?

రా:-చెప్పడమెందుకు. మీావుత్తరువుప్రకారంగా నోటీసుజారీచేశానని చెప్ప

బు:- సరె వెళ్తొస్తా

రా:- మంచిది. (బుంగయ్యనిష్క్రమించును)

రా:- లక్ష్మి

ల:- ఆ

రా:- ఇలారా

ల:- ఏమండి

రా:- నేచెప్పినట్టేజరిగింది మనభూమిలోనుండి జరూరుగాలేచిపొమ్మ
నోటీసుయిచ్చి వెళ్ళాడుబుంగయ్య.

ల:- వారిష్టమేనా?

రా:- ఇప్పటికివారిష్టమైనట్టే తొందరగాపోయి పై అధికారులకు చెప్పుకు
దామంటె అది క్రిందనున్న ఆఫీసర్ల చేతుల్లోనేవుండి చివరకు బుట్ట
దాఖలాఅయిపోతుంది కేసుపెట్టుకుందామాఅంటె వున్నడబ్బంత
యీపంటకు పెట్టుబడితోనేసరిపోయింది చేతిలోదమ్మిడీలేనప్పుడు
ఏంపనిజరుగుతూంది.

ల:- అయితే యిపుడేంచేద్దామనుకుంటున్నారు

రా:- తరువాత ఆలోచించుకుందాంనెమ్మదిగా (తెరవాలును)

(రామయ్య లక్ష్మి పొలంలోధాన్యం ఎగరపోతఅయ్యన్న భాస్కరావు)

భా:- రామయ్యా ధాన్యం జప్తుచేయాలి అలావిడిచిపెట్టు

రా:- ఎందుకొరకు?

భా:- రెండువందలరూపాయలు పెనాల్టీయివ్వవలసియున్నావ్ నేడే నీధా
న్యంజప్తుచేస్తున్నాం

అ:- అదిగాక నీవు ఆక్రమణచేసినబంజరుభూమిని తక్షణంవిడిచిపెట్టాలి



రా:- కారణం

అ:- నీవుచేసేభూమి చెరువుగర్భం కనపడ్డంలే

రా:- చెరువు చాలాదూరముందే

భా:- మాలెక్కల్లో చెరువుగానేవుంది.

రా:- కరణంగారు నాభూమికి అనాడేయిస్తానన్నారు పట్టాఏదో బహు
మతికూడా చదివించుకున్నాను. భూమినివిడిచిపెట్టమంటారేమండి.

భా:- ప్రజలకిబ్బంది కరముగానున్నభూములను ఎవరు ఆక్రమణచేయ
కూడదు అల్లు ఆక్రమణచేసియున్నపక్షమున వెంటనేతొలగించ
మని మాకు ప్రభుత్వంవారు వుత్తరువుచేశారు.

రా:- నేను యిదివరకే ఆక్రమణచేసియున్నాను నేను యిప్పుడేమి ఆక్రి
మణచేసియుండలేదు అపైగా ప్రజల కిబ్బందికరముగాలేని భూమి
యిదివరకులేనివుత్తరువు యీవేళఎలాయిస్తారండి.

భా:- ఏమో ముందుఖాళీచేయడం అవసరం.

రా:- నేను ప్రభుత్వంవారికి తెలియపర్చుకొనేవరకు ఆగండి.

అ:- అదేమిపనికిరాదు నీవు ముందుతొలగిపోవడంజరగాలి.

రా:- అంతతొందరగా తొలగించమని మీకు త్తరువుచేశారాప్రభుత్వంవారు

భా:- ఆగడుచుకబుర్లు యికమాని తొలగవయ్యా.

రా:- ఇలాగ ఎంతమందిపేదల పీకెలుకోస్తారు

భా:- మేంగాని కసాయి వారమనుకున్నావా?

రా:- కసాయివారికన్నా కనికరముంటుంది కాని మీకుమాత్రం కనికర
ముంటుందని అనుకోను.

అ:- ఏమిటి నీకుచేసినద్రోహం యిన్నాళ్ళనుండి పడించుకొని హాయిగా
తిన్నావ్ యిప్పుడుతొలగమంటె కష్టంతోచిందా, నీస్వంతంకాని
దానికి అలాదుఃఖపడతావెందుకు.

రా:- ఏనాడుమీకు లంచంయివ్వకపోతె ఆనాడేజప్తంటారు లేకపోతె
భూమినుండి తొలగిపొమ్మంటారు.

భా:- నీకుహక్కులేని భూమిలో నీవెలాగుంటావయ్యా.

రా:- హక్కులేకపోతే యిన్నాళ్ళవరకు ఎందుకూరుకోవాలి. ఇప్పుడెం దుకుపొమ్మనాలి. ఆపైగా వూరికినేపండించుకుంటున్నా. హెచ్చు పన్నుతోసహా బకాయిలేకుండ యిస్తూవచ్చాను

భా:- బకాయీవున్నావోలేదో నీకేంతెలుసు ఆపైగా నీవు ఆక్రమణ చేసినభూమి యితర్లకు యిబ్బందికరమైనభూమి అయివుండుటచేత నిన్ను త్వరగాతొలగిపొమ్మన్నది ప్రభుత్వం.

రా:- ఇంతకాలంలేనియిబ్బంది లంచంపుచ్చుకున్నంతకాలం లేనియిబ్బంది యిప్పుడెలావొచ్చిందో.

భా:- ప్రజలు ఆనాడుఅభ్యంతరంపెట్టలేదు యిప్పుడు అభ్యంతరపెడు తున్నారు.

రా:- నేపండించేబంజరుభూమి చెరువుగర్భమూకాదు. ప్రజలునడిచే రహ దారీకాదు శ్మసానభూమి అసలేకాదు. ఎక్కడోమారుమూలనున్న బంజరుభూమి ప్రజలకెలాయిబ్బందికలిగింది?

భా:- అక్కడక్కడ బంజర్లు పోరంబోకులు గయ్యాళీలు లేకపోతే పశు వులెలా బ్రతుకుతాయనుకున్నావ్.

రా:- అధికారాహోత్పత్తిచేసి ప్రజలకరువుకాటకాలు బరిమార్చాలంటె బంజర్లుసాగుచేయాలని వుత్తరువుచేస్తుంటె బంజర్లురైతులకు వుచి తార్థంగా గడ్డిబీడులను పంచుకోవడంకోసం ప్రజలనురెచ్చగొట్టి అర్జీలుపెట్టించి స్వంతానికుపయోగించుకోడు ప్రత్యక్షంగా కనపడు తూంటె ప్రజలకిబ్బందికరమని వేరేచెప్పడమెందుకు మీనిరంకు శత్వం మీస్వార్థం నిరుపేదలనోళ్లుకొట్టడం ఎంతకాలంసాగిస్తారిలాగ.

అ:- రామయ్యా అతిమిక్కిలిగామాటాడుతున్నావ్ నోరుపారేయకు తప్పనుబొందుతావ్

భా:- నోరుపారేస్తే నోటికిబుద్ధిచెప్పవలసివుంటుంది.

రా:- నోరుపారేయడంకాదు మీకు పరిపాటైనపొరపాట్లు అతిశీఘ్రంగా అలవాట్లలోనుండి తీసేసుకుంటె బాగుంటుందికాని ప్రభుత్వంమీద



మోపడం నిందింపజేయడం ప్రజానీకంలోపెట్టి వేలంవేయడంమంచిది కాదంటున్నాను.

అ:- అధికారంచూపి ఎవరినిమోసంచేయలేదు. అదిమాపనికాదు.

రా:- ప్రభుత్వాన్ని మోసంచేసి కండ్లుకప్పి ప్రజలకుఎరచూపి డబ్బుదోచు కోడం లంచాలకాసించి వొకరిభూమిని మరొకరికిఅంటకట్టడం యిదిమోసంకాదూ? అధికారంచేతిలోవుందని అక్రమంగా కొట్టి తిట్టి నడిబజారులో పరువుతీయడం పెరటిదొడ్డిలోపెట్టి గొడ్లను బాదినట్లుగా బాదడం వీలైతే ఖూనీచేయడం ధనహంకారంతో దరిద్రులను పాడుచేయడం యిది ధర్మమంటారా?

భా:- మునసబుగారు రామయ్య మితిమీరిమాటాడుతున్నాడు. మనం చేయవలసినపనేదో తొందరగాసాగిస్తేనే బాగుంటుంది.

అ:- ఏమయ్యారామయ్యా నీమాటలువింటే దౌర్జన్యంగానే కని పిస్తున్నాయి.

రా:- మునసబుగారు దౌర్జన్యమెప్పుడూకాదు. ప్రభుత్వంవారుయిచ్చిన వుత్తరువుప్రకారంగా ఏపద్ధతిమీదభూములను పండించుకోమ న్నారో ఏపద్ధతిని శిస్తుకట్టమన్నారో దానిని శిరసావహించి ఆపద్ధతి గానే మెలుగుతూవొస్తున్నా. చెప్పందే ఏపనీచేయలేను. రమ్మంటె వొస్తున్నా పొమ్మంటెపోతున్నా అన్నిటికీఅంగీకరిస్తున్నా ప్రభుత్వం వారి అండదండల్లో మెలగుతున్నా, ప్రభుత్వంవారిసహాయం సం పూర్ణంగాపొందుతున్నా అధికారులను ఎన్నడు తిరస్కరించలేదు.

అ:- రామయ్యా నామాటవిని మర్యాదగా యీభూమినుండివెళ్లిపో లేకపోతే లేనిపోనిచిక్కుల్లో పడిపోతావ్.

భా:- వెళ్ళకపోతే తలారులతో వెళ్లగొట్టిస్తాం, అంతకీవెళ్లనంటె పోలీసు సిబ్బందితో వెళ్లగొట్టిస్తాం.

రా:- కరణంగారు యింతఅన్యాయంచేస్తారని కలలోనైనతలంచలేదండి పట్టాయిప్పిస్తానని నమ్మించారు చాలినంతడబ్బు పుచ్చుకున్నారు. నాకుదోహంచేయనని ముమ్మాటికిచెప్పారు. నీస్వంతభూమేఅను

కోమన్నారు. భూమినుండికదలొద్దన్నారు చివరకు ప్రభుత్వం
వృత్తరువు వెడలగొడుతున్నారు యిదేనాధర్మం నిలువునా ప్రా
తీస్తారా.

భా:- ఆ ధర్మాధర్మాలు మాకుగూడ తెలుసు, ముందు భూమిను
కదలివెళ్ళు,

రా:- కరణంగారు, మీకు నేను చేసిన ద్రోహమేమిటో చెప్పండి. నా
కట్టుకుంటున్నానంటె నాటవిజనరూపాయలు ఖర్చుపెట్టి కావల
పరికరములు తెచ్చిపెట్టాను ప్రతీపంటకు రెండుమూడు బస
ధాన్యం పుట్టజెప్పకుంటూవొచ్చా, నీయింటిపనులన్నీ నీవాలేరు
నట్టుగా శ్లా, నమించావ్ నీవెవరవోనాకు తెలియనట్టుగానటించా

అ:- రామయ్యా నీకునోటీసుయిచ్చినతరువాత వొకక్షణమైన భూమి
వుంచుటకువీలులేదు నీవు నిందించినాలాభంలేదు, త్వరగావెళ్లు

రా:- మునసబుగారు ధాన్యంకూడావిడిచిపెట్టి పొమ్మంటారా?

భా:- వొకపోల్లుగింజకూడ ఎట్టుకుపోవడానికి వీల్లేదు.

అ:- పెనాల్టీక్రింద ధాన్యంఅమ్మి జమకట్టాలి.

రా:- ఏటికేడాది రెక్కలుముక్కలుచేసుకొని నేనునాభార్య చెమటారక్త
న్నిధారవోసి పండించినపంటను మీపరంచేసిపోవలసిందేనా రా
నిద్రలేక వగలుతీరకలేక మండుటెండలలో మలమలమాడిపోయి
చాడిబందలోపడి చచ్చి చలిగాలికివొణికిపోయి, మూనాన్నాటలా
వదిదినములు భూదేవినిస్మరించి సేవచేసి ఫలితాన్ని మీపాదము
కడపెట్టి కన్నీటికాల్వలతో యీసుగోమంటు యింటికిపోవలసి
దేనా యిదేనా హరిజనాభ్యోదయం, హరిజనసేవే హరిసేవలా
కోడం, నావంటినోళ్లిమజీవుల కండలుకరిగించినకష్టార్జితాన్ని తిని బా
లుపెంచుకొని ఎన్నాళ్లుసుఖజీవనంచేస్తారు. కంటతడిపెట్టిన యీమే
జీవితాలతో తినడానికితిండి కట్టుకోవడానికిగుడ్డ లేక గొల్లుగొల్లు
ఏడుస్తూ భూమినివిడిచిపెడితే, మీకు జయంకలుగుతుందా మున
బుగారు వెళ్లొస్తా. (నిష్క్రమించును)



అ:- అబ్బబ్బా వాణ్ణితొలగించడానికి బ్రహ్మాపెళ్లయిందయ్యా, ఎంతమం
దనో వెళ్లగొట్టాంగాని యింతపెంకితనంగా వెళ్లనన్నావాణ్ణి చూడలే

భా:- పాపం ప్రభుత్వంవారివ్రాతలిక పేదవాళ్లుగనుక తెలుసుకోకుండగ
వారిష్టమొచ్చినట్లు మాట్లాడేస్తారు.

అ:- లేదులే. కష్టపడిప డెకరాలుబాగుచేసి కొన్నివేలుతగలేసి సాగులో
కితెచ్చినతరువాత పొమ్మంటె కొంచంబాధగానేవుంటుంది యివ్వాకే
పోవాలిగాని యిచ్చినతరువాత తిరిగిపుచ్చుకోడం ఘోరపాపె.

భా:- పోనివ్వవయ్యా వారిగురించి మనంవిచారించడమెందుకు రాంవిగాడు
వొదలిపోవడమే పీడవొదిలింది ఎందుకంటావా ఆపదెకరాలు చెరి
నొక ఆయిదెకరాలు డబ్బుఖర్చుచేసి బాగుచేసుకోనక్కర్లేకుండ
పండించుకోవచ్చును గొడ్లకుగడ్డి దక్కుతుంది. మనకుతిండికి సరిప
డేగాసినమొస్తుంది. యీరోజుల్లో ఎవరిస్వలాభాన్ని ఎవరొదులు
కుంటారుచెప్పు. యీపెనాల్టివెయ్యకపోతే యీభూమి మనకుద
క్కడం బహుకష్టమనుకోండి, మొండిముండాకొడుకులు పెనాల్టీ
లన్నాకట్టుకుంటాంగాని భూమినిమాత్రం విడిచేదిలేదంటున్నారు.
ఎందుకంటారా ఆభూసారాన్నిబట్టి విడిచిపెట్టలేరు.

అ:- గాని తిరుగుబడతాడనుకున్నా

భా:- ఏడికౌడు మనమీదతిరుగుబాటుచేసి ఎక్కడజీవిస్తాడులే

అ:- వారికిక్కాడభయమే మనమేమున్నాచేస్తామని నిజానికిచూస్తే తిరు
గుబాటుచేసిన్నాడు మనం ఆగలేం, వాళ్ల కా గుండెధైర్యం
ఎక్కడుంది.

భా:- అయినా ఆలోచదువుకున్నవాళ్ళుకాదు ఏంచేగిలరులెండి.

అ:- అలాఅనకండి, మనకంటెఅధికసంఖ్యాకులు వాళ్ళలోనే చదువుకొని
పైకొచ్చి రాజ్యాంగనిర్మాతలై వుంటున్నారు.

భా:- చదువుకున్నారంటె వాళ్లకు అన్నిసౌఖ్యాలు గాంధీగారిమాటలు
విని ప్రభుత్వం చేస్తూవొచ్చిందికాబట్టి.

అ:- అందుచేతనే రామయ్యయిన్నాళ్లవరకు భూమినిపండించుకోగలిగాడు ఎప్పుడోఖాళీచేయవలసిందాభూమి

భా:- మనం ఖాళీచేయించామన్నమాటేగాని ఖాళీభూములన్నీ దున్నేవానికేయిస్తారేమో అదిచూడండి, దున్నేవానిదేభూమనేశాసనాన్ని అమలుపర్చిన్నాడు చావో బ్రతుకో తెలియదనుకో.

అ:- న్యాయానికంతేలే, భూమినిపండించకాపోయె పండించినకార్మికునికి సగంపంట యివ్వకాపోతె అంతామనమేఅనుభవించాలా అమాయకులనోటిలో మన్నుకొట్టి అంతా మిద్దెల్లోదాచుకోడం కూడ ధర్మంకాదు

భా:- అది మనమెందుకనాలి ఆలోటు మనవద్దకూడవుంది అలాంటివిషయాలు మనం బయలుపెట్టుకున్నావాళ్లమవుతాం.

అ:- మనగుట్టు యిప్పుడు బయటపడకపోయినా కొన్నాళ్లకు ప్రజలైనాబయటపెట్టకపోతారా. రోజులుమారకపోతాయా.

భా:- నిజమే. యిరువదిఏండ్లనాటి ప్రజలకును యీనాటి ప్రజలకును చాలా తారతమ్యముంది యింకొకయిరువైఏండ్లు జరిగినాదు యింకా ఎలావుంటుంది అంతాబట్టబయలైపోతుంది, యిప్పుడేయీహరిజనవాతావరణ యిలావుంటె ముమ్ముందుకు యింకా ఎటువంటి వాతావరణతోవుంటుందో కొంచమాలోసించండి యిప్పటికే ఆరేండ్లబాలునివద్దనుండి తొంభైఏండ్లముదుసలివరకు రాజకీయమంటె ఏమిటో సంపూర్ణంగాతెలిసిపోతుంటె ప్రభుత్వం ఎంతవిజ్ఞానాన్ని పెంపొందజేసిందో ఆలోసించండి.

అ:- వాస్తవానికంతె అలాతెలిసికోవలెననేగా గాంధీగార్లు వారియొక్క అనుచరులవుద్దేశం, సంపూర్ణస్వాతంత్ర్యంయొక్క ముఖ్యోద్దేశంకూడ అంతె, ప్రజలు అమాయకత్వంగావున్నంతకాలం మనబోటివాళ్లం అధికారంచేతిలోపెట్టుకొని స్వార్థంకోసం చేయురానిమోసాలుచేశాం, భూములుగడించాం, గడిస్తూన్నాం, లోకం గుర్తించినతరువాతగూడ



గడించడం బహుదుర్లభంసరిగదా యికముమ్ముందు వుద్యోగాలు నిల్పుకోడమే కష్టతరం.

భా:- అవును ప్రజలకుప్రభుత్వానికికలిగిన కరువుకాటకాలవల్ల అధికాహారోత్పత్తికావాలనే సంకల్పంతో ఎక్కడవెంతభూముంది ఎంతడబ్బు ప్రభుత్వానికిపోగుపడుతుంది ఎంతమందికష్టజీవులు ఖాళీగావున్నారు ఏవిధంగాపంటలుపండిస్తె ప్రజలుసుఖపడతారు. సక్రమంగా పంటకు వుపయోగపడే భూమెంత నిరుపయోగంగానున్న భూమెంత ఎంత కాలంనుండి భూమిసాగులోవుంది ఎంతకాలంనుండి గయ్యాళీగాగడ్డిబీడుగా వుంటున్నాయి. అనేదిపరిశీలించి చూచినప్పుడు మనబోటి పెద్దమనుషులమంతా బయటపడినపుడు వుద్యోగాలువుంటాయా వూడతాయా అని అనుమానం

అ:- పూర్వం మనవిషయం ఎవరికిఅక్కర్లేకుండానే వుండేది మనమెవరమోకూడ తెలిసేదికాదు వ్యవసాయంకూడ చేసేవాళ్ళుతక్కువ, పాశ్చాత్య దేశాలనుండి సరకు సరఫరాఅయ్యేదికాబట్టి యిబ్బంది లేదు యిప్పుడో ప్రజలా అధికసంఖ్యాకులు. వ్యవసాయంచేసేవారితక్కువ. వుత్పత్తా చాలాఅరుదు విదేశాలనుండా సరకురావడం లేదు అందుకే వున్నాభూముల్లోనే అధికాహారోత్పత్తి కావాలంటున్నారు దానికి ప్రత్యేకంగా తణికీలుచేయడానికి విజ్ఞానవంతులను తయారుచేస్తున్నారు పూర్వంమల్లె మనఆటలుసాగనివ్వరు ప్రతీవుద్యోగిదృష్టి మనమీదేవుంటుంది. యికముందు అన్నిశాఖలకంటె వ్యవసాయశాఖ ముందుకురావాలని ప్రజలుప్రభుత్వం ఆందోళనపడేరోజులొస్తున్నాయి, మనంకూడ జాగ్రతపడాలి.

## ఏడవ రంగము

(రామయ్యవిచారంతోనుండును)

రా:- ఆకరణం, మునసబునుకూడ తనవలలోవేసుకొని ఎన్నిమాయపన్నాగాలన్నా పన్నుతున్నాడు ఎన్నిమోసాలుచేసి పాపాలొడిగట్టుకుంటు

న్నాడో చెప్పలేను. ఎన్నాళ్లులంచాలిచ్చి వ్యవహారం నడుపుకోగలను ఏనాడు లంచమివ్వకపోతే ఆనాడే బెదిరిస్తూవుండడం, భూమినుండి తొలగిపొమ్మనడం, తానిష్టమెచ్చినంతవన్ను దయాదాక్షిణ్యంలే కుండ కసితీరవిధించడం, ఆయిచ్చినశిస్తుకన్న రసీదులివ్వకపోవడం దీనంతెకు కొంతకారణం స్వంత భూమికాకపోవడంవల్ల అధికారాన్ని చూపించి అధోగతిపాలుచేశాడు. వీరుచేసేవాత్తికికాగలేక నాబో టినిరుపేదలు స్వగృహాలువిడిచిపెట్టి పొరుగూళ్ళలో కాపురమున్న వాళ్ళు వేనవేలు, యీఅన్యాయాన్ని చూచేవారెవరున్నారు, యీకష్టమెవరికొస్తే వారేకృషించి కృషించి పోవలసిందే కాని చెవితేవినేవారెవరుండరు అధికారంతో అమాయకులను అతిః వాతాళానికితొక్కి-తూవుంటారు ఏకొండకూనల్లోనో వున్నవారిగతి యిక చెప్పనక్కర్లేను

ఉ॥ ఏఘనులిచ్చెపేదలకొ ఎప్పుడొజాలినిజెందిబంజరుల్
నాగును చేసి భూమిఫలసాయము లోకులకిచ్చుకాటకమ్
జాగునుచేయ కేనియును శ్రద్ధగతోడ్పడియుండినందు కా
బాగునుచేయగా తుదకుబల్మినిభూములులాగుకొందు రే.

(లక్ష్మీప్రవేశం)

ల:- ఏమండీ పొలానికివెళ్లరేం.

రా:- పొలమా, మనకింకాపొలంకూడానా లక్ష్మీ

ల:- ఏమండీ అలాఅంటున్నారు.

రా:- లక్ష్మీ ఏంచెప్పమంటావ్ పెన్నాల్టీకట్టలేదని పండినధాన్యమూస్వాధీనం చేసుకున్నారు భూమినుండా వెడలగొట్టారు యింకాఏమిచేయ అంచుకున్నారో తెలియదు

ల:- అదేమన్యాయం, పంటకూడస్వాధీనంచేసుకున్నారా అంతద్రోహ చేసినవారెవరు

రా:- ఇంకెవరు గ్రామాధికారులు



ల:- ఆదేమన్యాయం

రా:- న్యాయాన్యాయాలు చూచేవారెవరున్నారు,

ల:- అయ్యొయ్యో రేయంబవలు కష్టపడిచెమటూరక్తాన్ని భూమిమ్మీద ధారపోసి ఎండనకవాననక పొలందున్ని పండించినపంటను స్వాధీనం చేసుకోడానికి వారికిహృదయాల్లేవా!

రా:- లేకేం వున్నాయి, పాషాణహృదయాలు.

ల:- స్వాధీనంచేసుకోడానికి కారణం.

రా:- ఆక్రమణచేసుకున్నభూములకు అనుకున్న తేదీనాటికి పన్నుకట్టలేదని, పెనాల్టీవిధించారట అదికూడఆలస్యమైతే పంటనుకూడ స్వాధీనం చేసుకున్నారట.

ల:- ఏనాడుకూడ పన్నుఆలస్యంచేయలేదుగా ఆదేమన్యాయం అప్పైగా ప్రభుత్వంవారియిష్టంమీదను బంజరును ఆక్రమణచేసుకున్నాం, గాని దౌర్జన్యంగా ఆక్రమణచేయలేదే పోనీ పెనాల్టీవిధించారు మంచిదే విధించినపెనాల్టీయివ్వమని వాయిదాయిచ్చిన అప్పోసప్పో చేసి యిస్తాంగాని కష్టపడ్డకష్టార్జితాన్ని దోచుకోడమా, యిదెక్కడి ధర్మం, మొదటచెప్పిన భూమిని అసలే బాగుచేయకపోదుం పంట నుఅసలేపండించకపోదుం

రా:- లక్ష్మీ యింతద్రోహంచేస్తారని కలలోనైనతలంచుకోలేదు స్వంత భూమికిమల్లె అప్పుచేసి బోలెడంతపెట్టుబడినిపెట్టి బాగుచేశాం చివ రకు ఋణమునతీరసిచ్చారుకాదు

ల:- ఎలాతీరుతుంది దున్నిపడించేదొకరు, దానిఫలితాన్ననుభవించేదొకరు

రా:- అసలీపాయిదాలు పంటలాఖరున యిచ్చుటకునిర్ణయం, కట్టలేన్నాడు మనకొంపకూడ ఋణదాతలపాలగును. దాచుకున్నఆస్తా తగలేసు కున్నాం, వొంటిమీద నగలా అరిపేసుకున్నాం, చివరకు తలదాచు కోడానికి కొంపా లేకుండాపోతుంది.

ల:- చేసినఋణానిక వడ్డీఎంతఅవుతుంది.

రా:- వచ్చినరాబడి ఎడ్డిపోను సగంబుణంతీరుతుంది మనంబాగుపడినా పడకపోయినా పనిముట్లుకుమల్లే వుపయోగించుకున్నారు మనల్ని అధికారోత్పత్తికోసంబంజరుభూములు పండించమంటెపండించాం భూమినుండితొలగిపోమ్మంటె తొలగిపోయాం, పెనాల్టీవేశాంయివ్వమంటె యిచ్చాం, పండినపంటంతా తీసుకుంటాంఅంటె తీసుకోమన్నాం, నిరంకుశత్వమైన అధికారాన్ని అడ్డుతగిలేదెవరు మనలాంటి కష్టజీవులు లేకపోతె క్షణంజీవించలేరు మనపై అధికారాన్ని చలాయిస్తారు.

ల:- ఏమండీ యిచ్చేమామూళ్ళేవో యిస్తూనేవొచ్చాంగదా మనమీా డెంమకింత జులుంచూపించడం.

రా:- మనకంటె మామూలుఎక్కువయిచ్చిన వారుండవచ్చు లేక వారి బంధువర్గానికైన భూమిలేకపోతె యిదిఅంటగట్టడంకోసమైన అయి వుంటుంది, అంతేకాని ప్రభుత్వంవారు నిరంకుశత్వంగా ఎప్పుడూ తొలగమనరు.

ల:- నిజమే మొదటినుండి వొకరిభూమినితీసి మరొకరికివ్వడం వారికీవీరికీ గలాటపెట్టడం వారువీరు కోర్టుపాలవ్వడం, వారివద్దవీరివద్ద బత్యాలుసంపాదించడం, యిలాగ ప్రజల్ని మోసంచేయడం ప్రభుత్వానికి మంచిగావుండడం వీరికిపరిపాటైపోయింది.

రా:- అదేకాదు మునసబువొకపక్షాన్ని కరణమొకపక్షాన్నిఉదే, కాలుపైకి చూపించడం రెండుపార్టీలు కోర్టువారిని పెంచడం, తుదకుఅభూమిని రెండుపక్షాలకు లేదని ప్రభుత్వంస్వాధీనంచేసుకోడం మునసబుకర్ణం ఏకస్తులై ఆభూమి మరొకరిపేరుపెట్టి యిరువురుపండించుకొని అనుభవించడం యిదేవిధంగా వారిజీవితాలు పోషించుకోడం జరుగుతూవుంటాయి.

ల:- వీరుచేసే అత్రిమాలనుపట్టుకోడానికి ప్రభుత్వంలో ఏశాఖవారిని నిర్మించలేదా?



రా:- నిర్మించినా మాచీ చూడనట్లుగాపోతారు కారణంమేమంటావా అందరికి ఆదేరోగముంటుంది అందుచేతనే పూర్వంకంటె యిప్పుడు అదురుబెదురులేకుండ బాహాటంగా లంచం స్వీకరిస్తారు

ల:- యిటువంటి లంచగొండులున్నంతకాలం దేశం ముందుకురావడంకష్టమే

రా:- ఇది పైవారిలోకూడ లోటుంది వొకప్రభువు వుద్యోగమిస్తే మరొకప్రభువు వుద్యోగంవూడబెరుకుతాడు వుద్యోగాలుకావాలంటె అన్నికీ చదువునుబట్టి మంచిచెడ్డలనుబట్టికాదు సిఫార్సులనుబట్టి వుద్యోగాలుదొరుకుతాయి.

(భాస్కరావ్ అయ్యన్న వీరశు బుంగయ్య లక్ష్మి రామయ్య, ప్రసాద్)

భా:- రామయ్యా నేడే నీయిల్లుజప్తు నీకుఅరష్టువారంటు

రా:- ఎందుచేత?

భా:- ఎందుచేతనంటావా, పెనాల్టీవేసినదానికి నీపంటను అమ్మినప్పటికి సరిపడలేదు యిల్లుగూడజప్తు నీకు అరష్టువారంటు

అ:- రామయ్యా ప్రభుత్వంవారి వుత్తరువుప్రకారంగా మేము అమలు జరపాలి. మామాట ధిక్కరించావం టేమాత్రం మర్యాదకాదు మేంచెప్పినప్రకారంగా నడుచుకో

రా:- మునసబుగారు ఎంతన్యాయంగావుందండి మీానిరంకుశత్వపరిపాలన, ఎన్నాళ్ళుసాగుతుందోగాని పైకిమాత్రం పేదలనుబాగుచేయాలనడం లోలోపల అధోగతిపాలుచేయడం మాగ్రహాచారం కాకపోతె ఏకూలిపనినోచేసుకొని హాయిగాకాలక్షేపంచేసుకుంటువున్న నాబోటినిరుపేదలకు, బంజరుభూములను పండించుకోమని ఆశగొల్పి సామాన్యమైనపన్నులు, విధించి చివరకు ఆలి పిల్లలతోసహాకష్టబడ్డ కష్టార్జితాన్ని పెట్టుబడిపెట్టి మొక్కా-మోడుతప్పి సాగులోనికితెచ్చినతరువాత పెనాల్టీలనుబెట్టి యివ్వలేకపోతె పండించినపంటలను దోచుకొని భూమినుండితొలగించి యిల్లువాకిలిజప్తుపెట్టి చివ

రకునన్ను చెరసాలపాలు చేయడమా యికమిగిలింది పురికిషమా త్రిమేకాలు అదికూడ వెంటనేఅమలుజరిపిస్తే మీాకసితీరునేమో ఎందుకుపనికిరాని బొరంబోకులను బాగుచేసుకోవాలంటె ప్రభుత్వానికిదియొక సూత్రమేఅనుకుంటాను.

భా:- రామయ్యా ఎందుకొచ్చినమాటలు అవన్నీమాకు తెలియవంటావా తాతకు.దగ్గులునేర్పాలా?

అ:- కడుపుకాలి అంటాడు భాస్కరావుగారు మనకెందుకాకోసం రామయ్య ఎలాగామనతో రాకమానడు యిల్లు మనస్వాధీనంచేసుకోకమానం అలాపూరుకోండి రామయ్యా నీకుగడ్డుపరిస్థితులేవొచ్చాయి ఏంచేస్తాం. మేంచేయవలసినసహాయం నీకు తెలియకుండానే చేశాం, మావల్లేమిజరిగిందికాదు నిన్నభూమినుండి వెళ్లగొట్టడం నిన్నుఅరష్టుచేయడం మాకుసంతోషంకాదు నీభార్యాబిడ్డల్ని ఏడిపించడం మాకుఆనందంకాదు ప్రభుత్వంవారు ఏవుత్తరువుచేస్తారో ఆవుత్తరువు ప్రకారంగా మేము అమలుపర్చవలసిందే, దానిలోఏమాత్రం నీపై దయదలచి నీకు మేలుచేయడంకోసం ఆలస్యంచేసి వూరుకున్నా. మామావుద్యోగాలకు నీళ్ళువొదులుకోవలసిందే నామాటవిను.

రా:- ఎంతధర్మంగావుందండి, మీన్యాయం మానవధర్మమనేది లేకపోయినా పేదలకష్టాలన్నాచూడాలి బ్రతుకు తెరువులేక ప్రజలు మాడిపోయే రోజుల్లో పేదజనానికాన్ని యిారూపేణా సాదుజేయడమంటె గోముఖవ్యాఘ్రాలై మానవుల్ని మానవులేతినివేయడమన్నమాట స్వాతంత్ర్యం సంపాదించుకోడమంటె వొకరినొకరు రక్తంపీల్చుకొని తాగడమనేదేనా దీనర్థం, భూమినిబాగుచేసేదొకరా దాన్నిసాగుచేసి పండించుకొనేవొకరా, దున్నిపండించేదొకరా దానిపంటకోసుకొనేదొకరా కష్టపడిదున్నువానికి చేరడునేలకూడాలేదా, యిదేనా నేటిన్యాయం.



ల:- న్యాయాన్యాయాలు ధర్మాధర్మాలు సమానమైపోయాయి, దేశంలోస్వార్థం ప్రతీమానవునిలో ఆవరించుకపోయిందనుటలో ఏమాత్రంసందేహంలేదు. ధనవంతునికి దరిద్రుడులోకువ యజమానికి నౌఖరిలోకువ గ్రామాధిపతికి ప్రజలులోకువ కూలివాడు కడుపుమంటతో కోటీశునిచేస్తాడు తనయజమానిని దూదిపరుపుమీాద పండేస్తాడు మోటారుమీాదఎక్కిస్తాడు ఏడంతస్తులమేడమీాద పండబెడతాడు నిరుపేదకు. చేరడునేల ఎలావుంటుంది.

ప్ర:- ధనమన్నావుండాలి లేకపోతె అధికారమన్నావుండాలి రెండూలేనివాళ్లగతి యిలాగేవుంటుందిఅనుకుంటాను. బంజరుభూములిచ్చామనగానే కొండంతఆశతో ముందడుగువేశారు దాచుకున్నరెక్కలకష్టమంతా దారపోసి బాగుచేసికొని సాగుచేశారు. అధికారమున్నవాళ్లను అనుభవించమని అప్పగించారు. లౌకికజ్ఞానంలేకపోతె యీారోజుల్లో జీవించడంకష్టం.

భా:- అబ్బాయి ఏమిటామాటలు. యికచాలించు నీవుపన్యాసాన్ని

ప్ర:- నేనేమి అనరానిమాటలు అనలేదు లోకం ఏతీరుగావుందో చెబుతున్నా.

భా:- నీచదువుకున్నమాటలు యిక్కడపనికిరావు

ప్ర:- అధికులమనేదృష్టితో మాట్లాడితే యీారోజుల్లో సహించలేం.

భా:- సహించలేకపోతె ఏంచేగలవు.

ప్ర:- ఇప్పుడు చేయలేకపోయినా చేసేరోజులు శీఘ్రంగానేవొస్తాయి. వోడలుబండ్లుగను బండ్లువోడలుగను మారడంసహజం. చీకటిపోయి వెన్నెలురావడం ప్రకృతిధర్మం.

భా:- ఆగడుచుమాటలు యికకట్టిపెట్టు.

అ:- అబ్బాయి అధికారులఅడుగులకు మడుగులొత్తుతు వుండవలసిందే కాని, చదువుకున్నాం పైకొచ్చాం అనేకమందిని ధిక్కరించిమాటాడగలుగుతాం అనుకోవడం చాలాపొరపాటు.

ప్రి:- అధికారం చేతిలో వుందని నిరంకుశత్వంతో పరిపాలించడానికి ప్రయత్నించడం పొరపాటు అన్నిరోజులు మీవికావు. నావంటి యువకులు విద్యాధికులమై భావిరాజ్యాంగ విధానానికి అండదండలుగా నుండవలసినవారవుతారు అదిమాత్రం మరచిపోవద్దని మనవిచేస్తున్నాను.

భా:- అంటే అనాడు అధికారమే చేతికొస్తే మావంటివాళ్ళను అణగదొక్కుదామనా.

ప్రి:- అవును యీ అధర్మాలను ఆనాడైనా అరికట్టకపోతానా, న్యాయాన్యాయాన్ని గుర్తించే రోజులు రాకమానవు జాతిమతభేదాలు దరిద్రుడు ధనవంతుడు అనుయాయతి భావాలు పోతాయి. ఎవడుకష్టపడి పండిస్తాడో ఎవడు మొక్కవోని దుక్కిదున్ని నాగలి చేపట్టి భూమిని సాగుచేస్తాడో ఎవడు ఎండ వాన చలి బాధకోర్చి అధికాహారోత్పత్తికై పాటుపడతాడో వాడే ఆపలితాన్ని అనుభవిస్తాడనే ధర్మం అనన్నమవుతాది కూలివాడు కష్టపడి దేశానికింతబిక్ష పెడితే కడుపార మీరువుపూటలుతిని యితర్ల మీద కండ్లెర్రచేయడం ద్రోహం కాదా మావంటి పేదలు ఏ పోరంబోకులనో పండించి దేశంలో కరువును నిర్మూలనం చేయుటకొరకు రేయింబవళ్ళు శ్రమపడితే పైపెచ్చు దేశద్రోహులుగను పశుప్రాయులుగను చూడడమూ, పెంచి నకుక్క కాలుకరచినట్లుగా ఉపకారికి అపకారంచేయడమూ, అంతకంటె ద్రోహం మరియొకటివుందా, ఏ బంజరు భూమినో పండించిన ఫలితాన్ని మీరుతీసుకొంటె తీసుకోవచ్చును గాని పిత్రార్జితమైన కొంపలు కూడదోచుకుపోవడమంటె దానికంటె మరొక పాపముందా

భా:- అబ్బాయి అధ్దుమీరి మాటాడుతున్నావ్.

ప్రి:- అద్దుమీరుటకాదు ఆవేదనతో మీరు చేసిన అక్రమాలను ఋజువు చెస్తున్నాను.

భా:- ఎలాఅయితే యీనాడు బయుల్దేరావ్, మమ్మల్నివిమర్శించడానికి.

ప్రి:- ఒకమానవుడు యింకొక మానవుని తృణీకరించి మాట్లాడుట మర్యాదగాదు.



భా:- నోరుమూయ్.

రా:- ఎందుకు?

భా:- ఆత డెవరు మాట్లాడానికి

అ:- అన్యాయంగా నాభర్తను అరెస్టుచేయడం కష్టంగావుండదంటూరా, అదే మీరు అరెస్టు అయినపుడు మీ భార్యాబిడ్డలు నోరుమూసుకొని వూరుకుంటారా?

ప్రి:- గడించుకొన్న కొంపను అక్రమంగా అన్యాయంగా దోసుకోడం పైపెచ్చు మనిషిని అరెస్టుచేయడం యీ అధర్మాన్ని లోకానికి తెలుకపర్చుకోడం తప్పంటారా?

భా:- ఆతప్పులు వొప్పులు మాకు తెలియవు ముందు యిల్లు ఖాళీచేసి వెళ్లండి. లేని-దో తగినప్రాయశ్చిత్తం జరుగుతూంది

రా:- మీరేమి తొందరపడి మాట్లావద్దు వెళ్లిపోతారులే, ఆఖరుమాట వొకటి చెప్పుకోవలసివుంది ఏనాటికైన దున్నువానిదే భూమి, దున్నువాడే పరిపాలకుడౌతాడు దున్నవాసికే దాసానదాసులవుతారు.

(తెరపడును)

# ఎనిమిదవరంగం

(అయ్యన్న భాస్కరావు ధర్మయ్య పుల్లయ్య)

అ:- ఏం ధర్మయ్యావొచ్చావ్

ధ:- ఆరామయ్యదున్నుకునే బంజరుభూమిలోనుండి తొలగించివేయడం, యీసాలుకొచ్చిన పంటకూడ స్వాధీనంచేసుకోడం, ఆపైగా యిల్లు కూడజప్తు జేసి రామయ్యను అరెస్టుకూడ చేయించారట అంత ఘోరమైన నేరమేమిచేశాడండి.

అ:- చేతులుకాలిన వెనుక ఆకులుకోసం వెతుక్కోడం ఎందుకయ్యా, అంతా జరిగిపోయినతరువాత మీలాంటివాళ్లు మమ్మల్ని నిష్టూరపెట్టడానికొస్తుంటారు.

భా:- యిప్పుడు మమ్మల్నేమిచేయమంటారు, పైనుండి ఆర్డర్లు అలావొస్తేను

పు:- ఇంత అధర్మంగా అతిజరూరుగా ఉత్తరువుచేశారా?

అ:- ఉత్తరువంటె వొకటిమాత్రం పొరపాటయింది, మొట్టమొదట బంజరుభూమి కోమన్నపుడు ఏపద్ధతినిగూడ చెప్పకుండజారీచేశారు. తరువాత ఆభూములకు పట్టాల్లేవని అధికపన్ను లజారీచేశారు అంటె కొత్తగాసృష్టించిన పన్ను లేమికావు ఎప్పుడోవున్న జీవోలను అనుసరించి చేశారు నీకుగురించేమి పుట్టబడినజీవోలుకావు.

ధ:- కాకపోయినా ఆభూములను ఏధనికవర్గమోపండించినపుడు అధికపన్నులు వసూలుచేసినా బాగుండేది కాని నిరుపేదలు వొకపూట తింటె రెండోపూటలేనివారు పండించారు అంటె అదికేవలం వారుకోట్లనుసంపాదించడంకాదుగదా! బంజరుభూములను స్వాధీనంచేసుకొని అడకాహారోత్పత్తి చేసి దేశంలో ఆవరించియున్న కరువుకాటకాలను తెగటార్చి జనాభీకాన్ని పోట్టపోషణ చేసుకొమ్మనియే ఏప్రభుత్వం వారిపు త్తరువు. పండిస్తున్నాముగనుక ఎందుకుపనికిరాని పోరంబోకులగుటచేత స్వల్పమైనపన్నులు కట్టమనిచెబితే కట్టవచ్చునుగాని ఆభూముని పూరిగాపూడదీసుకోడం, పంటపండక కట్టలేకపోతే యిల్లుగూడ వేలంవేయడం యిదికూడ అక్రమముఅంటాను.

భా:- తరిమివేశారుఅంటె ఆక్రమణచేసుకున్నవారికి ఏవిధమైనహక్కులు కాగితమురూపమునగాని మరొకరూపమునగాని పుట్టించుకున్నట్లులేదు అందుచేత విడిచిపెట్టమన్నపుడు విడిచిపెట్టకతప్పదు.

పు:- అదికాదండి, ఎందుకుపనికిరాని భూమనీ తెలుసు శ్మశానవాటికకుకూడ పనికిరాని భూమనీ తెలుసు యిసుకపర్రలు రాళ్ళదిబ్బలు అనికూడ తెలుసు దానికొరకు కెంతశ్రమపడాలో ఎంతమంచిపనిచేయాలో ఎంతడబ్బు ఖర్చవుతుంతో తెలుసు అదే పండుకరాలభూమున్న రైతువద్దనేవుంటె ఏగడ్డిబీడుకో ఏపాయికానదొడ్లకో వుపయోగించుకుంటాడు. అటువంటిరాళ్ళకొండను శ్మశానదిబ్బను రెక్కలుముక్కలుచేసుకొని భార్యాబిడ్డలతో సహా చెమటారక్తాన్ని ధారపోసి కూలిచేసిదాచుకున్న కష్టార్జితాన్నంతపెట్టి బాగుచేసి సాగులోనికితెచ్చి బంగారు పంటలనుపండించేవరకుంచి చివరకు ఆభూమి



నుండి ఏదోమిష పెట్టి మెడబట్టిగెంటుట ధర్మమో అధర్మమో గుర్తించలేని గుడ్డిల్లోకమా కష్టజీవులను అగాధంలోనికి కూలద్రోయడమా.

భా:- భూమినుండితొలగించారు అంటె అర్థంలేకపోలేదు. ఆరోజుల్లో ఆభూములకు పట్టాలివ్వడానికిగాని భూములు చిరస్థాయిగాచేసుకోడానికిగాని యిస్తారని హామీఎవరికీయివ్వలేదు.

ధ:- అనివారపాటు బంజరుభూములను సాగుచేసుకున్నవారికి కొద్దిరోజుల్లోనే పట్టాలివ్వబడునని జీవోలున్నాయి. మంత్రులుగూడ హామీయిచ్చారు దానిప్రకారంగా కష్టజీవులు శ్రమకోర్చి చెమటారక్తాన్నిధారపోసి బంగారుతునకలనుపండు భూములుగాతయారుచేశారు ఆపైగా బంజరుభూమి సాగుచేయడంమొదలుపెట్టిన నాలుగైదేండ్లవరకు ఎంతపెట్టుబడిపెట్టాలో ఎంతపంటపండుతుందో రైతుకుకానే ప్రతివారికి తెలుసు,పన్నేకడతాడో తనభార్యాబిడ్డలను పోషించుకుంటాడో పూరికినేపండించుకున్నందుకు లంచాలేకడతాడో ఆలోసించండి నంచిననడుము ఎత్తకుండ కట్టినమోటా అవకుండా పొద్దుపొడిచి పొద్దుకుంగేవరకు వేళకుకూడు కంటికినిద్రలేక కడుపువెన్నునకంటుకుపోయి బాధపడిపడించుకున్న ఆఫలితాన్ని పన్నుకోసమని జబర్దస్తీగా స్వాధీనంచేసుకోడమా, అదీచాలకపోతె గిన్నీ చెంబుయిల్లూవాకిలి వేలంవేయడమా, అంతటితో పూరుకొనక భూమినుండితొలగించడం మనిషినికూడ అరెస్టుచేయించడం నిజంగాయిది ప్రభుత్వంపంపించిన వుత్తరువా, లేక మనుజులమీదవుండే కక్షా.

అ:- ప్రభుత్వంసంగతి తెలిసినవారుగూడ అలామాటాడితే మేమేంచెప్పగలం. భూమినిపండించుకోమనడం పైవారు దానిలో నష్టాలుకష్టాలునరిచేసేది మేము, వ్యవసాయమంటె నష్టమొచ్చినాపెట్టుకోవాలి కష్టమొచ్చినా అనుభవించాలి గాని వాటన్నిటికి జవాబుదారీ అధికారులుకాదు.

ధ:- అయితే తలతిరుగుడుమాట్లుచేసి తొలగించివేయడమే మీరాయి కవిధానమా?

అ:- అక్రిమాలువుంటె తొలగించక తప్పదు.

ధ:- మీరుచేసేఅక్రిమాలు మేంకూడ బయటపెడితేనో?

అ:- ఏమిటా అక్రిమాలు.

ధ:- ఏమిటా యిప్పుడుమీతరపున సాగవుతున్న భూములన్నీ లెక్కల్లో వున్నాయా?

అ:- ఎందుకులేవు.

ధ:- లేవు అమాయకులైన పేదవాళ్ల పేరుమీద భూములురప్పించి ఎన్ని వందలఎకరాలు మీస్వంతానికి పండించుకుంటున్నారో పట్టాలేకుండ ఎరుగుదురా.

అ:- అవును పన్నుకడుతున్నాం.

ధ:- పోరంబోకులు గయ్యాళీలు బంజర్లు పండించుకుంటున్న నిరుపేదల వద్ద ఏటేట లంచాలు ఎన్నికట్టించుకుంటున్నారో ఎరుగుదురా.

అ:- యిస్తే పుచ్చుకుంటున్నాంగాని జబర్దస్తీగా ఏమిపుచ్చుకోం.

ధ:- అవును ఏనాడులంచమివ్వకపోతే ఆనాడె ఏదోమిషబెట్టి భూమిని లాక్కుంటారనే భయంచొప్పున కడతారు పెంకితనంగావుండి లంచంయివ్వనివారి బంజర్లు మీబందువర్గానికిప్పించడంకోసం తప్పుడు వ్రాతలువ్రాసి అనేకమంది పేదల కడుపుకొట్టింది నిజంకాదంటారా?

అ:- అలాగేంచేయం.

ధ:- బంజరుభూములు దున్నుకునేవారు మీకు చిరకాలం, బానిసలుగా వుండాలి ఏనాడు మీసేవచేయకపోతె ఆనాడే బెదరించడం వట్టిదంటారా?

అ:- అంతటిపాపాత్ములంకాం

పు:- ధర్మయ్యా ఎలాపాడుచేసినా పేదవాళ్ళనేగా ధనవంతులు దరిద్రులను పాడుచేయగలరు గాని ధనవంతులు ధనవంతులనుపాడుచేయలేరు, పాడుచేస్తే వూరుకోరు పేదవాళ్లకు అంగబలమూలేదు అర్థబలమూలేదు, పూటికిగుడ్డకు కొంపకు హీనులైనకూలివాళ్లను ధనికవర్గం ఏంచేసినాచేయగలరు.



ధ:- అవును పేదవాళ్లను అలాచేయడంపరిపాటైపోయింది ధనికవర్గానికి.

భా:- ప్రభుత్వం పేదవాళ్ళనేచూస్తుంది. పేదవాళ్లకే విద్యాసౌకర్యం వైద్యసహాయం, కాలర్‌షిప్పులు వుద్యోగాలు వసతిగృహాలుఏర్పాటుచేసి అభివృద్ధిలోనికి తెస్తూవుంటె అన్యాయంచేస్తున్నాదనడం పొరపాటు.

ధ:- వాస్తవమే దేవుడెలాగవరమిస్తాడు, పూజారియివ్వనిస్తాడా దానిని పొందనిస్తాడా పెక్కేండ్లనుండి బానిసలుగాచూచినవారు యీవేళ అమాంతెగా పైకొచ్చేస్తున్నారంటె ఏకోస్తానో కొంచం యీర్ష్య వుంటుంది కాని వుండకపోదు. అంతాగాంధేయులేనా నూటికొకరున్నారు. గాని లేకపోలేదు ప్రభుత్వంవారుచసేదొకటి వారితాపేదారులైన మీవంటివారుచేసేదొకటి ప్రభుత్వంవారు పేదలకు బడులలోగాని వుద్యోగాలలోగాని నూటికిపదిమందిని కేటాయించి వుద్యోగాలుయివ్వమని చులాగ్గాచెప్పివేయవచ్చు యిచ్చేవారున్నారా, యివ్వకూడదని నిర్ణయించుకున్నవారు ఏమొంకనైనచేప్పగలరు, అడగడానికినోరూలేదు అడిగితే యిచ్చేవారూలేరు ఆవిషయంలో ఎన్నిఅన్యాయాలు జరుగుతూవున్నాయో చెప్పలేను

పు:- ధర్మయ్యా పూర్తిగారోజులు మారిపోవాలి అంతవరకు పేదలు బాగుపడరు.

భా:- యిప్పుడు బాగుపడలేదనేనా మీవుద్దేశం.

ధ:- మీదృష్టిలో ఏకొద్దిమందో బాగుపడితే సరిపోతుందా, యింకానూటికెంతోమంది తినడానికితిండి కట్టుకోడానికిగుడ్డ తలదాచుకోడానికికొంపలేకుండ అన్నమోరామచంద్రాయని ఏడుస్తున్నారు అంతా బాగుపడిపోయారనుకోడం చాలాపొరపాటు

పు:- మునసబుగారు యింతకు ఆరామయ్యకు ముక్తిగలిగేమార్గమేమన్నావుందా లేక పాడైనట్టేనా.

అ:- ఎవరుపాడుచేస్తారయ్యా తనకుతానే పాడయ్యాడు.

ధ:- కేవలం అతడుపాడవడానికి మీరేకారణం.

అ:- అలాఅనకయ్యా; అతనిపెంకితనమే అతన్నిచెరిపింది.

పడాన్నేమాటాడుతున్నారు ఆమాటచే సిలాకురాలుగాతీసుకొని మాపైనిందలువేస్తున్నారు నిజంగా రామయ్యపండించుకునే భూమి కిమేము ఎన్నడుఆశించలేదు వారిని యింటనుండి తొలగించాలని బాధపెట్టాలని మాఉద్దేశంకాదు వారికష్టార్జితమైనపంటను దోచుకొని మాభార్యాబిడ్డలను పోషించుకుందామని స్వార్ధమేమికాదు.

పు:- మీరేంచెప్పినాలాభంలేదు మీరుసంపూర్ణంగా రామయ్యకుటుంభాన్ని నాశనంచేశారు (తెరపడును)

# ఎన్మిదవరంగం

(రామయ్యచెరసాల)

రా:- శివశివ, కష్టపడినకష్టార్జితమా పోయింది, దున్నుకున్న బంజరుభూమావూడదీసుకున్నారు. పిత్రార్జితమా జప్తుచేశారు, చివరకు చెరశాలలోనా వుంచారు, కరణం పైకిఅలానటించాడు డబ్బుకోసంకక్కురిపడి, భూమిలోఅడుగుపెట్టినపుడే ఎంతైనాకసిపూని నాకుటుంబాన్ని అదోగతిపాలుచేయదలచుకున్నాడు, అనుకున్నంత జరిగింది. నేనతనికి ఏమపకారంచేయకపోయినా నేను పండించినభూమి చూసి ఆశపడ్డాడు ఎలాగైన తనపరంచేసుకోవాలని మలసు దృఢపర్చుకున్నాడు, తనస్వార్ధమే చూచుకున్నాడుగాని నాకుటుంభం చిన్నాభిన్నమైపోతాదేమో అనిమాత్రం ఆలోసించాడుకాదు, చెట్టుకొకపిట్ట అయినట్లు అయిపోయాం, గొంతుకుముడికూడాలేని యీకరణం నాడబ్బెంతతినేశాడో చెప్పలేను, పన్నురూపేణా ఎంత డబ్బుకట్టానో లెక్కలేదు చివరకు అన్నీదొంగపద్దులేవ్రాసి నావద్ద వసూలుచేసి నేనసలు పన్నేకట్టలేదని అబద్దమాడి తుదకీపనిచేశాడు తనచేతిలోకలముందిగనుక ఏమివ్రాసినానమ్మేసిందిప్రభుత్వం నావంటినిరుపేదలు యిల్లాంటిబంజర్లుసాగుచేసి మానపోయూరోగదా, నాస్థితిగతులు తెలిసిన మునసబైన కాసింత కనికరంచూపాడుకాదు, అందరిలో నేనొక్కణ్ణేయీకరణానికి లోకువగాదొరికానేమో. తెలియదు, చేతిలో చిల్లిగవ్వయినాలేదు; లక్ష్మి ఏవిధంగాప్రాణాలు



నిల్పుకుంటుందో తెలియదు. నేను నాభార్యాబిడ్డలం ఏవిధంగా దుఃఖపడుతున్నామో కరణంకుటుంభంమాత్రం అలాదుఃఖపడకపోతుందా యిటువంటి అన్యాయంజరుగుతూవుందని నాస్వజాతీయులతో మొరపెట్టుకున్నాను వారుకూడ మునసబుకరణాలకు జడిసిపోయి నాకు సహాయపడలేకపోయారు యీవిషయం ధర్మయ్య పుల్లయ్య, తెలుసుకోకుండవుండరు. వారైన యీకరణంయొక్క మాయను ప్రజలముందుపెట్టి నాకు జరిగినఅన్యాయంగురించి కచ్చేరీలో వాదించకుండావుంటారా అప్పుడైనా నిజానిజంతెలియకుండాపోతుందా అనుకున్నంతలోనే హరిజన నాయకులొస్తున్నారు నమస్కారమండి.

(ధర్మయ్య, పుల్లయ్య ప్రవేశం)

ధ:- నమస్కారం

రా:- చూశారా యీఅన్యాయం.

ధ:- యిదంతకరణంచేశాడు సరేచేయనీ అతనిచేతిలోకలముంది, మనచేతిలో మనమంతాలున్నారు.

రా:- నాకుటుంబాన్ని నాశనంచేశాడు అడగకముందే పన్నుసక్రమంగాకట్టుకొస్తున్నాను యింతఅక్రమంచేస్తాడని అనుకోలేదు.

పు:- రామయ్యా మనగ్రామంలో ఎక్కువమంది తనపక్షానున్నారు మనంఏమ్మాట్లాడినా చెల్లదు మునసబు ఏమిటిరాఅంటె చదువులేని సన్యాసి కరణంమీద ఆధారపడినవ్యక్తి మునసబుపెత్తనం ఏమి సాగదు ఏమన్నాగట్టిగామాటాడితే మునసబుగిరి వూడబెరికేస్తాడేమో అనిభయం

ధ:- అవును కరణమంటె సామాన్యుడుకాడు చాలా తెలివైనవాడు, దానికితోడు కుతంత్రస్వభావం ఎక్కువ, నందినిపందీచేగలడు పందినినందీనీచేగలడు, మనవద్ద లంచాలెలావుచ్చుకుంటాడో తనపై అధికారులకు లంచం అలాగేపెడతాడు.

రా:- లేనిదే వొందఎకరాలభూమి ఎలాసంపాదించాడు పిత్రార్జితమేమన్నావుందాఅంటె అసలేహుళక్కి, నావద్ద లంచమావుచ్చుకున్నాడు

నేను కష్టబడిపండించుకున్న పంటా అమ్ముకున్నాడు భూమినుండా తరిమేశాడు చివరకు చెరశాలలోనా పెట్టించాడు

ధ:- రామయ్యా అదిపట్టుకోవడమెంత, గడిచినరోజులుకావు మూలను న్నముసలమ్మకుగూడా తెలిసిపోయింది రాజ్యాంగవిధానమంటేప మిటో, పిరికుత్రిమాలు లంచాలు మాయలు, యికమాత్రింసాగవ్ సంపాదించిందంతా కక్కిస్తాం చూడు తనవుద్యోగానికి నీళ్ళొ దులుకోకుండావుంటాడా.

రా:- ఎప్పుడోచేయిస్తారు నేనిపుడు బాధపడుతున్నానుగా.

పు:- రామయ్యా తొందరపడకు వెనుకటిరోజులువారివి, ముందురోజు లన్నీమనవి.

ధ:- తొందరగానే నీగురించి పునర్విచారణపెట్టించి నిన్నువిడిపిస్తాం.

రా:- పునర్విచారణచేయవలసి వచ్చిందంటె తలారులు మనకు సాక్షం చెబుతారా?

ధ:- రామయ్యా ఆమాత్రం జాతిభిమానం లేకుండావుంటారా మనకు వ్యతిరేకంగావుండి ఎలాజీవిస్తారో మేంచూస్తాం.

పు:- మనం జిల్లాకలక్టరుని తీసుకువచ్చి కరణం అక్రిమంగాఆక్రిమణచేసు కున్న భూములుగురించి జాబితాతీయించినట్టయితే తప్పకుండా కరణం జైలుపాలవ్వకతప్పదు

రా:- యీమాత్రం మాటసాయం నాకప్పుడేవుంటే కరణమెప్పుడో కారాగృహానికి పోయివుండేవాడు

ధ:- రామయ్యా, యిప్పుడెక్కడికిపోతాడు అతనిజుట్టు మనచేతిలోవుంది

పు:- రామయ్యా యితన్ని కోర్టుకువెలాగూఎక్కిస్తాం అతడుచేసే మాయ లేమున్నాయో యింకాచెప్పు.

రా:- పుల్లయ్యగారు ఎన్నో కావాలాప్రభుత్వానికి వ్యతిరేకమైనదివొక్క లంచగొండితనంచాలదా, నన్ను యిన్నిబాధలు పెట్టాడుగదా నేను చెప్పలేనంటావా?



ధ:- రామయ్యా తప్పకుండాజిల్లాకలక్టరుగారిని రప్పించడానికిప్రయత్నిస్తాం

రా:- అవునండి యీగొడవలన్నీ కలక్టరుగారెదురుగుండా చెప్పుకుంటేనే గాని ఎన్నిఅర్జీలువ్రాసుకున్నా వినేవారులేరు.

ధ:- ఇన్నాళ్లవరకు ఎందుకూరుకున్నామంటె వొకగ్రామంలోజీవిస్తూ వున్నవాళ్ళంగనుక యిలాంటినేరారోపణలుచేస్తే వుద్యోగంవూడ బెరికిన్నాడు మనపాపానికిపడి ఏడుస్తాడేమో అని అతడెన్నిబాధలు పెట్టినా సహించుకున్నాం, మించినతరువాతగూడ వూరుకు న్నామా యింకాలోకువచేసి అధోగతిపాలుచేయడానికి ప్రయత్ని స్తాడు యీనాడు నీకొక్కనికే అపకారంజరిగింది రేపుగ్రామంలో నున్న హరిజనులకందరికీ అపకారంజరగవచ్చు.

రా:- యీసంగతి నేనుముందేచెప్పాను అతనిమీద ఎంతోదయదలచాను చివరకు నాకొంపతీశాడు నాకుటుంబాన్ని నాశనంచేశాడు చెర శాలకు పంపించాడు పోనీ నేనేమైన అతనిగ్గాని మునసబుగ్గాని ప్రభు త్వానిగ్గాని అపకారంచేశానా వారిసన్నుల్లేమైనా ఎగవేశానా పోనీ చెప్పరానినేరంచేశానా నిర్దోషియైన నన్ను అక్రమంగా అన్యా యంగా పాడుచేశాడే బంజరుభూమిని వుచితార్థంగాపండించుకో మన్నాడు దానిమీద తలమించిన పెనాల్టీ విధించాడు సాగుచేయడానికి అనుకూలంగావుందని ఆలోచించి భూమినుండి వెడలగొట్టాడు చివరకు బంధిఖానాలో బంధింపజేశాడు యిదేనా హరిజనాభ్యుదయం, మహానాయకులంతాబయల్దేరి దున్నువానిదే భూమని గొప్పప్రగల్భాలు బల్లలెక్కి వుపన్యాసాలిచ్చారు పూర్వ మెకప్పుడు కూలిపనిచేసుకొని భార్యాబిడ్డలతో కడుపులో నీళ్లుక దలకుండా సుఖజీవనంచేస్తూవుండేవాడను అటువంటిదానిని మాను కొని యీమాటలునమ్మి పెద్దరైతున్నైపోదామని ఆశించినందుకు పడి తీరుతున్నాను.

పు:- నీవునమ్మినట్టే మేముకూడనమ్మి మనజాతిలో అనేకమందిని నమ్మిం చాం యిలాగే అనేకమంది సర్వస్వంగోల్పోయి తినడానికితిండి కట్టుకోడానికిగుడ్డ లేక నానాఅగచాట్లు పడుతున్నారు మోసేవానికి తెలుసు కావడిబరువన్నట్లు భూమిని సాగుచేసేవానికితెలుసు దాని లోనున్నకష్టం వుచితార్థంగా భూమియిస్తారన్నమాటేగాని భార్యా మెడలోనున్న పుస్తెకూడా తెగనమ్మి ఋణాలపాలై భూములువిడిచి పెట్టేసుకున్నారు, వీడితజాతి అమాయకజాతి అగుటవలన దానిలో నికష్టాలు నష్టాలు తెలియక పదిఎకరాలభూమి వుచితార్థంగా దమ్మి డీఖర్చులేకుండా వస్తుందిగదాయని ఆశించి భార్యాబిడ్డలతోసహా చెమటూరక్తాన్ని దారపోసి పండించుకున్న కష్టార్జితంతో పెట్టుబడి పెట్టి బాగుచేసి సాగులోనికితెస్తే తుదకు ఏదోమిషపెట్టి భూమి నుండి లేవగొట్టించాడు

ధ:- నిజమే మనకుముందుచూపేగాని వెనుకచూపు ఏమాత్రింలేకపో యింది పోనీ భూమియిచ్చారని సంతోషించాం ప్రారంభించినసంవ త్సరంఏమిరాదుగదా ఏడొన్నినో జల్లుకుంటె అదిపండకుండావుంటె దానిని పశువులకుపయోగించుకోడం జరుగుతూవుంది, పండలేదని వన్నుతప్పుతుందా దానికిపెట్టుబడితప్పుతుందా చేతిలో యితకు దమ్మిడీలేకపోతె రెండుమూడేండ్లు అలా జరిగిన్నాడు డబ్బుసంపాదనమాట దేవుడెరుగు, ఎంతడబ్బు నష్టమవుతుందోతె లుసుకోలేకపోతున్నాం, యిదిహరిజనాభ్యుదయం అనుకుందామా హరిజనులు అధోగతిపాలవడమనుకుందామా

రా:- అనాడే యీమాటలు నాకుచెప్పేవుంటే ఆపాడుభూమిలో కాలు పెట్టమంటె పెట్టకపోదుం.

ధ:- సరె జరిగిపోయిందానికి విచారించడమెందుకు ముందుజాగ్రత్తకైనా మేలుకోడం మంచిది.



పు:- ఏదైనఅంతె మనకునరియైనహక్కులు లిఖితపూర్వకంగావుంటేనే ఏకార్యమైన కలుగజేసుకోవాలిగాని, గాలివార్తలువిని కలుగజేసు కోడం చాలాపొరపాటు

ధ:- రామయ్యా యికవెళ్లొస్తాం నీవుత్వరలోనే బయటకొచ్చేటట్లుచేస్తాం.

రా:- మంచిదండి. (తెరపడును)

# పదవరంగం

(లక్ష్మి ముష్టికిబయలుదేరుట)

ల:- భగవానుడా తుదకీయవస్థలుగునని కలలోనైన తలంచలేదు సుఖంగా జీవనోపాదిచేసుకొనేవాళ్లం బంజరుభూములకు కక్కుర్తి పడి పుస్తెడబ్బంత పెట్టుబడికితగలేసుకొని మెడలోనున్న పుస్తెతో సహా తెగనమ్మి బికారులైపోయాం చెట్టుకొకపిట్టగాచేరాం. ప్రభు త్వం మాకన్నివిధాలా సహాయంచేస్తున్నరోజుల్లో మాకిలాంటియి క్కట్లు కలుగజేశాడాకర్ణం, యింతకు న్యాయాన్యాయాలు ధర్మా ధర్మాలు విచక్షణచేయుమహాత్ములు లేకపోయారుగదాయని బాధ పడుచున్నాను, చేతిలో చిల్లిగవ్వయినాలేదు జీవనోపాది ఎలాగో తెలియడంలేదు ముష్టితప్ప మరొకమార్గం కన్పించుటలేదు, పక్కి యింటివాళ్లను అడుగుదామాఅంటె వాళ్ళుకూడ చాలాపేదస్థితి లోనేవున్నారు ఏరోజుకారోజు కూలిచేసుకుని జీవించుకోవలసిందే లేనినాడు పస్తుండవలసిందే యిప్పుడేంచేయాలోతోచక యాచనయే మార్గమని స్థిరమయ్యింది యీయిల్లెవరిదో యిక్కడనుండిప్రారం భించాలి అమ్మా బిచ్చపెట్టండి.

భా:- (కరణంబైటకువచ్చి) నీవా, పోలవరలికి కొత్తబిచ్చ పొద్దెరుగదు ఆపైగా మాల ముష్టా బ్రాహ్మణవీధే దొరికిందానీకు.

ల:- బాబు మీరా అనుకొనినరీతిగా మీయింటికేవొచ్చాను గాని మీ యిల్లని నాకు తెలియదులే, మాకుటుంబానికెన్ని అవాంతరాలు తీసు

దరావాలో అన్నీ తీసుకొచ్చిపెట్టారు, అధోగతిపాలుచేశారు మీరు మేము ఏంపాపంచేశాం మీరివ్వమన్నలంచంయిచ్చాం, మీయింట గులాంపనిచేయమంటె చేశాం, పట్టారప్పిస్తానంటె డబ్బివ్వమంటె యిచ్చాం, లేదంటారా! మీరు మేమేనోరికామా, ధర్మంగా యిచ్చారని భూమిలోఅడుగు పెట్టాంగాని మీరిలాచేస్తారని తెలిస్తే మాత్రం అడుగుపెట్టమంటె పెట్టకపోదుం.

భా:- తెలివితక్కువగా అడుగుపెట్టినందుకు ఎవరికోసం అనుభవిస్తావ్ పండించుకున్నంతకాలం పండించుకున్నావు, పన్నుకట్టక్కరలేదను కున్నావా భూమ్మీతే వుచితార్థంగాయిచ్చారుగాని, పన్ను లేకుండా యిచ్చారనుకున్నావా?

ల:- కరణంగారు ఎప్పుడుపన్ను అప్పుడేకట్టించుకున్నారుగదా పన్నుకట్ట లేదంటారేమండి, యిచ్చిందిమేము, తెచ్చిందితలారి, పుచ్చుకున్నది మీరు, యిది అబద్ధమెలాఅవుతుంది. నిజంగా పన్నుకట్టక మమ్మ ల్నితొలగించలేదు, ఆభూమియందు ఆశగలిగి తొలగించారు పొమ్మంటె ఎలాగాపోతాం పెనాల్టీయనిమిష బెట్టె బంధిఖానాలో బందించడం అన్యాయం, ప్రభుత్వంవారేచేశారనడం మహాపాపం, ప్రభుత్వాన్ని మీకంటెమోసం చేసిందెవరు?

భా:- మేమెందుకుమోసంచేస్తాం వారిడబ్బుతినేటపుడు.

ల:- అక్కడక్కడున్నా గయ్యాళీభూములన్నీ పెద్దమొత్తంగా పెట్టుబడి తోసాగుచేయించి ధనం సంపాదించుకోడం మోసకాదా? ప్రభు త్వంయిలాకాలోనున్న గయ్యాళీభూమిలోనున్న ఫలవృక్షాలు చెరు వుగర్భాల్లోవున్నమన్ను ప్రభుత్వానికెరుకపరచకుండా అమ్ముకోడం మోసంకాదా? భూమిపట్టాలిప్పిస్తానని పీడితప్రజలవద్ద లంచంపుచ్చు కోడం మోసంకాదా? హరిజనులపేర్లతో బంజరుభూములురప్పించి పట్టాలుతెప్పించి చివరకు మీరు కొనుక్కొన్నట్లు రిజష్టరుచేయించు



కోడం మోసంకాదా? ప్రభుత్వాన్ని యిన్నిమోసాలుచేసి నమ్మిన బంటుగామెసలి పైసాలకుకక్కుర్తిపడి వీరిభూమివారికి వారిభూమి వీరికి యిచ్చి వీరికివారికి జుట్లుముడివేసి కోర్టుపాలుచేయడం మోసం కాదా? యింతపాపాని కొడిగట్టుకొని శాశ్వతమనుకున్న మీరు మావలె దుఃఖమనుభవించకపోతారా.

భా:- నోరుమూసుకొని అవతలకు పో మొహాన్ని పేడకళ్ళాపుజల్లిస్తాను

ల:- అలాగేపోతాను అంతపనిమాత్రం చేయించకండి, వొక్కమాట చెప్పిపోతాను. దిక్కుమాలిన మేము ఏండ్లుతరబడి మారెక్కలు కష్టమంతా భూమిపై పోసి పాలేరు రైతును పోషించినట్లుగా మాపే దలకష్టార్జితంతో మిమ్ముకుగూడ అల్లాగే పోషించిన మమ్ములను అధర్మంగా చెరసాలలోవేయించావ్, ముష్టెత్తించావ్, పదిమందిలో పరువుతీచావ్, కలంచేతిలోవుందని ఎంతపాపాని కొడిగట్టుకోవాలో అంతా వొడిగట్టుకున్నావ్, తడిగుడ్డతో గొంతుకుకోశావ్, నీవుచే సినకుత్రిమం, మాయ అన్యాయం, లోకానికి తెలియకమానదు. నీభార్యాబిడ్డలు మావలె దుఃఖపడకమానరు, మాకుచేసిన ద్రో హాన్ని కచ్చేరీలో అధర్మమేయని న్యాయంచెప్పకమానరు మాకు జరిగినద్రోహాన్ని ప్రభుత్వానికి పూర్తిగా తెలిసినాడు ఎంతముప్పు వాటిల్లునో తరువాత తెలుసుకుంటావ్, ప్రస్తుతం వొకపేదకుటుం బాన్నిపాడుచేశాను భూమినిసంపాదించగలిగానని కులుకుతున్నావ్, సిరిసంపదలు శాశ్వతమనుకున్నావ్.

భా:- మళ్ళా రెండవసారిచెబుతున్నాను యిక్కడనుండివెళ్లు ఊ వెళ్ళు, (కొట్టబోవును)

(ధర్మయ్యప్రవేశం)

ధ:- కరణంగారు ఆగండి! ఏమ్మాలక్షీ యిక్కడున్నావ్, కరణంగా రితో ఏమన్నా చెప్పుకోడానికొచ్చావా?

ల:- లేదు, కరణంగారు మాకుటుంబాన్ని నాశనంచేశారుకదూ, నన్ను ముష్టికి బయల్దేరమన్నారు యీయన యింటివద్దనుండే ముష్టి పారంభించాను.

భా:- నేనా?

ల:- అవును.

ధ:- బాబు ముష్టికాకపోతే మరేముంది, మీవలె వెనుక భూము లున్నాయా మీలో భర్తపోతే భార్యకు ఆస్తివుంటుంది, రామయ్యకిచ్చిన భూమినాలాక్కున్నారు రామయ్యనా చెరసాలలోమూయించారు, యిక భార్యాముష్టికిబయల్దేరకపోతే మరేముంది యింత అన్యాయం మీచేతిమీద నేజరిగింది, కాదంటారా?

భా:- ధర్మయ్యా నీవుకూడ అలాగేఅంటావా?

ధ:- అలా అనకపోతే ఎలాఅనమంటారు నమ్మించి ద్రోహంచేసి తడిగుడ్డతో గొంతుకుకోశారు.

భా:- దీనిలో నేనుచేసిన తప్పేముందిధర్మయ్యా

ధ:- తప్పా, భూమినిచ్చిందిప్రభుత్వం, పూడబెరికింది మీరు, చెరసాల వేయించిది మునసబు, చివరకు యిద్దరూచేరి వొక దిక్కుమాలిన కుటుంబాన్ని భస్మీభూతంచేశారు, హరిజనులను పైకితీసుకురావాలని దేశమంతా ఆందోళనచేసేరోజుల్లో వొక పేదకుటుంబాన్ని నాశనంచేశారూఅంటే యీఅపకీర్తి మీకుగాక యింకెవరికి మీరజీవితంపొడుగునా వొక పేదకుటుంబానికి భాస్కరావుగారు తీరని అపకారంచేశాడని ప్రపంచం చెప్పుకోకపోదు.

భా:- నేను చేశాననే లోకంచెప్పుతుంటుందా.

ధ:- నెమ్మదిగాఅంటున్నారా, ప్రభుత్వం హరిజనాభివృద్ధికోసం అహర్నిశలు యీక్షణంవరకు విద్యలోను వుద్యోగాల్లోను వ్యవసాయాభివృద్ధిలోను, ఆర్థిక నైతిక పారమార్థికంగా బాగుపడేటట్లుగాను కృషిచేస్తూనేవుంది హరిజనులుకూడ హిందువులేగనుక హిందువులలో వొకభాగం హరిజనులుగనుక అందరు ఏకంగావుండాలి జాతి మత బేధాలునశించాలి అనేరోజుల్లో వొక పేదకుటుంబాన్ని అతపాతాళానికి తొక్కారూఅంటె హరిజనులు పైకిరాకూడదనే భావం మీలో తేటతెల్లమైపోయింది.



భా:- అది ఎన్నడు నాలో లేదు.

ధ:- మీరు కాదంటే లోకంనమ్ముతుందా భాస్కరావుగారు.

భా:- యిప్పుడు నన్నేంచేయమంటావ్.

ధ:- రామయ్యను చెరసాలనుండి బైటకుతీసుకురావడానికి ప్రయత్నం చేయండి.

భా:- అలావీలవుతుందా?

ధ:- మీరుసమర్థులు ఏంచేసినాచేగలరు.

భా:- ప్రయత్నంచేస్తాను

ధ:- వెళ్తొస్తా రాంమ్మాలక్ష్మి పోదాం.

భా:- మంచిది. (తెరపడును)

## పదకొండవరంగం

(రామయ్య లక్ష్మి విచారంతో నుందురు)

రా:- లక్ష్మి చివరకుతమదృష్టవంతులమైపోయాం, మనఅదృష్టంయిలా మారుతుందని ఎన్నడుతలంచుకోలేదు. ఎన్నోఏండ్లు కూలిపనిని చేసి సంపాదించిన కష్టార్జితమంతా ఆపాడుభూమిని బాగుచేయడం కోసం ఖర్చుపెట్టాం, చివరకు భూమిపోయింది సంపాదించినడబ్బాపోయింది తినడానికితిండా లేకపోయింది యిక ఏంచేద్దాం, రేపటి నుండి ఏకూలినైనాచేసి పొట్టపోషించుకుందాం.

ల:- ప్రసాద్ చాలా తెలివైనవాడు. మనంపడేకష్టాలన్నీ గ్రహించాడు బాధపడడు రాజకీయవేత్త స్వాతంత్ర్యంగురించి అప్పుడప్పుడు

పాటుపడుతూనేవొచ్చాడు. బాధలంటేఏమిటో యింతకిరితమే గ్రహించగలిగాడు కాకపోతే మనకు యిట్టియిక్కట్లు సంభవించాయని విచారిస్తాడు, కాని ప్రభుత్వం యీమాత్రం వుచితవిద్య వసతిగృహాలేర్పాటుచేసి యీఅవకాశాన్ని కలుగచేయకపోతే నేడు కలిగిన బాధలు ప్రసాద్‌కూడ అనుభవించేవాడే

రా:- నిజమే గాంధీమహాత్ముడు మనపాలిట దైవమై మనకొరకు అనేకసౌకర్యాలు కలుగజేసి గతించిపోయాడు ఆయనపెట్టినభిక్షయే యీనాటివరకు మన అభివృద్ధికి కారణం ఆనాడు ఆర్థికంగా బాధపడినవాళ్లు యీనాడు సుఖంగాజీవిస్తున్నారంటె మహాత్ముడుపెట్టిన భిక్షనక తప్పదు యీనాడు విద్యాసౌకర్యంచేకూర్చి విద్యాధికులనుచేశారంటె మహాత్ముడుచేసిన మహోపకారమే నలుగురితో పాటు స్వేచ్ఛగా కలసిమెలసి తిరుగుతున్నామంటె మహాత్ముడుమనకొరకై చేసినత్యాగమే శాసనం. ఆత్యాగపురుషునివాక్కులు పురస్కరించుకొని ప్రభుత్వం మనజాతికొరకై చేసిన అమోఘమైనసేవ యింతా అంతకాదు ఎక్కడోమారుమూలలనుపడి పూరుపేరులేకుండ అగాధ సంఘటనలతో అల్లాడిపోతున్న మనజాతిని ముందుకుతీసుకొనివచ్చి సకలవిద్యలునేర్పి పరిపాలకులుగా తయారుచేసినది అంటె మనమెంత అదృష్టవంతులమో చెప్పనలవికాదు.

ల:- ప్రభుత్వ మనదీనస్థితినిచూచే మనం ముందుకురావడానికి అవకాశాలుకల్పిస్తుంటె అనేకవర్గాలు అసూయతపడి అడ్డుతగులుతున్నారు అనేకమంది మనలను పైకిరాకుండచేస్తున్నారు, మనకిచ్చేసౌకర్యాలు పొందనీకుండ వారేపొందుతున్నారు అనేకమంది మనలోమనకు చీలికలుపెట్టి మనలను రెచ్చగొట్టి ప్రభుత్వానికి వ్యతిరేకులుగా చేస్తున్నారు అనేకమంది ప్రభుత్వసహాయంతో పైకివచ్చి ప్రభుత్వ అధికారులై సర్వసుఖాలు అనుభవిస్తూ యితరులమాటలు విని



గర్వపడి విర్రవీగుతూ అధోగతిపాలై పోతున్నారు.

రా:- లక్ష్మీ యీఅవాంతరాన్ని ఎదుర్కోడం ఎలాగో తెలియడంలేదు మరల మనగ్రామం చేరుకోడానికి యిల్లూలేదు, బంధువర్గం మొగాలా చూడలేం, ప్రభుత్వంచేసిన మహోపకారాన్ని గ్రామాధికారి ఆయన తాసేదార్లు పొందనీకుండ చేశారు, వారికి మనం బాగుపడ్డం ఏమాత్రంయిష్టంలేదు వారిబాగేవారికి కావాలి వారిబంధువర్గమే బాగుపడాలి పైకిమాత్రం గోముఖవ్యాఘ్రాలకుమల్లె ప్రభుత్వం మనకొరకై యిచ్చిన సౌకర్యాలను అమలుపరుస్తున్నామని నటిస్తుంటారు వీరుచేసేమాయను ఏనాడు ప్రభుత్వంగుర్తిస్తుందో ఏనాడు వీరిమాయలన్నీ ప్రజలముందుకు తీసుకువచ్చిపెడుతుందో ఆనాడేమనం సంపూర్ణంగాబాగుపడతాం.

ల:- బాగుపడేఅదృష్టం తప్పిపోయింది మనప్రసాద్ రావాలి వుద్యోగంచేయాలి అప్పుడు మనంబాగుపడాలిగాని అంతవరకుమనంబాగుపడలేం, మనమిక ఎవరినాశ్రయించినా లాభంలేదు యీసంవత్సరం తప్పకుండా బియ్యే ప్యాసయిపోతాడు తప్పక ప్రభుత్వంవారు వుద్యోగంచూపిస్తారు అప్పుడు సుఖవంతులం కాక మానం

రా:- మొదటినుండి ప్రసాద్ వొకక్లాసుకూడ తప్పిపోకుండ వొస్తున్నాడు మొలాన్నే ఆవసతిగృహంలోనుండి చదువుతూ బియ్యేవరకువచ్చాడు, ఆపైగా స్కాలర్‌షిప్పుకూడయిస్తుంది ప్రభుత్వం విద్యార్థులను ఎన్నివిధాలాకాపాడుతుందో చెప్పలేను.

ల:- అలాకాపాడబట్టే విద్యాధికులై ప్రభుత్వశాఖలన్నిటిలోను వుద్యోగాలు సంపాదించగలిగారు మనవారు.

రా:- కొన్నాళ్లకు రాజ్యాంగప్రణాళికాకర్తలు అనుటకు ఏమాత్రంఅభ్యంతరంలేదు భూమినిదున్నేవారే భూపాలకులని గుర్తింతురు వొళ్లొంచి కష్టపడినవాడే భూస్వామిఅవుతాడు భూమినిదున్ని భూమాతకుసేవ చేసినవాడే భూమిని పరిపాలిస్తాడు.

ల:- అవును ఎల్లకాలం వొకవర్గంవారే భూస్వాములై వుండరు ఆనాటిభూస్వాములు ఏనాటికైన భూమినిదున్నేవారు భూస్వాములవుతారు ఓడలుబండ్లవుతై బండ్లుఓడలౌతాయి

రా:- పరిపాలకులేమారినపుడు భూమినిదున్ని పండించేవారు మారకపోతారా, ఆభూమాతమాత్రం సత్యాసత్యాలు గ్రహించకపోతాదా కష్టపడినవారే స్వాతంత్ర్యాన్ని సంపాదించారు, కష్టబడిదున్నినవాడే భూమినిసంపాదిస్తాడు.

ల:- కష్టపడినవాడు సుఖపడతాడు కష్టాలన్నీ సుఖాలకొరకే ఏటికేడాది కూలిచేయించుకోని ఎగవేసినావోర్చుకోని మనసిచ్చిపనిచేయు మన జాతి మనస్వంతముకానిభూమిని వూడదీసుకున్నారంటె మనకు దుఃఖమెందుకు.

రా:- నిజమే దుఃఖించవలసిన అవసరములేదు మనకష్టాలిత్తాని కేదో మనంవిచారించాలిగాని మనది కానిదానికి విచారించడం చాలాపొరపాటు.

ల:- దూరంగా ఆలోచించకుండ తలదూర్చాం, తరువాతవిచారిస్తున్నాం
(నిష్క్రమింతురు) (ధర్మయ్యప్రవేశం)

ధ:- రామయ్యా నిన్ను చెరసాలనుండి బైటకుతీయడానికి చాలబాధపడవలసివచ్చింది, ఆకరణం చండశాసనం వాడు సామాన్యంగాలొంగాడా నయాన్ని భయాన్ని జడిపిస్తేనేగాని, మెత్తబడ్డాడుకాదుగాని వొక్క విషయం మునసబు కరణంచేసిన కుతంత్రం ప్రభుత్వానికి రవ్వంత గూడ తెలియదనుకో.

రా:- అదేమిటోగాని ఆభూమిని బాగుచేసినప్పటినుండి ఏఫక్కీని ఆభూమి నుండి వెడలగొడదామా అని అనేకవిధాలాప్రయత్నాలు చేశారు ఆఖరికి ఆపాడుపెనాల్టీవొంకతో వెడలగొట్టాడు.

ధ:- అవును సీతాపతి శక్తి ధారపోసి పుష్కళంగాపండేలాగ తయారు చేశావ్ కదూ వాళ్లకుపూర్తిగాఆశగలిగింది, అన్నిపరపట్లుపడ్డారు



అనేకమంది మనజాతిలో బంజరుభూములు పండించుకుంటున్నారు వారందరినీ యిలాగే వెళ్లగొట్టారామని, పెనాల్టీవేసిన ఏదోమాదిరిగా రాబట్టుకొంటున్నారు.

రా:- లేదు, అదేమోగాని నావద్ద లంచమాశిన్నారు భూమినుండా తొలగించారు యిదేమిధర్మమో తెలియదు.

ధ:- వారికి ధర్మంకూడానా ధర్మాధర్మాలు వారికెప్పుడునవమానమే గొడ్లనుకోయు కనాయివానికైన దయదాక్షిణ్యాలువుంటాయిగాని వారికి కనికరమన్నది ఏకోశాన్నిగూడకనిపించదు వారికి, పగనుసాధించాలంటె చావోబ్రతుకోతేలిపోవాలి, మనజాతితో అంతసేవా చేయించుకుంటారు మనజాతినే అణగద్రొక్కడానికి చూస్తుంటారు.

రా:- పోనీ నలుగురితోపాటు నేనతనికి ఏనాడు అడిగినంత యివ్వకుండావున్నాను, నాకుపకారమూ పొందాడు నాకపకారమూచేశాడు గుండె ధైర్యమంటే అతనిదే

ధ:- వారికదిపరిపాటే

రా:- వారికిమాత్రం బుద్ధిచెప్పేవారు కన్పించడంలేదు

ధ:- మీఅబ్బాయిలాంటివాడు ఎప్పటికన్నా చెబుతాడు.

రా:- ఎప్పుడోపోస్తుందిలే ముసలం.

ధ:- నీకొడుకుచదువు పూర్తియ్యినట్టేనా?

రా:- అయ్యింది బియ్యే

ధ:- ఎక్కడ

రా:- మద్రాసు

ధ:- భోజనం ఎక్కడచేసేవాడు

రా:- వసతిగృహంలో

ధ:- కాలర్‌షిప్పు ఏమైనావొచ్చిందా?

రా:- రాకేం అయిదువందలువరకు వొచ్చేది.

ధ:- సెహబాన్ మనప్రభుత్వం మనజాతినిపూర్తిగా పైకితీసుకొచ్చింది కాని మనజాతి ప్రభుత్వాన్నిగుర్తించలేకపోతుంది.

రా:- తెలియనివాళ్ళు అక్కడక్కడవున్నారులెండి.

ధ:- ఎవరికోవొకరికి సీనుమల్లె అవాంతరాలు వొస్తుంటాయి కొంచం వోర్చుకోవాలిగాని నిందించుకుంటే ఏమిలాభం.

రా:- అదికూడ నిజమేలెండి/యిటువంటి అవాంతరంవచ్చినందుకు మరొకరైతే భరించలేకపోదురు.

ధ:- వొకవిద్యలోనేమిటి/వుద్యోగాల్లోకూడ ప్రభుత్వం చాలాఅభివృద్ధి చేసింది, స్కూళ్లలో వుచితార్థంగా చదువుచెప్పించి కాలర్ షిప్పు లుయిప్పించి అనేకచోట్ల వసతిగృహాలేర్పాటుచేసి బ్రతుకుతెరువు లేనివారికి బంజరుభూములిచ్చి ప్రత్యేకంగా దయచూపిస్తుంది, ఏప్రభుత్వమైనా చేయగలిగిందా యీనాడు ఎంతమందిని కండ్లు తెరిపించిందో చెప్పలేను, ఆర్థిక నైతిక పారమార్థికములో వెనుక నున్న మనజాతిని ముందుకు నెట్టగలిగిందంటే మనమెంతో గర్వం చాలి, అన్నిటిలోను ప్రథమసోపానమే పొందుతూన్నాం, యింకా పదేండ్లు మనజాతికి యిలాంటిసహాయాలేచేయాలని ప్రత్యేకప్రణాళిక ఏర్పాటుచేస్తే జాతంతా అమాంతంగాపైకిరాగలుగుతుంది.

రా:- అవును ఏజాతికిలేనిసౌకర్యాలు మనజాతికి కలుగజేసిందిఅంటె మనజాతి ఎంతోపుణ్యంచేసుకుందని ముమ్మాటికి చెప్పగలం.

ధ:- రామయ్యా ఆజాతికి మనజాతి చేసినసేవాఫలితమేగాని వేరొకటి కాదు వారిసుఖంకోసం వారిఐశ్వర్యంకోసం మనజీవితాలు శ్రమదానంచేసి కోట్లు ఆహుతైపోయె, ఆజాతికోసం ఎండనక వాననక చలిబాధను లెక్కచేయక త్యాగశీలురమై వొకపూటతిని రెండవపూట పస్తుండి పక్కలెముకలు నిక్కపొడుచుకవచ్చినను భూమాతకు సేవచేసి కోటీశ్వరులనుచేశాం గాలిపంకాలక్రిందకూర్చుండబెట్టాం



మోటారులమీదషికారుచేయించాం కనుకనే సుఖపడుతో జులాస్తున్నాయి ఋణపాతలమని గొప్పబిరుదు యిచ్చి గణించిపోయారు మహాత్ముడు ఆజాతి మనఋణాలు తీర్చుకోకతప్పదు.

రా:- అవును మీరుచెప్పేవన్నీ జరుగుతూనేవున్నై.

ధ:- యికజరిగేవన్నీ చాలావున్నై ఎన్నికష్టాలువచ్చినా వోర్చుకోడంమంచిది మీఅబ్బాయి బియ్యే ప్యాసయ్యాడంటె సీకుటుంబాన్ని ఎవరు చూడనక్కర్లేదు అలాగే ప్రభుత్వంయిచ్చే అవకాశాన్ని పోగొట్టుకోకుండ చదివించేమార్గాలైతే మనజాతంతా త్వరలోనే పైకి రాగలుగుతుంది రాజ్యాంగవేత్తలు మనజాతినుండే బయలుదేరుటతథ్యం.

రా:- అందుకు సందేహంలేదు

ధ:- కాని నిన్న చేసినమోసానికి వారు ప్రాయశ్చిత్తం పొందకపోరు, ఎప్పటికైన చేసిన్ది అనుభవిస్తారు, అదిన్యాయం.

రా:- వాళ్ళగురించి నేనేమీవిచారించుటలేదు మొగంచెల్లక వూరువిడిచి యివతలపడ్డాను

ధ:- నేనే మీఅబ్బాయిని కలుసుకుంటాను వీలైతే తిరిగి మళ్ళా నిన్ను కలుసుకుంటాను వెళ్లొస్తా.

రా:- మంచిది. (తెరపడును)

## పదిహేనవ రంగం

(హరిజన హాస్టల్ ప్రెసిడెంట్ హరిజననాయకుడు ధర్మయ్య మహాసభ)

ప్రె:- మహాశయులారా నేటిసభకు అధ్యక్షులుగా మనహరిజననాయకులు ధర్మయ్యగారిని వుండుమని యీసభవారితరపున హరిజన్ వసతిగృహంతరపున కోరుచున్నాను.

ధ:- మహాశయులారా విద్యార్థిసోదరులారా నాస్వజాతీయులారా పాతికేండ్లక్రితం మనజాతి ఎంతవెనుకనున్నదో అంతకురెట్టింపు కొన్ని యోజనాలు ముందుకువచ్చిందని మనవిచేస్తున్నాను, వుచితవిద్యా

సౌకర్యములవల్లనేమి, స్కాలర్ షిప్పులవల్లనేమి వసతిగృహాలవల్లనేమి, బంజరుభూములు గయ్యాళీలు పోరంబోకులువల్లనేమి, అనేక మైనవృత్తులు నేర్పించుటవల్లనేమి, యిండ్లు కట్టుకొనుటకు నివేశనస్థలము లు యిచ్చుటవల్లనేమి, హరిజనాభ్యోదయంగురించి సర్వ విధాలాసహాయంచేయుటలో ప్రభుత్వం ఏమాత్రం వెనుతీయుట లేదు, పాలికేంద్రక్రితం ఏక్కడో మారుమూలలనుకొండగృహాలందు పల్లెటూళ్ళయందు అమాయకత్వంతో అజ్ఞానాంధకారంలో, లోక జ్ఞానం తెలియని హరిజనజాతని వుచితవిద్యనిచ్చి పైకితీసుకొచ్చింది ప్రభుత్వం, వున్నతవుద్యోగాల్లో వుంచింది ప్రభుత్వం, వుచితరీతిని యిండ్లస్థలాలిచ్చి వసతులను ఏర్పాటుచేసించి ప్రభుత్వం, బ్రతుకు తెరువులేని హరిజనులకు బంజరుభూములిచ్చింది ప్రభుత్వం, దీనికి కారణం మహాత్మగాంధీ పెట్టిన బిక్షయనిచెప్పకతప్పదు, మహాత్ముడు మనజాతికులదేవత. మనజాతి నిజంగానిత్యారాధనచేసినా ఆఋణాం తీరుట చాలకష్టం. ఆయనవాగ్దానలన్నిటిని మహాత్ముడు గతించి పోయినను చెల్లించుకోగలిగాడు, మనజాతికోసం త్యాగంచేశాడు మనజాతికోసం యితర్లతో పరుషభాణాలు పొందాడు ఆయుగపురుషునివాక్కులు చివరకు అవ్యతిరేకులే సత్యవాక్కులని శిలాక్షరములుగా తీసుకోగలిగి శిలావిగ్రహాలుచేసి దేశమంతటా పెట్టుకున్నారు.

ఉ॥ పేదలసేవజేసి తమబిడ్డలరీతిగజూచి గాచితా
బాధలుబాపి లాభములను మానినమానిసియేయుగంబునర్
వేదికరాజసౌధముల వీధులవాడల దేశదేశముల్
భూతలమందుశిల్పమై పూజలుపొందుదు రెల్లవేళలన్.

మహాత్మునివంటి అవతారపురుషుని మనజాతి జన్మజన్మాలకైనను రువరాదు మనకోసం చివరకంటుకొకణంకట్టి మనలోవున్న ఆర్థికపరిస్థితినిగ్రహించి మనకుచేయవలసిన సౌకర్యాలు వ్రాతమూలను



గానిచ్చి గతించిపోయినందుకు మనకోసమేపుట్టాడని మనజాతిలో ప్రతీవ్యక్తి హృదయసీమలో స్థాపనచేసుకొని ఏదేవదేభక్తితో ఆరాదించుకోగలిగిన్నాడే ఆయనకు ఆత్మశాంతికలదని మనవిచేస్తు యింతటితో విరమిస్తున్నాను.

ప్రి:- మహాశయులారా హరిజనసోదరులారా ధర్మయ్యగారుచెప్పిన విషయాలు యిక్కడవున్న ప్రతీహరిజనునిహృదయాన్ని కలవరపర్చేశాయి, వుద్రేకంకలిగించి ఆనందడోలికల్లో వూపేశాయి, ఆయన మనజాతిలోపుట్టి మనజాతికి వెన్నెముకమై అమోఘమైనసేవచేస్తున్నారు, యీయన మనజాతిని మొట్టమొదటగా కండ్లుతెరిపించిన హరిజనవీరుడు మనజాతికోసమై పాటలుపద్యాలువ్రాసి తనసర్వం దారపోసి పేరుగడించిన హరిజనకవిరాజు, యీవేళ యీయన మహావాక్యము లువినేభాగ్యము మనకులభించినందుకు మనజన్మలు తరించినవి. యీసందర్భంలో నేనుగూడ రెండుమాటలుచెప్పి ముగిస్తాను, అన్నిజాతులకు మనజాతి తాతలనాటినుండి అమోఘమైనసేవచేసి చివరకు తినడానికితిండి కట్టుకోవడానికిగుడ్డ తలదాచుకోడానికి కొంప లేకుండ బక్కచిక్కిన బడుద్దాయిలకుమల్లెవుంటె శ్రీప్రభుత్వంవారు గ్రహించి మనపౌన్నత్యానికి అనేకవిధాలా సౌకర్యాలుపొందడానికి మార్గంచూపించింది, మనవిద్యార్థుల విషయంలో వొక్కమాటమాత్రం ఎత్తుకుందాం ఏప్రభుత్వం చేయని పనిమనగురించి మనప్రభుత్వంచేస్తుందీఅంటె ఏజాతికీలేని వుచితవిద్య మనజాతికి ఏర్పాటుచేసిందీఅంటె ప్రత్యేకత మనజాతిపై చూపిందీ అంటె యీప్రభుత్వాన్ని యుగయుగాలుగా హరిజనలోకం మర్చిపోదని నానమ్మిక, అనేకమైన నిరుపేదలగు కుటుంబాలు అన్నమో రామచంద్రాయని ఆర్తనాధాలుచేస్తుంటె ప్రభుత్వంఆలకించి సువిశాలమైన ఆంధ్రరాష్ట్రంలో పుష్కలంగా శశ్యశ్యామలములతో నిండి పాడిపంటలకాలవాలమైన మనదేశంలో యిట్టిఅభాగ్యులను

మాదిపూరుకోడమాయని అక్కడక్కడవున్న పోరంబోకులు గయ్యాళీలు బంజర్లనుఅధికారులారోత్సత్తినిచేసి జీవనోపాదికల్పించు కోమని సంపూర్ణమైనవిశ్వాసాన్ని చూపించిందీఅంటె ఎరితమంది దానివల్లబాగుపడ్డారో ఆలోసించండి. రెక్కాడితేనేగాని డొక్కాడని యీహారిజనజాతి పితార్జితమైనలేని యీపేదకుటుంబాలు కొ... అల్లాడిపోతూంటె యిండ్లు నిర్మించుకోడానికి వుచితరీతిని యిండ్లస్థలాలిచ్చి పరపతిసంఘాలునెలకొల్పి తద్వారాగృహానిర్మాణాలుచేయుమని కంటికిరెప్పవలెకాపాడుతున్నాదీప్రభుత్వమంటె ఎంతోనియోడాలో ఆలోచించండి, చదువుకున్నఫలితంగా ఏపోరం బోకగనో తిరుగకుండ జీనిశ్వవములవలె బ్రతుకకుండ అనేకమంది హారిజనలకు వున్నతుద్యోగాలు నూటికి పదిమందికి మొట్టమొదటగా యిచ్చేటట్టుచేసిందీప్రభుత్వమంటె మనజాతి దేనుకున్నకోయు ఫలమే, మనవారికి ప్రభుత్వం చేతికివచ్చినతరువాత తొలిసారిగా చేయవలసిన కార్యప్రణాళికలో మొట్టమొదటకార్యక్రమం మనదే యింత శ్రద్ధమాపడానికికారణం గాంధీగారి హృదయమునుండిన భక్తి వాత్సల్యంతప్ప వేరుకాదు మహాత్ముని నామధేయం చిరస్థాయిగా నిల్చియుండడానికి ఆమహాత్ముని ఆశయాల్లో వొక్క హారిజనసేవే ముఖ్యంగాతీసుకొని మనలను పైకి తీసుకురావడమే ప్రభుత్వంయొక్క ముఖ్యోద్దేశం. ప్రభుత్వం నేడుసాగిస్తున్న హారిజనాభ్యోదంకూడ అదే అని మనవిచేస్తూ యింతటితో విరమిస్తున్నాను.

ధ:– గజపతిరావుగారు హాస్టలువిద్యార్థి స్వజాతీయులు చక్కగా మీకు అంటుదోషంగురించి చెబుతారు సావధానంగావినమనికోరుతున్నాను

గ:– అధ్యక్ష మహాశయులారా నేచెప్పవలసినవిషయాలు ప్రసాద్ గారు అమోఘంగా ప్రజారంజకంగాను చెప్పారు, మనజాతిపడేకష్టాలు నష్టాలు యిప్పుడుపొందేలాభాలు ఆనాటికి యీనాటికి, హారిజన జాతి ఔన్నత్యాన్నిగురించి విపులంగా దర్శనంచేశారు గాని నేను



రెండు మాటలు చెప్పి ముగిస్తాను. పాతికేండ్లక్రితం హారిజనజాతి అంటరానితనంతో అహారినిశలు బాధపడుచున్నవిషయం అందరికి తేటతెల్లంగా తెలుసు. ఈ అంటరానితనంవల్ల హారిజనకుటుంబాలు అనేకమైనవి పొందేసుఖాలకు అడ్డుతగులుతూవుండేది. యీ అంటరానితనంవల్ల ఆ రోజుల్లో రవ్వంతకూడ అభివృద్ధి పొందలేకపోయాం యితర్లు మనలను గడ్డిపరకలకంటె శునక శూకరపశుపక్షాదులకంటె నీచంగా చూస్తూవొచ్చారు. కండ్లతో చూచిన కండ్లు భగ్గున మాడిపోవునేమో అన్నంత భయకంపితులైన రోజులుకూడ వున్నై. కళాశాలలందు నింతలు వినోదముల వుద్యమములందు ధూమశకట నౌక ప్రయాణములందు కుష్టురోగులకంటె అతిహీనంగా చూచారు, గాలికూడ సోకిన ఏమైపోతామో అని హారిజనపల్లెలను వూరికి దూరంగా వూటతో నిండిన స్థలములందు శ్మశానవాటికల చేరువునను చేర్చారు. మహాత్మగాంధీగారి పుణ్యమాఅంటూ హారిజనులు అస్పృశ్యులు కారు ఋణదాతలు నిజమైన సేవకులు హారిజనజాతికి బాకీపడిన ఋణస్థులం హారిజనులకు సేవచేసి ఋణం ఏనాటికైన తీర్చక తప్పదని బాకాపెట్టి వూదాడు, కంకణంకట్టాడు. మాలపల్లె లూడ్చించాడు. మాలలకు సేవచేయించాడు. స్వాతంత్ర్యమొస్తే మొట్టమొదట అస్పృశ్యతానివారణచట్టాన్ని పెట్టి అమలపర్చమన్నాడు. ప్రభుత్వం మహాత్ముని వాక్కులనే పురస్కరించుకొని అంటరానితనాన్ని తెగటార్చింది. ఆ కారణాన్ని సమస్తసుఖాలు అనుభవిస్తుంది హారిజనజాతి మన స్వేచ్ఛకు అభివృద్ధికి అడ్డుతగిలే అంటరానితనం పోయినప్పటినుండే నలుగురుమల్లె సర్వసుఖాలు అనుభవిస్తున్నాం. స్వాతంత్ర్యస్వేచ్ఛ మాకుకూడ కలదని చాటుతుంటున్నాం. ధైర్యస్థైర్యములతో గుండెపై చేయివేసుకొని అంటరానివారు అంటేమాత్రం వూరుకోం. శాసనాన్ని అమలు

జరిపిస్తామని బెదరగొడుతున్నాం. మీ పండేహక్కులు మాకు కూడ వున్నై నయాన్ని భయాన్నికూడ జవాబు చెబుతున్నాం. అందరితో పాటు వర్తకవ్యాపారాలు చేస్తున్నాం. బాహాటంగా బహిరంగస్థలాల్లో విహరిస్తున్నాం. ప్రభుత్వం అంటరాని తనాన్ని రూపుమాపింది దేవాలయప్రవేశ మిప్పించింది. కాఫీ హోటళ్ళలో మంగలషాపుల్లో దౌర్జన్యంగా ప్రవేశించడానికి అనుమతి యిప్పించింది. జాతి మత భేధా లుండరాదని చాటింది. వున్నతోద్యోగాలిచ్చి స్వేచ్ఛగా ఆనందంగా ప్రవర్తించేటట్టు చేసింది. అంటరానితన మనుమాట మనసులందు మరపుచేసింది. యిటువంటి మహోపకారాన్ని చేసిన మనప్రభుత్వానికి మహాత్మా గాంధీగారికి నాతరుపున యీ సభవారి తరుపున ధన్యవాదాలు అర్పిస్తూ యింతటితో విరమిస్తున్నాను. యిక సభ ముగిసింది.

## పదమూడవరంగం

(పుల్లయ్య, గజపతిరావు, ధర్మయ్య ప్రసాద్ ప్రవేశం)

పు :- గజపతి రావ్ ఎసంబ్లిఎలక్షన్ మళ్ళావొచ్చింది పేపరు చూశావా?

గ :- చూడకేం.

పు :- మరేమాలోసించావ్.

గ :- అదే ఆలోచిస్తున్నా మన పిర్కాలో తగినవ్యక్తి ఎవరైనా వున్నారా అని.

పు :- ఇంతకు జనరల్‌స్తానానికి పోటీపెట్టి నెగ్గగలుగుతామా అని సందేహం !

గ :- మనం నెగ్గకపోవడ మేమిటి. మనం జనరల్‌స్తానానికి పోటీ చేసిన నెగ్గలేమని మనలో ఆమాత్రం సమర్థుడు లేడనీ అనతలవాళ్ళకు అహంభావం. యికమాత్రం మనం అలా ఊరుకోడం పొరపాటు ఏనాటికైనను మన నియోజకవర్గంలో పోటీపెట్టి మొగాళ్ళమని పించుకోవాలి.



పు :- ఏనాడో కాదు యీనాడే జనరల్‌స్తానాన్ని సంపాదించి తీరాలి. మహాత్ముని వుద్దేశం జాయింటుఎలక్షన్ పెట్టడానికి కారణమదే. కాలమంతా వారే వుండాలా, వారి పనులే సాగించుకోవాలా. వారే శాసనసభ్యులుగాను వారే మంత్రులుగాను వుండాలా. మనమే వారి అడుగులకు మడుగులొత్తుచు వుండాలా. అటువంటి బలహీనతస్వభావాన్ని మార్చుకోని నడుముకట్టి మీ యువకు లంతా బయల్దేరాలి ఆనాడు తప్పక జయించితీర్తాం.

గ :- తప్పకుండా మేము నడుముగట్టి మీ యడుగుజాడలలో నడుస్తాం.

పు :- అయితే యువకుల్లోనుండే ఏర్పాటు చేసుకుందాం.

గ :- చాలాసంతోషం.

పు :- రాజకీయాల్లో ఆరితేరిన యువకుడుంటె చాలమంచిది. మీ దృష్టిలో ఎవరున్నారో చెప్పండి.

గ :- లేకేం రాజకీయాల్లో ఆరితేరినవాడు, ప్రజాసేవకుడు జాత్యభిమాని సభల్లో కాసింత మాటాడేశక్తిగలవాడు, బియ్యే ప్యాసయిన వాడు. అందరకు అందుబాటులో నుండేవాడు తీరికైనవాడు ప్రసాద్ వున్నాడు.

పు :- సెహబాష్ మంచివ్యక్తినే సూపించావ్, నిజంగా మనఫిర్కాలో అటువంటి తెలివైనవాడు లేనేలేడు. తన తండ్రినిబట్టికూడ మంచి పలుకుబడికూడ వుంది.

గ :- అతడు చాలా పట్టుదలగలవాడు, చాలాకాలం కాలేజీ విద్యార్థి సంఘానికి కార్యదర్శిగా పనిచేశాడు అక్కడక్కడ పల్లెటూళ్ళలో హరిజనాభ్యోదయసంఘాలు స్థాపించాడు తనయొక్క ప్రవర్తన కూడ చాలామంచిది వుండతగినవ్యక్తి.

గ :- కష్టబడి సేవచేస్తాడు దానిలో సందేహం లేదు. ప్రసాద్ బియ్యే చదువుకున్న యువకుడు నిగర్వి స్వార్థరహితుడు అంతకంటె మన కేం కావాలి.

పు :- మన కోరికలు తీర్చడానికి పట్టుదలగలవ్యక్తినే పంపించాలి గనుక ప్రసాద్‌నే తప్పక నిలబెట్టాలి. మంత్రిపదవికూడ చేయగిల సమర్థుడు.

గ :- ఆపైగా మోసంగాని లంచగొండితనంగాని లేను కోపిష్టి కాదు శాంతస్వభావం గలవాడు న్యాయబుద్ధితో మెలగును. అధర్మం పనికిరాదు నిజాయితీగల/ యువకుడు.

ధ :- ఖుసీలో వాగ్ధాటికలదు/ జాతికోసం తన యువకరక్తాన్ని ధార పోయడానికి సిద్ధంగా వున్నాడు. రాజకీయరంగంలో పనిచేసిన ధీరుడు. నిత్యకద్దరుధారి గాంధీమహాత్ముని ఆశయాలంటె అతి భక్తి. నిజంగా హరిజనమంత్రి చేయతగ్గా యువకుడని చెప్పక తప్పదు. మంత్రిగా ఏర్పాటైతె మన పిర్కా అంత తూర్ణంగా బాగుపడుతుంది. పిర్కాలో అనేకమంది హరిజనులు అనేకమైన బాధలతో నిండివున్నారు. తప్పక ప్రసాద్‌నే శాసనసభ్యునిగా నెగ్గించితీరాలి.

పు :- అదే గాకుండ అయికమత్యంతో మనమంతా కష్టపడి పనిచేసి మన పిర్కాలో గొప్ప పేరు కీర్తులను సంపాదించాలి. జనరల్ సీటును సంపాదించడం దేశంలో తొలిసారిగా పరిగణించేటట్టు మనమంతా కష్టపడి పనిచేయాలి. వూరూర సభలుపెట్టి గట్టిగా ఆందోళనచేసి జనాన్ని లోబర్చుకోవాలి.

గ :- అయితే ముందుగా హరిజననాయకులు ధనికవర్గాన్ని పోటీపెట్ట వద్దని అలా పెడితే వోడిపోతారని మా జనసంఖ్య హెచ్చుగా వుందని వొకదఫా మా హరిజనుని పంపాలని వినయంగా చెప్పు కోడం జరగాలి. వినిపించుకుంటారా ఏకగ్రీవంగా పంపించుకుందాం. పోటీకి నిలబెడతానంటారా. వెంటనే హరిజనులందరిని మహాసభకు రప్పించి తీవ్రంగా నిలబడేటట్టు చేద్దాం.



ధ :- ఈవిషయంలో హరిజనులంతా వొకత్రాటిమీదనే నిలబడతారు అందుకు సందేహం లేదు. మనం ఏర్పాటు చేసిన నాయకులు వొక్కొక్క పల్లెకు పోయి సభలు ఏర్పాటుచేసి నిర్ణయించుకున్న తేదీనాటికి హాజరయ్యేటట్టుచేసి వారి వారి స్వంతద్రవ్యములతో ప్రచారంచేసి హరిజనులను హరిజనేతరులను రప్పించి వోట్లు వేయించుకొనుటకు ఆ యా నాయకులమీద బాధ్యత విడిచిపెట్టి న్నాడు మన ప్రసాద్ తప్పక నెగ్గితీర్తాడు.

(ప్రసాద్ ప్రవేశం)

గ :- గుడ్ మార్నింగ్ ప్రసాద్

ప్ర:- వెరీగుడ్ మార్నింగ్.

ధ :- ఆంధ్రరాష్ట్రం వచ్చినా ఆంగ్లభాష తప్పిందికాదు.

ప్ర:- అలవాటైనభాష అంతలోనే మర్చిపోలేరు.

ధ :- ఆంధ్రభాషలో అంతకంటె అందమైన పదాలు లేవంటారా ?

పు :- లేకేం కాలేజీ చదువుమొలాన్ని ఆంగ్లభాషలోనే విద్యాభ్యాసం చేయడం అలవాటుచేత మధ్యమధ్య యింగ్లీషుపదాలు వాడిటి పెట్టడం పరిపాటై పోయింది. రాజ్యాంగప్రణాళికలు ఆంధ్రంలో లిఖించిన్నాడు వేమరుపాటునగూడ ఇంగ్లీషుపదాలు జ్ఞప్తికి రావు.

గ :- ప్రసాద్ శాసనసభ ఎన్నిక లొచ్చాయ్ పత్రిక చూశావా ?

ప్ర :- చూశాను.

గ :- మద్రాసునుండి ఎప్పుడొచ్చావ్ ?

ప్ర :- ఇదే రావడం.

గ :- ప్రభుత్వం అధికాహారోత్పత్తికోరకు బంజరుభూములు సాగుచేయు మన్నప్పటినుండి మునసబు కర్ణాలు బాగుపడడానికి సమయం దొరికిందిలే. దొంగపేర్లు దొంగవేలిముద్దర్లుపెట్టి బంజర్లన్ని వారే పండించేసుకోడం వారికొవలసిందైతే పంటభూమైనా పోరంబో

కని పద్దులో వ్రాసేయడం యిలాంటి మాయపనులన్నీ జరిగిపోతున్నాయి.

ప్రి:- అవునూ సరైనవాళ్లుండి భూమంతా స్వయంగా దరియాప్తుచేసి చూస్తే బంజరెంత, గయ్యాళీయెంత, పోరంబోకెంత ఎంతభూమికి శిస్తు చెల్లిస్తున్నారో పరిశీలిస్తే నిజం తెలిసిపోతుంది అధికారి ఆఫీసులోనుండి కదలడు. మునసబుగారిది ఆడిందిఆట, కరణంగారిది పాడిందిపాట చివరకు దున్నేవాడొకడు ఫలితం పొందేవాడొకడు

ధ:- అలాగే జరిగింది, కష్టమంతా మీ నాన్నదైంది, సుఖమంతా మునసబు కర్ణాసదైంది.

ప్రి:- మీవంటి పెద్దలంతా అడక్కుండా వూరుకున్నారు.

ధ:- అడిగాం. వారిదితప్పని ఎప్పుడూ వొప్పుకోరుగా ప్రభుత్వంవారి అర్డరుప్రకారంగా అమలుపర్చామంటారు. అధికారులు గోరంత చేయమంటే మునసబుకర్ణాలు వారి స్వార్థంకోసం కొండంత చేస్తారు. ఆపైగా లేనిపోని పిచ్చివ్రాతలు వ్రాసి ప్రభుత్వానికి తెలియపర్చి స్వంతభూమినుండికూడ కదలించే పెద్దమనుష్యులు ఏ హక్కూలేని బంజరుభూమినుండి పొమ్మన్నాడంటె ఆశ్చర్యమేముంది వారి చేతిలోపని. వారు చెప్పేవే వేదవాక్యాలు, వారే నమ్మకస్తులు అధికారులకు వారి తాతముత్తాతలనుండి వొస్తుంటె ఆపదవులు, జంకుగొంకులేకుండ ప్రవర్తిస్తువుంటారు యీ పెద్ద మనుష్యులు. నిరుపేదలైనవారు వారియెదుట నిలబడగలరా? నిలబడి జవాబియ్యగలరా? మనం ఏమాట మాటాడినా తప్పుగా భావిస్తారు

పు:- ఇచ్చే లంచాలాతప్పవ్ యింటివద్ద బండచాకిరీయా తప్పదు. ఆపైగా బండబూతులు. గ్రామాధికారే బంజరుభూమిని ధర్మంగా యిచ్చినట్టుగా ఎంత అహంకారంతో మాట్లాడుతూ వుంటాడో



కనులార చూచినవారికే తెలుస్తుంది, బ్రతుకు లేక బంజరుభూమిని చేయడంగాని పౌరుషానికిపడిచచ్చినవాడు ఆభూమిలో అడుగు పెట్టమంటె పెట్టడు. ఆ భూమిని పండించుకునేవాడు మొండి, రండ బండవాడై యుండాలిగాని ఆ బండబూతులకు మంచివాడు పనికిరాడు. గ్రామాధికారి కొట్టి నానాబూతులు తిడుతున్నాడని పోలీసుకు రిపోర్టుచేసినా డాక్టరుసర్టిఫికేట్టు కావాలంటాడు. సాక్ష్యమెవరినన్నా చెప్పమంటే మునసబుకర్ణాలకు ఆ ప్రజలు లొంగివొంగి వుంటారు ఏంచేస్తాడోనని భయం, బంజరుభూములివ్వడం తేలికే పండించుకోనిస్తారా ఆ నరాంతకులు అయ్యన్నగారి ఆటలు అరికట్టడానికి మనకా దమ్ములేదు. మనజాతీయులా వినిపించుకోరు, ఎవరికి బాధగలిగితే వారే పడితీరాలి.

ప్రి:- మన గోడు మన హరిజనమంత్రిగారే తీర్చాలి, యితర్లకుమల్లె స్వతంత్రుడుగానున్నాడు వొకరికి జడిసియుండవలసిన అవసరం లేదు. అందుకే అండబ్రతుకు ముండబ్రతుకు వుండకూడదన్నారు ఎంతకాలం పట్టాలేకుండా పండించుకుంటామో స్వతంత్రంలేని భూమిపై పంట చివరకు దక్కుతుందోలేదో అనే అనుమానంగానే వుంటుంది. ఎన్నాళ్ళకైన యిప్పుడు దున్నుకునేవారుగాని యిక దున్నబోయేవారుగాని దున్నువానిదే భూమని పట్టా పుట్టగించుకుంటామా బ్రతుకుతెరువేదో కనిపిస్తుంది లేనినాడు యిటువంటి దక్కనిభూమికి అరువుచాకిరిచేసి దుఃఖపడ్డం అంతకంటె తెలివితక్కువతనం మరొకటిలేదు. పట్టాలున్ననాడు పెనాల్టీలుండవు లంచాలు చదివించుకోడం అంతకంటె వుండదు. సమానరైతువర్గంగావుంటె వారి దౌర్జన్యాలు లెక్కచేయం.

ధ:- సెహబాష్ నీ ఉద్దేశాలు అమోఘమైనవి నీ బోటివాడొక్కడు ఎసెంబ్లీ కేబ్నెట్లోవుంటే మనజాతి యితర్లకంటె ఆమడదూరం

ముందుకు పరుగెడుతుంది. అహంకారంతో కూడుకున్న అయ్యలంతా దాసానదాసులై వుంటారు ఆ సిరంకుశత్వాన్ని నీటగలిపేస్తావ్ వారి కుళ్ళంతా బయటపెడతావ్ వారి కుతిత్రిమాలన్నీ ప్రభుత్వానికి తెలియపర్చి తగిన ప్రాయచ్చిత్తం ఏర్పాటుచేయిస్తావ్

గ:- ప్రసాద్ యీ దఫా నిన్ను లసంబ్లిసభ్యునిగ పంపించాలని హరిజననాయకులు వుద్దేశపడుతున్నారు నీ వుద్దేశమేమంటావ్?

ప్ర:- మన నియోజకవర్గంలో రిజర్వడుస్థానం లేదుగా

గ:- జనరల్‌స్థానానికే పోటీచేయిద్దామని

ప్ర:- మనం జయించగలమా అని సందేహం

గ:- సమర్థుడవు నిన్ను ఎవరుకాదంటారు అదీకాక బియ్యే పాసయ్యావ్ మంచి పలుకుబడివుంది

ప్ర:- నాకంటె పెద్దపెద్దవారుండగా నన్ను ఎన్నుకొని పంపించడం అంత భావ్యంకాదేమో అనుకుంటున్నా

ధ:- వయస్సునను పెద్దవారైతె అవ్వవచ్చును, విద్యలో పెద్దవాడవు మన జాతికొరకు అహర్నిశలు కష్టపడి పనిచేయగలవు. యీ ఫిర్కాలో అంతావెతికిన నీవంటియువకుడు వున్నతవిద్యావంతుడు సంఘసేవకు ముందు కురికేవాడు, స్వలాపేక్షలేనివాడు మరొకడు లేడు. నీవు మానాయకుల మాటలు త్రోసిపుచ్చక అంగీకరించమని కోరుతున్నాం.

పు:- నీ వాగ్ధాటి నీ వాక్చమత్కారం నీ సుగుణములను చూడ, తప్పక అసంబ్లీలో నుండతగినవాడవని నిస్సందేహంగా మానాయకులం ఋజువుచేస్తున్నాం నీకు యీ ఫిర్కాలో పెద్దపేరుంది. అవర్ణులు సవర్ణులుకూడ నీకురించి మంచిగానే చెబుతున్నారు, నిన్నుతప్పక హరిజనమంత్రిగా తీసుకుంటుంది ప్రభుత్వం అటువంటి అదృష్టం నీ మొగాన్నుంది. తప్పక అంగీకరించితీరాలి.



గ:- నాయకులంతా కోరినప్పుడు నీవు తప్పక అంగీకరించి నీగౌరవాన్ని నిలబెట్టుకోడంమంచిది. నీవు మహానాయకుడవు కాబోతున్నావు. నీవు హరిజనులకు మార్గదర్శకుడివౌతావ్

ప్ర:- నాయకులంతా నన్నెన్నుకొన్నారు మీ ముందరదయ చూపిన్నారు మీ యభీష్ట మెట్లున్నదో అట్లేచేయుట నాకర్తవ్యం. మీ యిష్టానుసారంగా నన్ను నిలబెట్టేన్నారు నేను అంగీకరించుట తప్పను. మీ వుద్దేశాలు నెరవేర్చుటకు సర్వవిధాలా ప్రయత్నం చేస్తాను మీ యాశీర్వాదంతో పైకి వచ్చిన్నారు మన జాతికి చేయవలసిన మహోపకారాలు తప్పక నెరవేరుస్తాను యిదే నా తుది నిర్ణయం.

గ:- అయితే మన ఫిర్కాలోనున్న హరిజన నాయకులను రప్పించసాపికి కరపత్రిం అచ్చువేయించి పంపుదాం

ధ:- హరిజననాయకులకు సవర్ణ సోదరులకుకూడ మహాసభను ఏర్పాటు చేసి మనయొక్క ఉద్దేశం తెలియపర్చుకోడం చాలామంచిది.

ప్ర:- యీపనిని హరిజనాభిమానులు కాంగ్రెసునాయకులు వున్నారు వారినికూడ కలుపుకొని మహాసభను ఏర్పాటుచేయడం చాలా మంచిదని నాకోరిక.

గ:- తప్పకుండా కాంగ్రెసుప్రెసిడెంటువద్దకు వెళ్లి యీ విషయమంతా అర్థంచేసి వారిని వొప్పించి మన కార్యక్రమములో వాళ్లానేటట్లు చేస్తాను రేపే సభను ఏర్పాటుచేస్తాను. (తెరపడును)

## పదునాలుగవరంగం

(మహాసభ ధర్మయ్య, పుల్లయ్య, ప్రసాద్, శర్మ, కిష్టారెడ్డి గజపతి ప్రవేశం)

గ:- మహాజనులారా మన జిల్లాకాంగ్రెసు అధ్యక్షులును హరిజనసేవాసంఘంఅధ్యక్షులైన శర్మగారిని నేటి మహాజనసభకు అధ్యక్షత వహించవలెనని వినయపూర్వకంగా యీసభ వారి తరపున కోరుచున్నాను.

శ:- మహాశయులారా హరిజన సిరిజనులారా నేటిమహాజన సభకు నన్ను అధ్యక్షునిగా వుంచినందుకు గర్విస్తు యిటువంటి అవకాశ మిచ్చినందుకు మీకు నాధన్యవాదా లర్పిస్తున్నాను. పెక్కేండ్ల నుండికూడ నేనొకటిమాత్రం ఆశిస్తున్నాను. మీలోనున్నశక్తిని మీరు గుర్తించుకొని మీ కాళ్ళమీదమీరు నిలబడి మీలో ఐకమత్యం కలిగి మేముకూడ రాజ్యాంగంలో నొక భాగమేనని గుర్తించి పదిమందికిమల్లే మేముకూడ ఏపదవులకైనా పోటీచేయ గలం, మాకూ శక్తినిచ్చాడు భగవంతుడు మేముకూడ స్వతంత్రంగా సభలుపెట్టి మా కోర్కెలు ప్రజలముందటపెట్టి ప్రభుత్వాని కెరుకపర్చగలమనే శక్తిని సంపాదించినందుకు నేను చాలా ఆనందిస్తున్నాను. నేటిసభయొక్క మూలమేదో మీకు తెలిసియే యున్నది వేరుగా చెప్పనక్కరలేదు కాని కొన్నివిషయాలు మనవి చేయదలచుకున్నాను. హరిజనులకొరకు యిచ్చిన అవకాశాలను చాలామంది గుర్తించలేక కాలాన్ని సద్వినియోగం చేసుకోలేక బాధపడుతున్నారుగాని మీలో ప్రసాద్‌లాంటి యువకులు అన్నిటిలోను ఆరితేరినందుకు అటువంటి నాయకుని అండదండలలో నుండి తన నాయకత్వాన్ని పెంపుచేసుకొని ముందుకు నడచుట చాలా శ్రేయస్కరం. మీలో అనేకమంది విద్యాధికులై ప్రభుత్వంలో వున్నతోద్యోగాలు చేస్తున్నారంటే మీజాతి చాలామట్టుకు ముందంజవేస్తున్నందుకు గర్వించవలసిందేకాని సంపూర్ణమైన మేళ్లు యింకను పొందవలసియున్నది. మీలో వుద్భవించి పట్టభద్రుడైన ప్రసాద్‌ని ముందుపెట్టుకొని మీ కార్యాలన్నీ కొనసాగించుకోడం చాలామంచిది. యిప్పుడు మన గ్రామకరణంగారి కుమార్తె, కాంగ్రెసు అభిమానియు, హరిజన సేవాభిలాషి.యు నగు కస్తూరి మాట్లాడుతుంది సావధానంగా వినగోర్తాను.



క:- మహాశయులారా అవర్ణసవర్ణ సోదరులారా, నేడు మీరు సంకల్పించుకున్న కార్యాన్ని సాధించడంకోసం మీ జాతి ఔన్నత్యం కోసం పాటుపడదలంచుకొని నేటిసభను ఏర్పాటుచేసినందుకు మీరు నాకీ యవకాశమిచ్చినందుకు మీకు నా ధన్యవాదాలు నేటికి మీ శక్తిని మీరు గుర్తించి మీలోనుండి ప్రతినిధులను ఏర్పాటుచేస్తున్నారూ అంటె ఆపైగా సిరిజనులలో పోటీచేసి నెగ్గదలంచారు తప్పకుండా నెగ్గితీర్తారు గాంధీమహాత్ముడు చెప్పినరీతిగా ప్రజలు పూర్తిగామారిపోయారు. సర్వజనులు ఏకంకావాలని చెప్పారు. జాతిమతభేదాలు నశించాలన్నారు. ఆ ప్రకారంగా రోజులన్నీ మారిపోయాయ్. నాబోటి యువతులు నడుముకట్టి మీ జాతికొరకు సేవజేసే రోజులొచ్చె. సర్వజనే సుఖినేభవంతు అన్నట్లు సర్వజనులు సుఖవంతులుగానుండి సమానంగా హక్కులు పొందాలి. సృష్టిసౌందర్యమునందుగాని భక్తిజ్ఞానములందుగాని పదవులయందుగాని స్వేచ్ఛగా సంచరించుటయందుగాని భేదాలు ఏమాత్రం పనికిరావు. మహాత్ముని దయవలన హరిజనజాతి నేటికి కండ్లు తెరచింది. అన్నిజాతులకంటె ముందంజవేయనున్నది. కాలచక్రము మారింది కష్టకాలం గతించింది. నీవూ నేనూ అను భేదం లేకుండా సమానదృష్టితో జూచుకొనే రోజులొచ్చెనై. మీరు నేడు తలంచినకార్యం సఫలీకృతం కాకమానదు. ఘనఫిర్కాలో సర్వజనులకోసం నిర్మింపబడిన పదవి ఎల్లకాలం వొక వర్గంవారే వుండాలసీ ధనవంతులకే పుస్తుకట్టారని, అనుకోడం చాలా పొరపాటు. ఆపదవిని సంపాదించుకొనుటకు అందరికీ హక్కుంది, ప్రసాద్‌గారిని యీ నియోజకవర్గంనుండి పంపించడం చాలామంచిది. బియ్యేచదువుకున్న వ్యక్తి, యువకుడు, మీజాతిని వుద్ధరించగల వీరుడు. తప్పక ప్రసాద్‌గారినే ఎన్నుకోడం

అందరికీ గౌరవం. యీవిషయంలో నేనుకూడ పాటుపడి నెగ్గించ డానికి ప్రయత్నంచేస్తాను. జై హింద్

శ:- హరిజననాయకులు ధర్మయ్యగారు మాట్లాడును సావధానంగా వినగోర్తాను.

గ:- మహాశయులారా, యీ మహాసభలో మేము ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మీరంతా అంగీకరించితీరాలి. మీరంతా మా ప్రసాదు గారిని బలపర్చాలి. మాలోనుండి వొకయువకుడు బియ్యే ప్యాసయినాడు. అతన్ని తప్పకుండ యీఎన్నికల్లో నెగ్గించాలి, కస్తూరి దేవిగారు హృదయపూర్వకంగా అభయహస్తమిచ్చి మాట్లాడారు యింతవరకూ మాకు చేదోడువాదోడుగానుండి సహాయపడు తున్నారు. కరణంగారు మాకు ఎంతన్యతిరేకమో ఆయనకుమార్తె కస్తూరిదేవిగారు మాకంత అనుకూలంగానున్నారు. కాంగ్రెసుసంస్థ మా కన్నివిధాలా శ్రమకోర్చి పనిచేస్తుంది. మీరంతా ప్రసాదు గారికే ఓటివ్వాలని కోరుతున్నా.

శ:- హరిజననాయకుడు పుల్లయ్యగారు మాట్లాడతారు సావధానంగా వినగోర్తాను.

పు:- మహాశయులారా ఎసంబ్లిఎలక్షన్ వచ్చింది. ఎల్లప్పుడూ వొకే వ్యక్తిని పంపించుకోడం ధర్మంకాదు. అన్నివర్గాలకు సంబంధించిన యీఅభ్యర్థి ఎప్పుడూవొకవర్గంవారే వుపయోగించుకోడం మేము సహించలేం. మాలోకూడ సమర్థతగలిగినవారు, విద్యావంతులు కాంగ్రెసుసేవయందు ఆరితేరినవారు, ప్రసాదులాంటి వ్యక్తులున్నారు. యీయన బియ్యేచదివారు. యువకులు అందుబాటులోనుంటారు, ఏకార్యమైన సాధించగల సమర్థులు శ్రమకోర్చి పనిచేయగల ధీరులు, కాంగ్రెసుసంస్థలో చాలాకాలంసేవచేశారు మీ యందరి అభిమానంచూపి యీయువకుని ఏకగ్రీవంగా



పంపించుకున్న మన కందరకు గౌరవం. మానవులంతా వొకటే యని మహాత్ములంతా ఘోషిస్తున్నారు. ఒకమానవుడు మరొక మానవుని హీనపర్చుటకూడదు, జాతిభేదములు లేకుండ అందరకు సమానంగా వోటుపదవి ప్రభుత్వం యిచ్చినపుడు దానిని అందరు కలసి సద్వినియోగంచేసుకోవలసియున్నది. ధనికవర్గంచేతిలో పెట్టడం, ధనానికి కక్కుర్తిపడడం కూడదు. డబ్బే ప్రధానమనుకొని వోటమ్ముకోడం చాలా పొరపాటు. యికసెలవ్ జై హింద్.

శ:- హరిజన నాయకుడు గజపతిరావు మాట్లాడును. సావధానంగా వినగోర్తాను.

గ:- మహాశయులారా, హరిజన గిరిజననాయక శిఖామణులారా యీవేళ జరుగుతూవున్న మహాజనసభను ఏర్పాటుచేయడానికి ముఖ్యకారణం ఎసంబ్లిఎలక్షన్ వచ్చిందిగనుక, మా హరిజనుల తరపున అభ్యర్థిని నిలబెట్టుకొనుటకు సాహసించాం. యీ నిరోజకవర్గానికి ఎల్లకాలం అవర్ణసోదరులే వుండడం భావ్యంకాదు. కాబట్టి హరిజనసోదరునకుకూడ నొకతూరి నిలబెట్టిన హరిజనులకుండే యిక్కట్లు తీర్చుకోడానికి అవకాశం గలుగుతుంది. మీలో ఎవరినీ పోటీపెట్టవద్దని మనవిచేస్తున్నా. మాది వెనుకబడినజాతి మహాత్మాగాంధీగారు మాకు పెట్టిన భిక్షవలన ముందుకువచ్చాం, యిప్పుడిప్పుడే స్వేచ్ఛను బొందుతున్నాం మీరంతా పూర్తిగా అభిమానం చూపేమాటైతే తుర్ణంగా బాగుపడగలుగుతాం, గాంధీమహాత్మునియందు భక్తిచేతనైతేనేం మా తాతలనాటినుండి మీయందరకు సేవచేసిన ఫలితాన్నైతేనేం మీయందరభిమానం చూపి ప్రసాద్‌ని ఏకగ్రీవంగా పంపించమని మనవిచేస్తున్నాను. జై హింద్.

శ:- హరిజననాయకుడు, బియ్యేచదువుకున్న యువకుడు, రాబోయే ఎసంబ్లి అభ్యర్థియైన ప్రసాద్‌గారు మాట్లాడతారు సావధానంగా వినగోర్తాను.

ప్రి:- మహాశయులారా, నాకంటె ముందు వారు ఎన్నో విషయాలు చెప్పారు. నే చెప్పవలసిన విషయాలేమీలేవు. అయినా నా స్వవిషయంకూడ చెప్పుకోడం నాధర్మం అవర్ణులు సవర్ణులు నాయందువుండే వాత్సల్యమో నా జాతియందుండే అభిమానమోగాని నన్ను ఎసంబ్లి అభ్యర్థిగా నిలబెట్టుటకు అంగీకరించారు. మీకు నా ధన్యవాదాలు./మీ యందరభిమానంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినవాడు. మీయందరిసేవ చేయుటకు సిద్ధంగావున్నాను ఒక గొప్పవిషయాన్ని మీముందట చెప్పకతప్పదు. ఒకఒరిలోనే నాతో సమానంగా చదివి నాకు చేదోడువాదోడుగానుండి అనేక వుద్యమాల్లో యిద్దరంకలసి ఏకార్యాన్నైనా సాధించి బహుమతులుపొందాం. పూర్వాచారిపరాయణుని యింట పెరిగి కాంగ్రెసు సేవలో దిట్టమై అస్పృశ్యతా నివారణ ప్రచారంచేసి నేటిసభలో నాకోసమై నడుముకట్టి పనిచేయుటకు సంకల్పించుకొన్న కస్తూరికి నా ధన్యవాదాలు. తలిదండ్రులకు జంకక సంఘాన్ని లెక్కచేయక మహాత్ముని వుద్దేశాల ననుసరించి సర్వజనులు సమానమను దృష్టితో మాలపల్లెలందు ప్రచారముచేయ సంకల్పించుకొన్నది. యీ యువతీమణిని వీరనారియనక తప్పదు, బాల్యముండే తన ప్రజాసేవ నిరుపేదలకేచేసి ధన్యురాలయ్యింది. బియ్యేచదివి కేవలం హరిజనసేవయే హరిసేవగా తలంచి ప్రచారం చేస్తుందీ అంటె దిక్కుమాలిన ప్రజలు అన్నిజాతులతో సమానహక్కులు పొందటానికి అర్హులనే బుద్ధితో పల్లెపల్లెలందు సభలుపెట్టి ప్రచారం సాగించిందీ అంటె ఎట్టివృత్తములలో యీమెలో ఏ వీరనారీమణి



వుహలున్నవో గ్రహించండి. ఇప్పటికే కాలాతీతమైంది మీరు నాయెడ చూపిన గౌరవానికి మీకు నా ధన్యవాదాలర్పిస్తు విరమిస్తున్నాను. జై హింద్.

గ:- శ్రమయని తలంచక పిలువగానేవచ్చిన హరిజనులకు, సిరిజనులకు అగ్రసనాధిపత్యమువహించిన శర్మగారికి హరిజనులకోసమై అహర్నిశలు హక్కులకోసమై పోరాడుతూ కరణంగారి మాటలను లెక్కచేయక, సభకువచ్చిన కస్తూరిదేవికి నాతరఫున, హరిజనుల తరఫున ధన్యవాదాలర్పిస్తున్నాను. సభ ముగిసినది.

## పదిహేనవరంగం

(హరిజనమంత్రి ప్రసాద్ గారికి సుస్వాగతం హరిజనపల్లె)

గ:- మాకష్టాలన్నీ నేటికి పటాపంచలుకావడానికి మా అదృష్టం పండి గౌరవనీయులైన ప్రసాద్‌గారు హరిజనమంత్రిగా ఎన్నుకోబడ్డం మా కెంతో ఆనందదాయకం. నిరుపేదలగు హరిజనుల కష్టాలు తొలగిపోవునని సంపూర్ణమగు విశ్వాసం మాహృదయాల్లో కలిగింది. యిప్పటివరకు ఎన్నిబాధలు అనుభవిస్తున్నామో అవన్నీ కూడా నేటితో మటుమాయమై సుఖవంతులం కాగలమని ఆశిస్తున్నాం. కష్టజీవికడుపునపుట్టిన యీ ప్రసాద్‌గారు మా కష్టాలన్నీ తొలగిస్తారని మా ఫిర్కాఅంతా యువ్విళ్ళూరుతుంది. నిరుపేదలుపడే కష్టాలు కండ్లార చూచుటేగాక అనుభవములోనివే గనుక ఈ ప్రసాదుగారు హరిజనులకు సంపూర్ణంగా మేలుచేస్తారని, హరిజనులు దేనివలన నష్టపోయారో దానిలోనే మరల బాగుపడే విధానాన్ని కనిపెట్టి సంపూర్ణమగు విశ్వాసాన్ని చూపిస్తారని ఆశిస్తున్నాం. పూర్వం ప్రసాద్‌గారు సంఘసేవకులుగా అహర్నిశలు శ్రమపడి హరిజనులు ఏకోరతలతో బాధపడు

తున్నారో అదంతాకూడ తెలుసును. ఆ కొరతలన్నీ తీరుస్తారని విశ్వసిస్తున్నాం.

ప:- జాతిసేవకులై దేశసేవకులై అహర్నిలు పాటుపడి ప్రభుత్వంవారిచే నిర్మింపబడిన వసతిగృహమందుండి వుచితవిద్య నభ్యసించి కష్టపడి వున్నతవిద్యలో వుత్తీర్ణులై నేటికి ప్రజాగౌరవమును పొంది చివరకు హరిజనమంత్రిగనుండుటకు మా కృతజ్ఞతను తెల్పుతూన్నాం మంత్రివర్యా! హరిజనులు యీనాటివరకూ యెట్టి యిక్కట్లను పొందుచున్నారో మీరు ఎరుగనిదికాదు. ప్రభుత్వం హరిజనుల కోసం ఏర్పాటుచేసిన శాసనాలువేరు, సౌఖ్యాలుకోసం ఏర్పాటుచేసిన శాసనాలు వేరు. వారిప్రణాళికలో కేటాయింపబడిన ప్రకారం వుద్యోగాలేమి సక్రమంగా జరుగుచున్నవా లేదా యని పరిశీలిస్తారని మా విశ్వాసం. అధికారహోదాల్లో త్రినిగుంచి పడి వున్న బంజరుభూములకు త్వరలో పట్టా లిచ్చేటట్లు చేయవలసిందిగా కోరుచున్నాం.

పు:- అమాత్యవర్యా యీ ఫిర్కాలో చేసుకున్న పుణ్యాన్ని నేడు మీరు హరిజనమంత్రిగా అవ్వడం మాకష్టాలన్నీ కేవలుండి తొలగిపోడం మేమెంతో అదృష్టంచేసుకున్నాం. మంత్రిపుంగవా అధిక పనులలో అగచాట్లుపడుతూవున్న హరిజనుల యిక్కట్లు బాపువాడవని మనఫిర్కాలోవున్న పీత ప్రజాసీకానికి వందల ఎకరాలు బంజరుభూమి ఖాళీగాయున్నను యివ్వకుండా ధనికవర్గం గడ్డిబీడులకిరింద వుపయోగించుకుంటున్నారు. అట్టి అధర్మాన్ని అరికట్టి మాకు మేలుచేకూర్చాలని మనవిచేస్తున్నాం. మీరుగురించి మా ఫిర్కాలో అనేకబాధలుపడి ఏపార్టీకూడ నిలబడనీయకుండ మిమ్ములను ఏకగ్రీవముగా ఎన్నుకున్నందుకు మీరు మాకుచేయవలసిన సహాయాలు పూర్తిగాచేసి మాయొక్క గౌరవమును పొందవలసినదని మనవిచేస్తున్నాం.



రా:- మా ఫిర్కాలో అనేకబాధలు అనుభవిస్తున్న నిరుపేదల విషయం తెలియనిదికాదు. ముఖ్యంగా గ్రామాధికారుల కార్యక్రిందనలిగి పోతున్నారు. చదువులేని పేదలకు చేస్తున్న మోసాలు అతీతములు అవిగూడ తెలియనివికావు. స్వార్థాని కాలోచించి అనేక అన్యాయాలు చేస్తున్నారు. ప్రభుత్వంమీద వోటుపెట్టి అనేకమోసాలు చేస్తున్నారు. అవన్నీ దరియాప్తుచేయాలని మా కోరిక.

ల:- గ్రామాధికారులుచేసే దోహాలవల్ల అనేకమైన హరిజనకుటుంబాలు నాశనమైపోతున్నై. వారు చేసే ఘోరకృత్యాలు పైఅధికారు లెవరూచూడరు, అనేక పేదకుటుంబాలు వీరి వొత్తిడికాగలేక గ్రామాంతరాలైపోయారు, వీరి స్వార్థాన్వానికి అంతులేక బంజరుభూములను అనేకమంది విడిచిపెట్టారు. ప్రభుత్వానికొచ్చే పన్ను పోయింది. అధికారహోదాల్లో తినమన్న ఎగిరిపోయింది వీరికి ఎవరు మంచిగావుంటారో, ఎవరు లంచాలు ఇస్తారో, ఎవరు వీరికి బానిసలుగావుంటారో వారికే తావుంటుంది. పౌరుషం గలిగిన వ్యక్తులు నిలువలేరు, వ్యవసాయం చేయలేరు. ప్రభుత్వంవారు హరిజనులకిచ్చిన సౌఖ్యాలన్నిటిని లోలోపల అడ్డుతగులుతూనే వుంటారు. పైఅధికారులకుకూడా, హరిజనులకు మనం చేసే సౌఖ్యాలన్నీ సక్రమంగా వుపయోగపడుతున్నాయని అనుకోడం వుపకారంపొందడం అలావుంచండి పామువడగక్రింద కప్పనివసించడం ఎలావుంటుందో హరిజనుల బ్రతుకుకూడా గ్రామాధికారుల పాలనక్రింద అలాగేవుంటుంది. ఎంతవుదితార్థంగా ఇచ్చిన భూమికైన మాకు పన్నుతప్పకుండకగదా అప్పైగా వారు తిట్టే బండబూతులు పడడంతప్పదులే. యీ నిరుపేదల మీద ఎంతదౌర్జన్యంచేస్తారో చెప్పలేం. చిన్నపొరపాటు వచ్చిందీ అంటే చాలు దానిని రెట్టింపుచేసి గ్రామచావడిలోనికి రప్పించి

వీపుపగిలేటట్టు బాదడం తప్పిందా ఎంత ఈర్ష్యభావమో చెప్పలేం.
ఈ అక్రిమాలన్నీ సరిజేస్తారని కోరుతున్నాం.

అ:- హరిజన అమాత్యవర్యా, హరిజనులను చాలా హింసిస్తున్నామని
చెప్పారు మేము ప్రభుత్వంచేతిలో కీలుబొమ్మలం మీరు ఎలా
త్రిప్పిన అలా తిరగవలసిందే. కాని మాయంతటమేము అధికా
రాన్ని చూపి చలాయించడం ఎప్పుడూలేదు. వొక్క హరిజనుల
మీదే కత్తుబూని వారి సుఖాలకు అడ్డుగావుంటామని వారి అభి
ప్రాయం మేము అందరిని వొకేవిధంగా చూస్తాం. అందరివద్ద
నొకేవిధంగా పన్నులు వసూలుచేస్తాం. ఈసందర్భములో వొకర
యెడ ఉద్రేకమూ చూపించం, హరిజనులు అనుకున్నంత నిరంకు
శత్వంతో ఏపనులూ చేయుటనూలేదు. మేము జేసేపనినిబట్టి
వూరందరికి కష్టంగానేవుంటుంది. నిజంగా మాలో అటువంటి
అసూయతభావమే వుంటే యింతకాలం వుద్యోగంచేయలేం.

భూ:- అమాత్యవర్యా మేము అక్రిమముగా పన్నులు వసూలుచేసి కేవ
లం హరిజనులను పాడుచేస్తున్నామని వారి అభిప్రాయం. రూలు
నకు ఎన్నడు వ్యతిరేకంగా నడుచుకోము. ప్రభుత్వం ఏరూలును
జారీచేస్తుందో ఆ రూలునే ఆచరణలో పెట్టితీర్తాం. బంజరుభూము
లనుండి హరిజనులను ఎలాగో మాయచేసి తొలగిస్తున్నామని
వారి అనుమానం. తద్వారా ప్రభుత్వానికొచ్చే డబ్బు పోతుందని
అధికారాహారోత్పత్తిని పాడుచేస్తున్నామని నేరారోపణ చేశారు.
పన్నులు కట్టని భూములనుండి వారిని తొలగించడం ప్రభుత్వం
వారి వుత్తరువు. ప్రభుత్వం ఏ ఆర్డరు ప్యాసుచేస్తుందో ఆయార్డరు
అమలుపర్చడానికి మేము జీతాలు పుచ్చుకుంటున్నాం. హరిజను
లకు ప్రభుత్వంవారు కలుగజేసిన సౌఖర్యాలకు మేము అడ్డుతగులు
తున్నామని వారు దురభిప్రాయపడుతున్నారు. ఎప్పుడూ హరి



జనుల బాగునే కోర్తాంగాని వారికి చెడుగెప్పుడూకోరం. వారి
సుఖాలకు మేము ఎప్పుడూ అడ్డురాం. యీ రోజుల్లో వారిని
భానిసలగా చూడం. అలాచూస్తే ప్రభుత్వం వూరుకోదు. సహ
జంగా అది మాలో లేకపోయినా ప్రభుత్వంవొత్తిడివల్లనైనా
చేయకతప్పదు. రోజులు మారై ప్రభుత్వం మారింది ప్రజలా
మారారు, మా మాయలు సాగవు సాగనివ్వరు, విద్యావిధానం
లోను బంజరుభూములసమస్యలోను, వసతిగృహాల ఏర్పాటు
లోను ప్రభుత్వం ఏదేపదేమాకు ఆర్డర్లు జారీచేస్తుంది. అవి అమలు
పెట్టకపోతే వూరుకోరు.

ప్రః- సోదరులారా మీరు ఏకగ్రీవంగా నెగ్గించి నన్ను ధన్యునిచేసినం
దుకు మీ కందరకు నా ధన్యవాదాలు అర్పించుకొంటున్నాను.
మీరు ఏ కార్యప్రణాళిక లిచ్చి నాతో వాగ్దానములుచేయించు
కొని పంపించారో ఆ వాగ్దానాలప్రకారంగా మీ కార్యాలన్నీ
నెరవేర్చితీర్తాను. మొట్టమొదటిగా బంజరుభూముల సమస్య పరి
ష్కారంచేస్తాను. బంజరుభూములు చేస్తున్నవారికి పట్టాలిచ్చుటకు
రేపే వుత్తర్వుచేస్తా. యిక మీరు మీభూములను ధైర్యంతో
పండించుకొనవచ్చును. యిక మిమ్మలను బెదరించువారుండరు.
మీ యావత్ శక్తిని వుపయోగించి అధికాహారోత్పత్తిచేసి ప్రభు
త్వానికి సహాయపడండి. యిక మీకు పెనాల్టీలుండవు. కొద్ది
రోజుల్లోనే వ్యవసాయం చేయగలిగే ప్రతివ్యక్తికి అయిదెకరాల
భూమిని యివ్వదలచుకున్నాం. దానినే 'దున్నేవానిదేభూమి'
యని దీనియర్థం. దున్నేవానికే భూమిమీద హక్కుంటుంది.
దున్నేవాడే నిజమైన వ్యవసాయదారుడు, దున్నేవాడే నిజమైన
రైతు, దున్నేవానిదే సుఖం, దున్నేవాడొకడూ అనుభవించేది
మరొకడూ వుండడు. మీ ఆర్థికబాధతొలగాలంటే మీ పిల్లలను

బాగా చదివించండి. ప్రభుత్వంవారు మీకు మంచి అవకాశాన్ని చూపిస్తున్నారు. ఉచితవిద్య మొదలగు సౌకర్యాలను పొందజేసు కోకండి. యిప్పుడిచ్చే సౌకర్యాలనుయిక, వాటిని హెచ్చుజేసేటట్లు చేస్తాను. ప్రస్తుత పదవులను పొందడానికి అవకాశాలు గలిగేటట్లు చేస్తాను. విద్యలో ముందుకు చేరండి. మునసబుగారు బంజరుభూములు, నివేశనస్థలాలు, ఉచితార్థంగా హరిజనులను పిలిపించి యివ్వాండి. నేను త్వరలోనే అన్నీరు సహిస్తాను.

జ:— చిత్తం.

ప్ర:— మీరు హరిజనులవద్దనుండి తీసికొన్న బంజరుభూములను తిరిగి యిచ్చివేయండి

జ:— మంచిది

— సమాప్తం —